తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
# జనంసాక్షి
www.janamsakshi.org
కరీంనగర్ - నిజామాబాద్
రాజన్న సిరిసిల్ల | కామారెడ్డి
పెద్దపల్లి | జగిత్యాల
మంగళవారం
28 జూలై 2026
పేజీలు : 8



## గర్భంలో శిశువు లింగ నిర్ధారణకు పాల్పడితే కఠిన చర్యలు

### కలెక్టర్ కోయ శ్రీహర్ష

- ప్రతి స్కానింగ్‌కు సంబంధించిన ఎఫ్-ఫారాన్ని తప్పనిసరిగా ఆన్‌లైన్‌లో అప్‌లోడ్ చేయాలి
- పీసీపీఎన్‌డీటీ జిల్లా సలహా కమిటీ సమావేశంలో అధికారులకు దిశానిర్దేశం చేసిన జిల్లా కలెక్టర్

**పెద్దపల్లి,జూలై 27(జనంసాక్షి) :** గర్భంలోని శిశువు లింగాన్ని స్కానింగ్ ద్వారా వెల్లడించడం చట్టవిరుద్ధమని, అలాంటి చర్యలకు పాల్పడిన వారిపై పీసీపీఎన్‌డీటీ చట్టం ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని లిజిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్షలి హెచ్చరించారు.సోమవారం జిల్లా కలెక్టరేట్‌లో నిర్వహించిన ప్రీ-కన్సెప్షన్ అండ్ ప్రీ-నేటల్ డయాగ్నస్టిక్ టెక్నిక్స్( పి సి పిఎన్‌డిపి) జిల్లా సలహా కమిటీ సమావేశం లో జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష పాల్గొని సంబంధిత వైద్యాధికారులకు పలు సూచనలు చేశారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష మాట్లాడుతూ జిల్లాలో పీసీపీఎన్‌డీటీ చట్టాన్ని కచ్చితంగా అమలు చేయాలని,గర్భంలోని శిశువు లింగాన్ని వెల్లడించే వారిపై ఎట్టి పరిస్థితుల్లోనూ ఉపే క్షించబోమని స్పష్టం చేశారు. స్కానింగ్ కేంద్రాలపై నిరంతర పర్యవేక్షణ చేపట్టి చట్ట ఉల్లంఘనలకు అవకాశం లేకుండా చూడాలని అధికారులను ఆదేశించారు. జిల్లాలో సహజ ప్రసవాలను మరింతగా ప్రోత్సహించాలని, అనవసర సిజేరియన్ శస్త్రచికిత్సలను తగ్గించే దిశగా వైద్యశాఖ అధికారులు ప్రత్యేక చర్యలు చేపట్టాలని సూచించారు. గర్భిణులు,వారి కుటుంబ సభ్యులకు సహజ ప్రసవాల వల్ల కలిగే ప్ర యోజనాలపై విస్తృత అవగాహన కల్పించా లని తెలిపారు.పీసీపీఎన్‌డీటీ చట్టం అమలు లో భాగంగా ప్రతి స్కానింగ్‌కు సంబం ధించిన ఎఫ్-ఫారం (ఎఫ్ ఫామ్) ను తప్పనిసరిగా ఆన్‌లైన్‌లో అప్‌లోడ్ చేయా లని ఆదేశించారు. స్కానింగ్ కేంద్రాల కొత్త నమోదులు, లైసెన్స్ పునరుద్ధరణలు నిబంధనల ప్రకారం పూర్తిగా ఆన్‌లైన్‌లోనే దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. స్కానింగ్ కేంద్రాల నిర్వహణలో అన్ని నిబంధనలు పాటించేలా క్రమం తప్పకుండా తనిఖీలు నిర్వహించాలని, గర్భిణుల సం క్షేమం, తల్లి-శిశు ఆరోగ్య పరిరక్షణకు ప్రాధాన్యత ఇవ్వాలని సంబంధిత అధికారు లకు కలెక్టర్ సూచించారు.ఈ సమావేశంలో జిల్లా వైద్య అధికారి డా. పవిత్ర,ప్రోగ్రాం అధికారి లక్ష్మీ భవాని, డిప్యూటీ డీఎం హెచ్‌వో డా. శ్రీరాములు, సంబంధిత ఎస్ఐ,లయన్స్ క్లబ్ అధ్యక్షులు, వైద్యాధికారులు తదితరులు పాల్గొన్నారు.

## డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం వర్ధంతి : ఘన నివాళులు

### సర్వసభ్య సమావేశంలో పాల్గొన్న ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే సిహెచ్ విజయ రమణారావు



**పెద్దపల్లి,జూలై 27(జనంసాక్షి) :** పెద్దపల్లి పట్టణంలోని మున్సిపల్ కార్యాలయంలో సోమవారం మున్సిపల్ చైర్మన్ నూగిల్ల మల్లయ్య అధ్యక్షతన లో సర్వసభ్య సమావేశం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు హాజరయ్యారు.మొదటగా దేశ రక్షణ వ్యవస్థకు అణుశక్తిని జోడించిన మిస్సైల్ మ్యాన్, జీవితాంతం భారతమాత సేవకే అంకితమైన మహోన్నత వ్యక్తి , మాజీ రాష్ట్రపతి, భారతరత్న డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం వర్ధంతి సందర్భంగా వారి చిత్రపటానికి పూలమాల వేసి వారికి ఘన నివాళులు అర్పించిన అనంతరం సమావేశంలోని ఎజెండా అంశములు 39 గాను కౌన్సిలర్లు 39 అంశాలను ఏకగ్రీవంగా తీర్మానం చేయడం జరిగింది.అనంతరం కౌన్సిలర్లు,వార్డ్ ఆఫీసర్లు (బిఎల్‌వో)మెప్మా ఆర్పీ లతో సర్ ( లిస్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్‌లి ) పై ఎమ్మెల్యే సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పట్టణంలోని 36 వార్డులో సర్ ప్రోగ్రాం పైన ప్రతిఒక్క కౌన్సిలర్ వార్డ్ ఆఫీసర్లు బి ఎల్ ఓ ల సహకారంతో ఎలాంటి పొరపాట్లు లేకుండా ప్రత్యేక దృష్టి సారించాలని అవసరమైతే వార్డులో ప్రత్యేక హెల్ప్ డెస్క్ ఏర్పాటు చేయించాలని మున్సిపల్ కమిషనర్ ఆకుల వెంకటేష్ కి తెలియజేశారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ఆకుల వెంకటేష్ వైస్ చైర్ పర్సన్ ముస్కాన్ నాజ్ నయ్యర్ అలీ కౌన్సిలర్లు, టౌన్ ప్లానింగ్ అధికారులు నరేష్, వినయ్, జూనియర్ అసిస్టెంట్లు రమాకాంత్, సురేందర్,వార్డ్ ఆఫీసర్లు,మెప్మా ఆర్పీలు మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.



## అంధకారంలో జనగామ ప్రధాన రోడ్డు..

**- సోలార్ లైట్ల కోసం గుంతలు తవ్వి వదిలేసిన వైనం.. - పట్టించుకోని మున్సిపల్ కార్పొరేషన్, సింగరేణి.. - తక్షణమే లైట్లు ఏర్పాటు చేయాలని డిమాండ్..**




**గోదావరిఖని, జనంసాక్షి:** రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 6వ డివిజన్ జనగామ ప్రధాన రోడ్డుకు లైట్లు ఏర్పాటు చేయాలని సిపిఐ జిల్లా కౌన్సిల్ సభ్యులు తొడుపునూరి రమేశ్ కుమార్ కార్పొరేషన్, సింగరేణి ఆర్జీ.వన్ అధికారులను డిమాండ్ చేశారు.నవంబర్ 2025లో ప్రధాన రోడ్డు వేసే సమయంలో రోడ్డు వెడల్పు కోసం రోడ్డుకు ఇరువైపులా ఉన్న విద్యుత్, సోలార్ లైట్లను మున్సిపల్ కార్పొరేషన్, సింగరేణి సిబ్బంది తొలగించారని,నెలలు గడిచినా ఇంతవరకు ఇటు కార్పొరేషన్ అధికారులు,అటు సింగరేణి ఆర్జీ.వన్ అధికారులు గానీ తిరిగి లైట్లు ఏర్పాటు చేయకపోవడం విచారకరం అని ఆయన అన్నారు. లైట్లు లేక చీకట్లో వెళ్ళేందుకు డివిజన్ ప్రజలు, వృద్ధులు,మహిళలు వివిధ అవసరాల కోసం గోదావరిఖని కి వెళ్లి తిరిగి వచ్చేటప్పుడు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆయన పేర్కొన్నారు. రాత్రి సమయంలో ప్రమాదాలు, దొంగతనాలు జరిగే అవకాశం కూడా ఉందని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు.ఇప్పటికైనా అధికారులు స్పందించి కాలయాపన చేయకుండా, తక్షణమే జనగామ ప్రధాన రోడ్డుకు సోలార్ లైట్లు ఏర్పాటు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. లేకుంటే ప్రజలతోపాటు కలిసి ఆందోళన చేస్తామని ఆయన హెచ్చరించారు

## ప్రభావిత ప్రాంతాలను అభివృద్ధి చేయాల్సిన భాధ్యత ఎన్టీపీసీపై ఉంది

### నగర మేయర్ మహంకాళి స్వామి



**గోదావరిఖని, జనంసాక్షి:** ప్రభావిత ప్రాంతాలను అభివృద్ధి చేయాల్సిన భాధ్యత ఎన్‌టిపిసి సంస్థపై ఉందని రామగుండం నగర మేయర్ మహంకాళి స్వామి అన్నారు.వార్డు సందర్శనలో భాగంగా సోమవారం 32వ డివిజన్ అన్నపూర్ణ కాలనీ లో స్థానిక కార్పొరేటర్ తోట మమత కుమార్ తో కలిసి ఆయన పర్యటించారు. ఈ సందర్భంగా కాలువల్లో పూడిక తొలగింపు, రోడ్డుకు అడ్డుగా ఉన్న చెట్ల తొలగింపు పనులను ఆయన పర్యవేక్షించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఎన్‌టిపిసి ప్రభావిత ప్రాంతాల్లో ఖర్చు చేయాల్సిన సిఎస్ఆర్ నిధులను ఇతర ప్రాంతాలకు తరలించుకొని వెళుతుంటే నాటి పాలకులు పట్టించుకొకపోవడంతో నిధుల్లేక కనీస మౌళిక వసతులు కూడా డివిజన్ లో కరువయ్యాయని అన్నారు.ఎంఎల్ఏగా రాజ్‌ఠాకూర్ ఎన్నికైన తరువాతనే ఎన్‌టిపీసి,సిఎస్ఆర్ నిధులు ప్రక్క దారి పట్టకుండా స్థానికంగా వెచ్చించడం జరుగుతుందని అన్నారు. డివిజన్‌లో అనేక సమస్యలు నెలకొన్నాయని వార్డు సందర్శనలో గమనించి నమోదు చేసుకోవడం జరిగిందని అన్నారు. త్వరలోనే ఈ ప్రాంతాన్ని అభివృద్ధి చేసి పరిశుభ్రంగా, సుందరంగా తీర్చిదిద్దడం జరుగుతుందని అన్నారు. వర్షాకాలం దృష్ట్యా ప్రజలు అప్రమత్తంగా ఉండి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని చెత్త బయట వేయకుండా స్వచ్ఛ ఆటోకు అప్పగించాలని కోరారు.ఈ కార్యక్రమంలో నగర పాలక సంస్థ అసిస్టెంట్ కమిషనర్ సంపత్‌కుమార్, టిపిఓ నవీన్, ఎఇ తేజస్విని, ఆర్ఐ ఖాజా, జూనియర్ అసిస్టెంట్ చంద్రారెడ్డి,మెప్మా సిఓ శ్వేత తదితరులు పాల్గొన్నారు. రామగుండం నగర మేయర్ మహంకాళి స్వామి సోమవారం ఆకస్మికంగా ప్రభుత్వ సార్వజనిక ఆసుపత్రి సందర్శించి ఆవరణలో నెలకొన్న అపరిశుభ్రత గమనించి అధికారుల పని తీరుపట్ల అసంతృప్తి వ్యక్తం చేశారు. ఎస్ టి పి నిర్మాణం కోసం గొయ్యి తీసి మూడేళ్లుగా అలాగే వదిలివేయడంతో మురుగు నీరు నిలిచి పోయి దుర్గంధశీ వెదజల్లు తున్నప్పటికీ పట్టించుకోకుండా నిర్లక్ష్యంగా ఉండడమేటని ప్రశ్నించారు. వెంటనే సంబందిత మెడికల్ సర్వీసెస్ అండ్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ డెవలప్మెంట్ కార్పొరేషన్ ఇంజనీర్‌తో ఫోన్‌లో మాట్లాడి సాధ్య మైనంత త్వరగా పని పూర్తి చేయాలని లేని పక్షంలో గుంత వెశీటనే పూడ్చాలని ఆదేశించారు. భవనంపై నుండి డ్రైనేజ్ పైప్‌ల నుండి నీరు లీకేజీ కావడం యుద్ధ ప్రాతిపదికన అరికట్టాలని సంబందిత ఇంజనీర్ కు ఆదేశాలు జారీ చేశారు. ఆసుపత్రి ప్రవేశ ద్వారం ఎదుటనే చెత్త కుప్పలు పేరుకుపోయి ఉండడం,ఆవరణలో మురుగు నీరు నిలిచి ఉండడం, తుమ్మ చెట్లు, పొదలు పెరిగి ఉండడం గమనించి సానిటేషన్ కాంట్రాక్టర్‌కు అపరిశుభ్రంగా ఉన్న ప్రాంతాల ఫోటోలను పంపించి వెంటనే చర్య తీసుకోవాలని ఆదేశించారు.తమను సంప్రదిస్తే ఆసుపత్రి ఆవరణలో నెలకొన్న పారిశుద్ధ్య సమస్యల ను పరిష్కరించేందుకు నగర పాలక సంస్థ సిద్దంగా ఉందని అన్నారు.ఎంఎల్ఏ, జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకువెళ్ళి ఆసుపత్రి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు . ఈ సందర్భంగా డిప్యూటీ మేయర్ పాతపల్లి ఎల్లయ్య, కార్పొరేటర్ సాగి సంతోష్‌రావు,ఆసుపత్రి ఆర్ఎంఓ కృపాభాయ్, సిఎంఓ అప్పారావు తదితరులు ఉన్నారు.

## శిథిలావస్థలో ఉన్న ఫారెస్ట్ గార్డ్ క్వార్టర్‌ను తొలగించాలి

**ఆర్అండ్‌బి ఈఈకి సిరికొండ సర్పంచ్ వినతి**



**సిరికొండ, జూలై 27 (జనం సాక్షి):** సిరికొండ గ్రామంలోని పల్లె దవాఖాన (హెల్త్ సబ్ సెంటర్) పక్కన ఉన్న ఫారెస్ట్ గార్డ్ క్వార్టర్ పూర్తిగా శిథిలావస్థకు చేరుకొని ప్రజలకు ప్రాణాపాయంగా మారిందని, వెంటనే ఆ భవనాన్ని తొలగించే చర్యలు చేపట్టాలని కోరుతూ సిరికొండ సర్పంచ్ మల్లెల సాయిచరణ్ ఆర్అండ్‌బీ శాఖ ఈఈ (ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్)ను కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ, శిథిలావస్థలో ఉన్న భవనం చుట్టూ విషసర్పాలు సంచరిస్తుండటంతో హెల్త్ సబ్ సెంటర్‌కు వచ్చే రోగులు, గర్భిణులు, చిన్నారులు, గ్రామ ప్రజలు తీవ్ర భయాందోళనకు గురవుతున్నారని తెలిపారు. ఎప్పుడైనా ప్రమాదం సంభవించే అవకాశం ఉన్నందున ప్రజల ప్రాణ భద్రత దృష్ట్యా వెంటనే శిథిల భవనాన్ని కూల్చివేసి ఆ ప్రదేశాన్ని సురక్షితంగా మార్చాలని కోరారు. అంతేకాకుండా, పల్లె దవాఖానకు ప్రతిరోజూ వచ్చే రోగులు, వైద్య సిబ్బంది ఇబ్బందులు పడుతున్నారని, వర్షాకాలంలో పరిస్థితి మరింత ప్రమాదకరంగా మారుతోందని ఆర్అండ్‌బీ అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. ప్రజల ప్రాణాలకు ముప్పు వాటిల్లకముందే అత్యవసర చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు శంకర్, రంజిత్, ఎల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

## భీంగల్ పురాతన స్వయంభూ వినాయక ఆలయ పునర్నిర్మాణానికి విరాళం

**మున్నూరు కాపు ఫౌండేషన్ వారి 50,000 వేల రూపాయలు ఆర్థిక సహాయం.**



**భీంగల్ టౌన్,జూలై 27(జనం సాక్షి)** భీంగల్ పట్టణంలో స్వయంభువుగా వెలసిన శ్రీ వినాయక ఆలయం శిథిలావస్థకు చేరుకోవడంతో ఆలయ పునర్నిర్మాణానికి రజక సంఘం ఆధ్వర్యంలో చర్యలు ప్రారంభించడం జరిగింది. ఈ పునర్నిర్మాణ కార్యక్రమానికి వివిధ వర్గాల ప్రజలు,దాతలు ముందుకు వస్తూ తమ వంతు సహాయాన్ని అందిస్తున్నారు. ఈ సందర్భంగా భీంగల్ మున్నూరు కాపు ఫౌండేషన్ వారు ఆలయ పునర్నిర్మాణం కోసం యాభై వేల రూపాయలు ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఫౌండేషన్ ప్రతినిధులు రజక సంఘం సభ్యులకు విరాళం చెక్కును అందించి ఆలయ నిర్మాణ పనులు విజయవంతంగా పూర్తికావాలని ఆకాంక్షిస్తు,ఆధ్యాత్మిక,సామాజిక సేవా కార్యక్రమాలకు తమ సంస్థ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని తెలిపారు. భవిష్యత్తులో కూడా ప్రజలకు ఉపయోగపడే ఇలాంటి మంచి కార్యక్రమాల్లో మున్నూరు కాపు ఫౌండేషన్ భాగస్వామ్యం అవుతుందని పేర్కొన్నారు. రజక సంఘం సభ్యులు మున్నూరు కాపు ఫౌండేషన్‌కు కృతజ్ఞతలు తెలుపుతూ,సమాజంలోని దాతలు,భక్తులు కూడా ఆలయ పునర్నిర్మాణానికి సహకరించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ నీలం రవి, బోదిరే నర్సయ్య, తేజ,చరణ్, అరవింద్,నవీన్, ప్రదీప్,సతీష్, విశాల్,రజక సంఘం సభ్యులు పాల్గొన్నారు.

## గడ్కోల్‌లో నూతన దేవాదాయ కమిటీ ఏకగ్రీవ ఎన్నిక



**సిరికొండ, జూలై 27( జనం సాక్షి):** సిరికొండ మండలం గడ్కోల్ గ్రామంలో నూతన దేవాదాయ కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కమిటీ చైర్మన్‌గా తీగల నరేష్, వైస్ చైర్మన్‌గా నిమ్మల రమేష్, కోశాధికారిగా గన్నారం రాములు, కార్యదర్శిగా నిమ్మల నవీన్, సహాయ కార్యదర్శిగా గుడేటి అశన్నతో పాటు మొత్తం 16 మంది సభ్యులను ఏకగ్రీవంగా ఎంపిక చేశారు. గ్రామ పెద్దల ఆధ్వర్యంలో జరిగిన ఈ ఎన్నిక ప్రశాంతంగా ముగిసింది. నూతనంగా ఎన్నికైన కమిటీ సభ్యులకు గ్రామస్తులు శుభాకాంక్షలు తెలియజేస్తూ, ఆలయ అభివృద్ధికి కృషి చేయాలని ఆకాంక్షించారు.

## సాహూ మహారాజ్ ఆశయాల సాధనకు బీఎస్పీని బలోపేతం చేయాలి



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి, జూలై 27 (జనం సాక్షి)** బహుజనుల రాజకీయ ఆకాంక్షలకు అంకురార్పణ చేసిన మహనీయుడు చక్రవర్తి ఛత్రపతి సాహూ మహారాజ్ అని బీఎస్పీ చీఫ్ జోన్ ఇన్‌చార్జి అడ్వకేట్ నిషాని రామచంద్రం అన్నారు. కామారెడ్డి జిల్లా కేంద్రంలో 124వ రిజర్వేషన్ల దినోత్సవాన్ని పురస్కరించుకుని బీఎస్పీ జిల్లా అధ్యక్షుడు మాలోత్ హరిలాల్ నాయక్ అధ్యక్షతన నిర్వహించిన 'బహుజన రాజ్యాధికార సంకల్ప దివస్' సభలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. కార్యక్రమం ప్రారంభంలో ఛత్రపతి సాహూ మహారాజ్, మహాత్మా జ్యోతిరావు పూలే, డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్, మాన్యశ్రీ కాన్షీరామ్ చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. అనంతరం సభలో మాట్లాడుతూ, జూలై 26 అనేది అనగారిన వర్గాల రాజకీయ సాధికారతకు బీజం వేసిన చారిత్రక రోజు అని పేర్కొన్నారు. సాహూ మహారాజ్ తన పాలనలో విద్య, ఉద్యోగ రంగాల్లో బ్రాహ్మణేతరులకు 50 శాతం రిజర్వేషన్లు అమలు చేసి సామాజిక న్యాయానికి నాంది పలికారని కొనియాడారు. ఆయన తీసుకున్న సంస్కరణలే తర్వాత భారత రాజ్యాంగంలో డాక్టర్ అంబేద్కర్ ద్వారా ప్రతిబింబించాయని తెలిపారు. విద్యా విస్తరణ, హాస్టళ్ల ఏర్పాటు, దేవదాసి వ్యవస్థ నిర్మూలన, బాల్య వివాహాల రద్దు, వితంతు పునర్వివాహాల ప్రోత్సాహం, అస్పృశ్యత నిర్మూలన వంటి అనేక సామాజిక సంస్కరణలను సాహూ మహారాజ్ అమలు చేశారని గుర్తు చేశారు. ఈ సందర్భంగా జుక్కల్ అసెంబ్లీ ఇన్‌చార్జి ఎర్ర గోపాల్ ఆధ్వర్యంలో సుమారు 30 మంది వివిధ పార్టీలకు చెందిన నాయకులు, కార్యకర్తలు బీఎస్పీలో చేరగా, వారికి పార్టీ కండువాలు కప్పి నిషాని రామచంద్రం పార్టీలోకి ఆహ్వానించారు. అలాగే, కామారెడ్డి డిక్లరేషన్‌లో కాంగ్రెస్ పార్టీ బీసీలకు ఇచ్చిన 42 శాతం రిజర్వేషన్, కులగణన, బీసీ సబ్‌ప్లాన్, ప్రభుత్వ కాంట్రాక్టుల్లో రిజర్వేషన్లు, ప్రత్యేక ఎంబీసీ మంత్రిత్వ శాఖ వంటి హామీలను అమలు చేయకుండా బీసీలను మోసం చేసిందని ఆయన ఆరోపించారు. రానున్న ఎన్నికల్లో బహుజన సమాజ్ పార్టీని గెలిపించి సాహూ మహారాజ్ ఆశయాలను సాకారం చేయాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో పార్లమెంట్ ఇన్‌చార్జి రోహిదాస్, జిల్లా ఉపాధ్యక్షుడు కొక్కొండ రాజేందర్, ఎల్లారెడ్డి అసెంబ్లీ అధ్యక్షుడు మర్లు సాయిబాబు, జుక్కల్ అసెంబ్లీ ఇన్‌చార్జి ఎర్ర గోపాల్, రాసిగొల్ల బాబు, కామారెడ్డి అధ్యక్షుడు నత్తి జీవన్, జుక్కల్ అసెంబ్లీ అధ్యక్షుడు బంగారి జైపాల్ తదితరులు పాల్గొన్నారు.

## తలాబ్ తండాలో సర్ ప్రక్రియ పూర్తి



**పెద్ద కొడప్గల్ జూలై 27 (జనంసాక్షి):** పెద్ద కొడప్గల్ మండలంలోని తలాబ్ తండా గ్రామంలో సోమవారం నాటికి ప్రత్యేక ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియ (ఎస్ఐఆర్) ప్రక్రియ 100% పూర్తయినట్లు గ్రామ సర్పంచ్ జాదవ్ సుమిత్ర గణపతిరావు తెలిపారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ.. అర్హులైన ప్రతి ఒక్కరికీ ఓటు హక్కు కల్పించడమే లక్ష్యంగా ఎస్ఐఆర్ ప్రక్రియ సాగిందని, సహకరించిన గ్రామస్తులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి మస్నారెడ్డి, గ్రామస్తులు ఉన్నారు.

## శిక్షణతో లక్ష్యాన్ని సాధించుకోవాలి



**నిజామాబాద్ జిల్లా ప్రతినిధి జూలై 27: జనంసాక్షి** ఎస్సీ స్టడీ సర్కిల్ ద్వారా అందిస్తున్న శిక్షణ, అధ్యయన వనరులను అభ్యర్థులు సద్వినియోగం చేసుకొని తమ లక్ష్యాలను సాధించుకోవాలని ట్రైనీ అసిస్టెంట్ ఆడిట్ ఆఫీసర్ ఎం. ఆనంద్ కుమార్ సూచించారు. డైరెక్టర్ డా.దేవిదాస్ సక్వాల్ అధ్యక్షతన నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని ఎస్సీ స్టడీ సర్కిల్‌లో శిక్షణ పొందుతున్న అభ్యర్థులకు సోమవారం పరీక్షలలో విజయం గురించి మెలకువలను బోధించారు.

ఈ సందర్భంగా ఆనంద్ కుమార్ మాట్లాడుతూ, సివిల్ సర్వీసులు, ఇతర పోటీ పరీక్షల్లో విజయం సాధించాలంటే స్పష్టమైన లక్ష్యం, క్రమశిక్షణ, సమయపాలన, నిరంతర సాధన ఎంతో అవసరమని తెలిపారు. ఆత్మవిశ్వాసంతో, పట్టుదలతో కృషి చేస్తే తప్పకుండా విజయాన్ని సాధించవచ్చని అభ్యర్థులకు సూచించారు. అభ్యర్థులు సందేహాలను పంచుకోగా, విలువైన సూచనలు ఏఏఓ నివృత్తి చేసారు. ఈ కార్యక్రమంలో ఆఫీసర్ అందించిన మార్గదర్శకత్వం తమకు ఎంతో ఉపయుక్తంగా ఉందని పోటీ పరీక్షలకు శిక్షణ తీసుకుంటున్నవారు పేర్కొన్నారు. అనంతరం అసిస్టెంట్ ఆడిట్ ఆఫీసర్ ఆనంద్ కుమార్ ను స్టడీ సర్కిల్ సిబ్బంది ఘనంగా సన్మానించారు.

## ప్రజావాణి ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలి

**జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్**



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి జూలై 27 (జనం సాక్షి)** ప్రజల సమస్యల పరిష్కారానికి రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని, ప్రజావాణికి వచ్చే ప్రతి ఫిర్యాదును నిర్దేశిత గడువులోగా పారదర్శకంగా, బాధ్యతాయుతంగా పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం జిల్లా కలెక్టరేట్‌లో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా నలుమూలల నుంచి వచ్చిన ప్రజల నుంచి మొత్తం 88 దరఖాస్తులను జిల్లా కలెక్టర్ స్వీకరించారు. భూ సమస్యలు, రెవెన్యూ, సంక్షేమ పథకాలు, పెన్షన్లు, ఉపాధి, ఇతర శాఖలకు సంబంధించిన వినతులను ప్రజలు జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చారు. ప్రజావాణి అనంతరం జిల్లా కలెక్టర్ సంబంధిత జిల్లా అధికారులు, రెవెన్యూ డివిజనల్ అధికారులు (ఆర్డీవోలు), తహసీల్దార్లతో ప్రత్యేకంగా సమీక్ష నిర్వహించి, అందిన ప్రతి దరఖాస్తు పురోగతిని ఆరా తీశారు. ప్రతి వినతిని క్షుణ్ణంగా పరిశీలించి, శాఖల వారీగా బాధ్యతాయుతంగా చర్యలు చేపట్టి, ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలని ఆదేశించారు. ప్రజలకు ఇబ్బందులు కలగకుండా సమస్యలను ప్రాధాన్యత క్రమంలో పరిష్కరించి, చేపట్టిన చర్యలపై ఎప్పటికప్పుడు నివేదికలు సమర్పించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) విక్టర్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఎన్.వై. గిరి, జడ్పీ సీఈవో చందర్, డిప్యూటీ కలెక్టర్ రవితేజ, జిల్లా అధికారులు, ఆర్డీవోలు, తహసీల్దార్లు తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి ఒక్కరు అబ్దుల్ కలాం అడుగుజాడల్లో నడవాలి



**సదాశివనగర్ జూలై27(జనంసాక్షి)** మిస్సైల్ మ్యాన్, భారతరత్న డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం వర్ధంతిని సోమవారం సదాశివనగర్ మండలం అడ్లూర్ ఎల్లారెడ్డి గ్రామంలో సమాచార హక్కు చట్ట పరిరక్షణ కమిటీ రాష్ట్ర డైరెక్టర్ ఎంఏ సలీం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం వర్ధంతిని పురస్కరించుకొని అబ్దుల్ కలాం విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించడం జరిగింది. సమాచార హక్కు చట్ట పరిరక్షణ కమిటీ తెలంగాణ రాష్ట్ర సలహాదారు కేతు రమణారెడ్డి మాట్లాడుతూ.. భారతరత్న డాక్టర్ అబ్దుల్ కలాం భారతదేశానికి చేసిన కృషిని కొనియాడారు. ప్రతి భారత పౌరుడు అబ్దుల్ కలాం అడుగుజాడల్లో నడుస్తూ, కలాం జీవిత చరిత్రను ఆదర్శంగా తీసుకొని ముందుకు సాగాలని కొనియాడారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర డైరెక్టర్ ఎం. ఏ సలీం, జిల్లా వక్త న్యాయవాది ఈక శ్రీనివాసరావు, జిల్లా మహిళా కార్యదర్శి యు. భాగ్యలక్ష్మి, జిల్లా సలహాదారులు మోసర్ల శ్రీకాంత్ రెడ్డి, శ్రీనివాస్ గుప్తా,నితిన్ గౌడ్, కాసర్ల లింగం, చాకలి లింగం, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# నారాయణపూర్ రిజర్వాయర్ పూర్తి చేసి నియోజకవర్గాన్ని సస్యశ్యామలం చేస్తా

- ఆరు మండలాలకు సాగునీరు అందించడమే లక్ష్యం
- పీఏసీఎస్ నూతన పాలకవర్గ ప్రమాణ స్వీకారంలో ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం

**చొప్పదండి, జూలై 27 (జనం సాక్షి):**నారాయణపూర్ రిజర్వాయర్‌ను పూర్తి చేసి చొప్పదండి నియోజకవర్గాన్ని సస్యశ్యామలం చేస్తానని ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం పేర్కొన్నారు. పట్టణంలోని ఎస్సార్ ఫంక్షన్ హాల్‌లో చొప్పదండి ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం అధ్యక్షుడిగా నియమితులైన ఇప్ప శ్రీనివాస్‌రెడ్డి, పాలకవర్గ సభ్యుల ప్రమాణ స్వీకార మహోత్సవానికి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. పార్టీ కోసం అహర్నిశలు కృషి చేసిన ఇప్ప శ్రీనివాస్‌రెడ్డికి చొప్పదండి ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం చైర్మన్ పదవి రావడం ఆనందంగా ఉందన్నారు. పార్టీ కోసం కష్టపడే ప్రతి నాయకుడికి పదవులు వస్తాయని, కార్యకర్తల కష్టానికి గుర్తింపునివ్వడమే తన లక్ష్యమని తెలిపారు. ఎలాంటి లాభాపేక్ష లేకుండా నియోజకవర్గంలో నామినేటెడ్ పదవులు కార్యకర్తలకు దక్కుతున్నాయని పేర్కొన్నారు. జాతీయ స్థాయిలో మొదటి స్థానంలో నిలుస్తున్న చొప్పదండి ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాన్ని అదే స్థాయిలో కొనసాగించేలా నూతన పాలకవర్గ సభ్యులు కృషి చేయాలని సూచించారు. రైతుల కోసం అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తూ రైతు శ్రేయస్సే ధ్యేయంగా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ముందుకు సాగుతున్నారని అన్నారు. గత పదేళ్లలో చొప్పదండి నియోజకవర్గంలో తూముల నిర్మాణానికి ఎలాంటి పనులు చేపట్టలేదని విమర్శించారు. ఆరు నెలల నుంచి ఏడాది లోపు నారాయణపూర్ రిజర్వాయర్ పనులను పూర్తి చేసి నియోజకవర్గంలోని ఆరు మండలాలకు సాగునీరు అందించి ప్రాంతాన్ని సస్యశ్యామలం చేయడమే తన



ంకర్తవ్యమని స్పష్టం చేశారు. అనంతరం ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం చైర్మన్ ఇప్ప శ్రీనివాస్‌రెడ్డితో పాటు వైస్ చైర్మన్ నిజానపురం చందు, డైరెక్టర్లు తాళ్లపల్లి పద్మ, మారు తిరుపతిరెడ్డి, కొట్టే చంద్రయ్య, లింగంపల్లి దేవదాస్, గంకిడి కృష్ణారెడ్డి, పెద్దిరెడ్డి గణపతిరెడ్డి, పూదరి సత్యం, గాండ్ల రాజయ్య, కుర్ర రాజయ్య, భక్తులక్ష్మిలను సన్మానించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ వడ్లూరి సరిత శ్రీనివాస్, వైస్ చైర్‌పర్సన్ పెరుమళ్ల మానస-గంగయ్య, డీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ కోమటిరెడ్డి పద్మాకర్‌రెడ్డి, కాంగ్రెస్ జిల్లా మహిళా విభాగం అధ్యక్షురాలు కర్రె సత్యప్రసన్న, మాజీ జెడ్పీటీసీ ఇప్పనపల్లి సాంబయ్య, మాజీ ఎంపీపీ వల్లాల కృష్ణహరి, నియోజకవర్గంలోని ఆరు మండలాల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, కౌన్సిలర్లు, సర్పంచులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# అదనపు బాధ్యతలు తీసుకున్న ఎంపీఓ సురేందర్



**గన్నేరువరం, జులై 27 (జనంసాక్షి):**గన్నేరువరం మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో గతంలో విధులు నిర్వహించిన ఎంపీడీవో శ్రీనివాస్ రెడ్డి వ్యక్తిగత సెలవులపై వెళ్లారు. ప్రస్తుతం మండల పంచాయతీ అధికారిగా విధులు నిర్వహిస్తున్న వి.సురేందర్ గన్నేరువరం మండల ఎంపీడీవో గా సోమవారం నాడు అదనపు బాధ్యతలు స్వీకరించారు. వివిధ గ్రామాల పంచాయతీ కార్యదర్శిలు, మండల సిబ్బంది నూతన ఎంపీడీఓ సురేందర్ కు శాలువా కప్పి శుభాకాంక్షలు తెలిపారు.

# ఉద్యమకారుల కమిటీ కాలపరిమితితో పనిచేయాలి

**కరీంనగర్ టౌన్, జూలై 27, ( జనం సాక్షి):**తెలంగాణ ఉద్యమకారుల సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం ఏర్పాటు చేసిన కమిటీ కాలయాపన కమిటీగా కాకుండా, నిర్దిష్ట కాలపరిమితిలో పనిచేసే కమిటీగా వ్యవహరించాలని తెలంగాణ ఉద్యమకారుల పోరం ఉమ్మడి కరీంనగర్ జిల్లా చైర్మన్ జీఎస్ ఆనంద్ అన్నారు. సోమవారం స్థానిక తారక హోటల్‌లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఉద్యమకారుల సమస్యలు, బాధలను కమిటీ సభ్యులు త్వరితగతిన ముఖ్యమంత్రి ఏనుముల రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లి నిర్ణయం తీసుకునేలా చర్యలు చేపట్టాలని కోరారు. లేనిపక్షంలో ఉద్యమకారులు ఆందోళనలకు సిద్ధమవుతారని, ఆ ఉద్యమం కరీంనగర్ నుంచేప్రారంభమవుతుందని హెచ్చరించారు. సమావేశంలో సంస్థ గౌరవ అధ్యక్షుడు కల్లర్ సత్తన్న గౌడ్, నగర అధ్యక్షుడు గోడిశల రమేశ్ గౌడ్, రాష్ట్ర కార్యదర్శి బొల్లం లింగమూర్తి, కదారి ఐలన్న, మెతుకు సత్యం, కొండ్రా కుమార్, రవి యాదవ్, దావేర మహేశ్,



గంగిపల్లి సతీష్, తోట రాకేష్, ప్రసాద్, పెద్దపల్లి మధుసూదన్, ఉమ్మడి జిల్లా అధ్యక్షురాలు ఓగేటి బిందు, కారంగుల సుజాత, గడ్డం లత, తుమ్మనపల్లి రేణుక, కొరిమి పద్మ, ఉప్పరి శారద తదితరులు పాల్గొన్నారు.

# రుద్రంగి మండలంలో కాంగ్రెస్ లోకి చేరికల జోరు



**రుద్రంగి జూలై 27 (జనం సాక్షి):**రాజన్న సిరిసిల్ల జిల్లా రుద్రంగి మండల పరిధిలోని దెగావత్ తండా గ్రామ పంచాయతీ ఉప సర్పంచ్ బానోత్ యశోద బి.ఆర్.ఎస్ ను వీడి కాంగ్రెస్ లో చేరారు. తెలంగాణ రాష్ట్ర సహకార సంఘాల అధ్యక్షులు మానాల మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో మోహన్ రెడ్డి ఆమెకు కాంగ్రెస్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా బానోత్ యశోద మాట్లాడుతూ... రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రజా సంక్షేమ పథకాలకు,వేములవాడ శాసనసభ్యులు, ప్రభుత్వ విప్ ఆదిశ్రీనివాస్,మానాల మోహన్ రెడ్డి చేస్తున్న అభివృద్ధి పనులకు ఆకర్షితులై కాంగ్రెస్ పార్టీలో చేరినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో భూక్యా లక్ష్మణ్ నాయక్,తూము జలపతి జిల్లా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి, బానోతు రమేష్ రుద్రంగి మండల ఎస్టీ విభాగ ప్రధాన కార్యదర్శి, జవహర్ లాల్ నాయక్ రూప్లా నాయక్ తండా సర్పంచ్ దేగావత్ గంగాధర్, అడ్డా బోర్ తండా సర్పంచ్ మంజుల రాజు, దెగావత్ తండా కాంగ్రెస్ అధ్యక్షుడు,జాటోత్ ఆనంద్, బానోత్ రూప్ సింగ్ తో పాటు పలువురు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# యూనియన్ బ్యాంకు సిబ్బందిని మార్చాలి

## సర్పంచ్ చిట్యాల లక్ష్మణ్



**మల్లాపూర్ జులై27(జనం సాక్షి):**మేజర్ గ్రామ పంచాయతీ సర్పంచ్ చిట్యాల లక్ష్మణ్ పాలక వర్గం ఆధ్వర్యంలో మల్లాపూర్ లోని యూనియన్ బ్యాంకు లో హిందీ భాష వచ్చిన ఉద్యోగులతో మల్లాపూర్ మండలం పరిసర గ్రామాల ప్రజలకు బాషా సంబంధిత సమస్యలతో వినియోగదారులకు తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయని, తక్షణమే తెలుగు బాష వచ్చిన ఉద్యోగులను నియమించాలని యూనియన్ బ్యాంకు మేనేజర్ కు వినతి పత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలోవార్డు సభ్యురాలు ఏనుగు లక్ష్మి,అల్లె లత కదుర్క లక్ష్మి,ముష్కరి రమేష్,మొరపు లక్ష్మి,సామాజిక కార్యకర్త ఏనుగు వెంకట్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ప్రజావాణి ఫిర్యాదుపై అరగంటలోనే కలెక్టర్ స్పందన


- చిన్న బోనాల గురుకుల విద్యాలయంలో ఆకస్మిక తనిఖీ
- నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తప్పవని ప్రిన్సిపాల్‌కు హెచ్చరిక

**రాజన్న సిరిసిల్ల బ్యూరో, జులై 27 (జనం సాక్షి):**జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణిలో సిరిసిల్ల మున్సిపల్ పరిధిలోని చిన్న బోనాల సాంఘిక సంక్షేమ గురుకుల విద్యాలయంలో నీటి సరఫరా సమస్యలు, ఇతర ఇబ్బందులపై పలువురు విద్యార్థుల తల్లిదండ్రులు జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్‌కు ఫిర్యాదు చేశారు. ఫిర్యాదు అందిన అరగంటలోనే స్పందించిన కలెక్టర్ విద్యాలయాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. నేరుగా డైనింగ్ హాల్‌కు వెళ్లిన కలెక్టర్ విద్యార్థులు భోజనం చేస్తున్న సమయంలో వారితో మాట్లాడారు. మెనూ ప్రకారం భోజనం అందిస్తున్నారా, ఆహారం నాణ్యత ఎలా ఉందని ఆరా తీశారు. బియ్యం, పప్పులు, కోడిగుడ్లు, నూనె తదితర ఆహార పదార్థాల నాణ్యతతో పాటు గడువు తేదీలను పరిశీలించారు. అనంతరం విద్యార్థుల వసతి గదులు, టాయిలెట్లను తనిఖీ చేసి విద్యార్థులతో మాట్లాడి సమస్యలను తెలుసుకున్నారు. విద్యాలయంలో నీటి సరఫరా సమస్యలను వెంటనే పరిష్కరించాలని సిరిసిల్ల మున్సిపల్ కమిషనర్ ఖదీర్ పాషాను పిలిపించి జిల్లా కలెక్టర్ ఆదేశించారు. ఇటీవల వేములవాడ మహాత్మ జ్యోతిబాపూలే బాలుర గురుకుల రెసిడెన్షియల్ విద్యాలయంలో తనిఖీ నిర్వహించి నిర్వహణలో లోపాలు గుర్తించిన నేపథ్యంలో విచారణ నివేదిక ఆధారంగా ప్రిన్సిపాల్‌ను సస్పెండ్ చేసిన విషయాన్ని గుర్తు చేశారు. సమస్యల పరిష్కారంలో నిర్లక్ష్యం వహిస్తే



కఠిన చర్యలు తీసుకుంటామని చిన్న బోనాల సాంఘిక సంక్షేమ గురుకుల విద్యాలయం ప్రిన్సిపాల్‌ను హెచ్చరించారు. విద్యార్థులకు మెనూ ప్రకారం నాణ్యమైన భోజనం అందించడంపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని ఆదేశించారు. విద్యాలయ ఆవరణ పరిశుభ్రంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. విద్యార్థులు చదువుపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని, ప్రతి పాఠ్యాంశాన్ని ప్రణాళికాబద్ధంగా అభ్యసించాలని కలెక్టర్ సూచించారు. ప్రభుత్వం కల్పిస్తున్న వసతులను సద్వినియోగం చేసుకుని విద్యలో రాణించాలని ఆకాంక్షించారు. ప్రతి విద్యార్థి వ్యక్తిగత పరిశుభ్రతతో పాటు పరిసరాల పరిశుభ్రత పట్ల కూడా అవగాహన కలిగి ఉండాలని స్పష్టం చేశారు.

# కాంపిటేషన్ ఎగ్జామ్ లో స్టేట్ టాపర్ "సుంచు ఇందు"



**రాజన్న సిరిసిల్ల జూలై 27(జనం సాక్షి):**రాజన్న సిరిసిల్ల జిల్లా చిన్న బోనాల గురుకుల పాఠశాలలో ఏడవ తరగతి చదువుతున్న ముస్తాబాద్ మండల కేంద్రానికి చెందిన విద్యార్థి సుంచు ఇందు కాంపిటేషిన్ ఎగ్జామ్ లో స్టేట్ టాపర్ గా నిలిచారు. చిన్న బోనాల గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు రూపాయలు ఏడువందల నగదు బహుమతి అందించి అభినందించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ విద్యార్థుల చేత ప్రతి ఎగ్జామ్స్ లో పాల్గొంటే వారి మేథస్సు పెరుగుతుందని అన్నారు. దీనికి తల్లిదండ్రుల కృషి కూడా ఉండాలని, పిల్లలను చిన్నప్పటి నుండే పట్టుదలతో చదివిస్తే ఉన్నంత శిఖరాలకు వెళతారని అన్నారు.

# రైతన్న సమస్యల పరిష్కారంలో ప్రభుత్వ వైఫల్యం

## ◆ పెద్దపల్లి మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి ◆ కలెక్టరేట్ ఎదుట బిఆర్ఎస్ పార్టీ భారీ ధర్నా





**పెద్దపల్లి,జూలై 27(జనంసాక్షి) :** పెద్దపల్లి రైతాంగం ఎదుర్కొంటున్న తీవ్ర ఇబ్బందులపై ప్రభుత్వం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తోందని లిమాజీ ఎమ్మెల్యే దాసరిలి లిమనోహర్ రెడ్డిలి ఆరోపించారు. రైతుల సమస్యల పరిష్కారం కోరుతూ బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో సోమవారం కలెక్టరేట్ ఎదురుగా భారీ ధర్నాను నిర్వహించారు .ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల కష్టాలను పట్టించుకోకుండా నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తోందని తక్షణమే స్పందించి సాగునీరు, విద్యుత్, ఎరువుల కొరత వంటి ప్రతిష్టంభనలను తొలగించాలని డిమాండ్ చేశారు. అసలే తీవ్ర వర్షం పరిస్థితులతో కొట్టుమిట్టాడుతున్న రైతులను మార్కెట్లో వ్యాపారులు ఎరువులను అధిక ధరలకు విక్రయిస్తూ దోపిడీకి గురి చేస్తున్నారని పేర్కొన్నారు. ప్రభుత్వ సెంటర్లలో రూ. 266.50 కి లభించాల్సిన యూరియా బస్తాను ప్రైవేట్ ఫెర్టిలైజర్ దుకాణాల్లో చట్టవిరుద్ధంగా రూ. 320కి, డిఏపి బస్తాలను రూ.1350కి బదులు రూ.1750కి, ఎన్పికే (ఎన్ పి కే ) బస్తాలను రూ. 1400 కి బదులు రూ. 2300వరకు అధికధరలకు విక్రయిస్తూ వ్యాపారులు రైతులను నిలువునా దోచుకుంటున్నారని ఆరోపించారు. అంతేకాకుండా యూరియా కోసం వచ్చే రైతులకు బలవంతంగా ఇతర ఎరువులు అంటగడుతున్నారని పేర్కొన్నారు. తక్షణమే ప్రైవేట్ దుకాణాలపై తనిఖీలు నిర్వహించి కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఎల్నినో ప్రభావంతో తీవ్ర వర్షాభావ పరిస్థితులు నెలకొన్న ప్రస్తుత పరిస్థితుల్లో కాళేశ్వరం ప్రాజెక్టులోని అంతర్భాగమైన కన్నెపల్లి మోటార్లను వెంటనే ప్రారంభించి రైతన్నలకు సాగునీరును అందించాలని కోరారు.అనంతరం రైతుల ప్రధాన డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని జిల్లా కలెక్టర్ కు సమర్పించారు. ఈ కార్యక్రమంలో కాల్వ శ్రీరాంపూర్ మాజీ జెడ్పిటిసి వంగల తిరుపతిరెడ్డి, మాజీ ఎంపీపీ నూనేటి సంపత్, నాయకులు ,మోహన్ రావు, సందీప్ రావు, మార్కు లక్ష్మణ్, మల్లేశం బైరం రామ్ రెడ్డి, రాజమల్లు, గణపతి, కొయ్యడ సతీష్ గౌడ్ సలేంద్ర రాములు, విన్నం రవీందర్ పెంచాల శ్రీధర్, పూదరి చంద్రశేఖర్, స్వామి విక్రమ్ గౌడ్, బాబురావు, శ్రీనివాస్, పదాల సతీష్ గౌడ్, తీగల సదయ్య, చీకటి పోచాలు, ముత్యాల రాజయ్య, రామ్ రెడ్డి, సర్పంచులు గొడుగుల సతీష్, చొప్పరి ఆంజనేయులు, కొండల్ రాజు, తాడిచెట్టు చామంతి శ్రీకాంత్, శ్వేతా వెంకటేష్, ఆకుల శ్రీనివాస్ గౌడ్, మెడగొని శ్రీకాంత్, దేవయ్య, నూనెటి కుమార్ యాదవ్, లవన్, బాలసాని శ్రీనివాస్ గౌడ్ తో పాటు పెద్ద సంఖ్యలో కార్యకర్తలు పాల్గొన్నారు.

## సూపర్ ఎల్నినో పరిస్థితుల్లో ప్రత్యామ్నాయ పంటల సాగును విస్తృతంగా ప్రోత్సహించాలి కలెక్టర్ కోయ శ్రీహర్ష



**పెద్దపల్లి,జూలై 27(జనంసాక్షి) :** సూపర్ ఎల్నినో పరిస్థితుల నేపథ్యంలో జిల్లాలో వర్షాభావ పరిస్థితులు నెలకొన్నందున రైతులు వరి సాగుకు బదులుగా ప్రత్యామ్నాయ పంటల సాగు చేపట్టేలా వ్యవసాయ శాఖ, ఉద్యానవన శాఖ అధికారులు క్షేత్రస్థాయిలో విస్తృత అవగాహన కల్పించాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో వ్యవసాయ శాఖ, ఉద్యానవన శాఖ, సంబంధిత అధికారులతో నిర్వహించిన ప్రత్యామ్నాయ పంటల సాగు, ఎల్నినో ప్రభావంపై సమీక్ష సమావేశంలో జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష జిల్లాలో ఖరీఫ్ సాగు పరిస్థితులు, ప్రత్యామ్నాయ పంటల ప్రోత్సాహం, ఫార్మ్ పాండ్ల నిర్మాణ ప్రగతిని సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష మాట్లాడుతూ జిల్లాలో ప్రస్తుతం నీటి లభ్యత పరిమితంగా ఉన్నందున ఈ ఖరీఫ్లో వరి సాగును ప్రోత్సహించకుండా కందులు, పెసలు, మినుములు, నువ్వులు, పొద్దుతిరుగుడు, ఆయిల్పామ్ వంటి ప్రత్యామ్నాయ పంటల సాగుకు రైతులను ప్రోత్సహించాలని అధికారులకు సూచించారు. జిల్లాలో ప్రత్యామ్నాయ పంటల మార్పిడి ప్రగతి ఆశించిన స్థాయిలో లేదని, దీనిపై ప్రత్యేక దృష్టి సారించి లక్ష్యాలను సాధించాలని సూచించారు.జిల్లాలో ఒంటరి మహిళా రైతులు, చిన్న, సన్నకారు రైతులకు ఆయిల్పామ్తో పాటు ఇతర ప్రత్యామ్నాయ పంటల సాగుకు జిల్లా యంత్రాంగం ద్వారా అదనపు ప్రోత్సాహం అందిస్తామని తెలిపారు. జిల్లాలో ఈ ఖరీఫ్లో 2.91 లక్షల ఎకరాల్లో సాగు లక్ష్యాన్ని తప్పనిసరిగా సాధించాలని, రైతులు భూములను సాగు చేయకుండా ఖాళీగా ఉంచితే రైతు భరోసా వంటి ప్రభుత్వ ప్రయోజనాలను కోల్పోయే అవకాశం ఉందని పేర్కొంటూ ప్రతి ఎకరా సాగులోకి వచ్చేలా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. భూగర్భ జలాల మట్టాలను పెంపొందించేందుకు ఫార్మ్ పాండ్ల నిర్మాణాన్ని పెద్ద ఎత్తున ప్రోత్సహించాలని కలెక్టర్ సూచించారు. ఫార్మ్ పాండ్ల నిర్మాణానికి సంబంధించిన చెల్లింపులను 15 రోజుల్లో పూర్తిచేసేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. ముఖ్యంగా పెద్ద రైతులు, ఆయిల్పామ్ సాగు చేస్తున్న రైతులు తమ పొలాల్లో ఫార్మ్ పాండ్లు నిర్మించుకునేలా ప్రత్యేకంగా ప్రోత్సహించాలని అధికారులకు సూచించారు. ఈ సమావేశంలో జిల్లా ఉద్యానవన శాఖ అధికారి ప్రసాద్, సంబంధిత శాఖల అధికారులు, వ్యవసాయ విస్తరణ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలలను నాణ్యమైన విద్యా కేంద్రాలుగా తీర్చిదిద్దడంలో ప్రధానోపాధ్యాయుల పాత్ర కీలకం : కలెక్టర్ కోయ శ్రీహర్ష

### - రోబోటిక్స్, కృత్రిమ మేధస్సు (ఎ 1), డిజిటల్ లిటరసీ వంటి ఆధునిక అంశాలపై ఉపాధ్యాయులు అవగాహన పెంచుకోవాలి





పెద్దపల్లి,జూలై 27(జనంసాక్షి) : ప్రభుత్వ పాఠశాలల్లో విద్యా ప్రమాణాలను మరింత మెరుగుపరిచేందుకు ఉపాధ్యాయులు, ప్రధానోపాధ్యాయులు ఆధునిక బోధనా విధానాలు,సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించుకోవాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష సూచించారు. సోమవారం పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని జడ్పీహెచ్ఎస్ బాలుర పాఠశాల (అమర్ నగర్)లో రాష్ట్ర విద్యా పరిశోధన మరియు శిక్షణ మండలి (సీఈఆర్టీ), తెలంగాణ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న మూడు రోజుల సమగ్ర సేవా శిక్షణ కార్యక్రమం (ఇంటిగ్రేటెడ్ ఇన్ సర్వీస్ టీచర్ ట్రైనింగ్)ను జిల్లా కలెక్టర్ సందర్శించారు. ఈ సందర్భంగా నిర్వహిస్తున్న లి"రోబోటిక్స్ ఇన్ అకాడమిక్"లి కార్యక్రమంలో కలెక్టర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష మాట్లాడుతూ శిక్షణ కార్యక్రమాల ద్వారా ప్రధానోపాధ్యాయులు విద్యా నాయకత్వం (పెడగాజికల్ లీడర్షిప్), విద్యార్థుల అభ్యసన ఫలితాల మెరుగుదల, డిజిటల్ లిటరసీ, కృత్రిమ మేధస్సు (ఎ 1), వినూత్న బోధనా పద్ధతులపై అవగాహన పెంపొందించుకోవాలని సూచించారు. శిక్షణలో నేర్చుకున్న అంశాలను ప్రతి ప్రధానోపాధ్యాయుడు తమ పాఠశాలలో ఆచరణలోకి తీసుకువచ్చి విద్యార్థుల అభ్యసన ప్రమాణాలను పెంచాలని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలలను నాణ్యమైన విద్యా కేంద్రాలుగా తీర్చిదిద్దడంలో ప్రధానోపాధ్యాయుల పాత్ర ఎంతో కీలకమని పేర్కొన్నారు. విద్యార్థుల్లో సృజనాత్మక ఆలోచనలు, శాస్త్రీయ దృక్పథం పెంపొందించేందుకు రోబోటిక్స్, ఏఐ వంటి ఆధునిక సాంకేతిక అంశాలను బోధనలో భాగం చేయాలని కలెక్టర్ సూచించారు. పెద్దపల్లి జిల్లా విద్యా రంగంలో ఆదర్శ జిల్లాగా నిలిచేలా ఉపాధ్యాయులు, ప్రధానోపాధ్యాయులు సమన్వయంతో పనిచేయాలని, ప్రతి శిక్షణ కార్యక్రమాన్ని కేవలం హాజరుకే పరిమితం చేయకుండా పాఠశాల అభివృద్ధికి ఉపయోగించుకోవాలని తెలిపారు. ఈ శిక్షణ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహిస్తున్న జిల్లా విద్యాశాఖ అధికారులు, స్క్రీటివనరుల వ్యక్తులు, మాస్టర్ ట్రైనర్లు, మండల విద్యాధికారులు, శిక్షణలో పాల్గొంటున్న ప్రధానోపాధ్యాయులను జిల్లా కలెక్టర్ అభినందించారు. ఈ కార్యక్రమంలో డి.ఈ.ఓ. శారద, షేక్,విద్యాశాఖ అధికారులు, స్కెరట్ ప్రతినిధులు, మాస్టర్ ట్రైనర్లు, ప్రధానోపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## బీసీ వెల్ఫేర్ గురుకుల విద్యాసంస్థలలో ఇంటర్ స్పాట్ అడ్మిషన్లను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలి - కలెక్టర్ కోయ శ్రీహర్ష

పెద్దపల్లి,జూలై 27(జనంసాక్షి) : పెద్దపల్లి జిల్లాలోని మహాత్మా జ్యోతిరావు పూలే తెలంగాణ బీసీ సంక్షేమ గురుకుల విద్యాసంస్థల (బీసీ వెల్ఫేర్ గురుకుల ఎడ్యుకేషనల్ సొసైటీ) ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న బాలుర జూనియర్ కళాశాలలో ఇంటర్ మొదటి సంవత్సరం స్పాట్ అడ్మిషన్లు నిర్వహిస్తున్నట్లు జిల్లా సమన్వయకర్త మాగదీప్తి ఒక ప్రకటనలో తెలిపారు. గురుకుల బాలుర జూనియర్ కళాశాలలో ఎంపీసీ బైపీసీ (బై పీ సి) (గ్రూపులు,బాలికల జూనియర్ కళాశాలలో ఎంపీసీ (ఎం పి సి), బైపీసీ (బై పీ సి) సీఈసీ (సి ఇ సి) గ్రూపులలో పరిమిత సీట్లు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. మార్చి--2026లో పదో తరగతి (ఎస్ ఎస్ సి) ఉత్తీర్ణులై, 450 లేదా అంతకంటే ఎక్కువ మార్కులులిలి సాధించిన విద్యార్థులు స్పాట్ అడ్మిషన్లకు అర్హులని పేర్కొన్నారు. ప్రవేశాలకు హాజరయ్యే విద్యార్థులు ఎస్ ఎస్ సి మార్కుల మెమో జిరాక్స్, ఆధార్ కార్డు ఒరిజినల్తో పాటు జిరాక్స్, ఎస్ ఎస్ సి బోనాఫైడ్ సర్టిఫికెట్ తప్పనిసరిగా వెంట తీసుకురావాలని సూచించారు. జూలై 28, 2026 (మంగళవారం) ఉదయం 10.00 గంటలకులిలి భూపతిపూర్ (క్రాస్ రోడ్), రాజీవ్ రహదారి, సుల్తానాబాద్లోని మహాత్మా జ్యోతిరావు ఫూలే తెలంగాణ బీసీ సంక్షేమ గురుకుల బాలుర జూనియర్ కళాశాల ప్రాంగణంలో స్పాట్ అడ్మిషన్లు నిర్వహించనున్నట్లు తెలిపారు..అర్హత కలిగిన విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని నిర్ణీత తేదీన అవసరమైన ధ్రువపత్రాలతో స్పాట్ అడ్మిషన్లకు హాజరుకావాలని, అడ్మిషన్లకు సంబంధించిన మరిన్ని వివరాల కోసం లిలి9550446246లిలి నంబర్ను సంప్రదించవచ్చని జిల్లా సమన్వయకర్త కోరారు.

## ఆరుతడి పంటలను సాగు చేయాలి




సుల్తానాబాద్,జూలై 27(జనంసాక్షి) : ఎల్ నినో ప్రభావం కంటిజెన్సీ ప్రత్యేక ప్రణాళిక లో భాగంగా మండలంలోని కాట్నపల్లి రైతు వేదికలో ఏర్పాటు చేసిన విత్తన మేళ కార్యక్రమంలో భాగంగా జరిగిన సమావేశం లో టి ఆర్ వి కె,జిల్లా కో ఆర్డినేటర్ ఓదెల సంపత్ రైతులనుద్దేశించి మాట్లాడుతూ, ప్రస్తుత వర్షాభావ పరిస్థితుల్లో ప్రభుత్వం ఆరుతడి పంటల సాగుకు అనుకూలంగా ఏర్పాట్లు చేస్తున్నట్లు, రైతులు దానికి అనుగుణంగా ఆరుతడి పంటలైన కంది , నువ్వులు, మొక్కజొన్న పంటలు సాగు చేయాలని సూచించారు. మండల వ్యవసాయ అధికారి పైడితల్లి మాట్లాడుతూ, ఆరుతడి పంటలకనుగుణంగా విత్తనాలు అందుబాటులో ఉంచడానికి ఈ విత్తన మేళ నిర్వహిస్తున్నట్టు తెలిపారు. రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోగలరని సూచించారు. వర్షాభావ పరిస్థితులకు అనుగుణంగా నేలను ఖాళీగా ఉంచకుండా ఆరుతడి పంటలు సాగు చేసి రైతులు లబ్ది పొందాలని దానికి ప్రభుత్వం నుండి పంట అమ్మే సమయంలో సహకారం ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ విస్తరణ అధికారులు,విత్తన,ఫెర్టిలైజర్ డీలర్లు,రైతులు పాల్గొన్నారు.

# జయన్న ఫౌండేషన్' సేవలు అందరికీ ఆదర్శనీయం

**- 'విద్యార్థులకు సురక్షితమైన మంచినీటిని అందించాలన్న లక్ష్యం గొప్పది**

**- విద్యార్థులు ఆత్మ విశ్వాసంతో చదివి ఉన్నత లక్ష్యాలను సాధించాలి:హుజూరాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి**





**హుజూరాబాద్, జూలై 27 (జనంసాక్షి) :** ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు, పిల్లలకు సురక్షితమైన మంచినీటిని అందించాలనే లక్ష్యంతో సొంత ఖర్చులతో వాటర్ ప్యూరీఫైయర్లను ఏర్పాటు చేస్తున్న జయన్న ఫౌండేషన్ నిర్వాహకులు గుడిపాటి సరిత జయపాల్ రెడ్డి సేవలు అందరికీ ఆదర్శనీయమని హుజూరాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి అభినందించారు. హుజూరాబాద్ మండలంలోని చెల్పూర్, సిర్సపల్లి, సింగాపూర్, కాట్రపల్లి, కందుగుల, పెద్దపాపయ్యపల్లి, హుజూరాబాద్ బాలికల, బాలుర జడ్పీహెచ్ఎస్ పాఠశాలల్లో జయన్న ఫౌండేషన్ నిర్వాహకులు ఏర్పాటు చేసిన వాటర్ ప్యూరీఫైయర్లను సోమవారం ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి ప్రారంభించారు. పాఠశాలలల్లో విద్యార్థులు ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డికి ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి మాట్లాడుతూ.. విద్యార్థులే దేశ భవిష్యత్ కు పునాదులని, విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు స్వచ్ఛమైన తాగునీరు, మెరుగైన మౌలిక సదుపాయాలు కల్పించడం మనందరి బాధ్యత అన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదివే ప్రతి విద్యార్థి ఆత్మ విశ్వాసంతో ఉన్నత లక్ష్యాలను సాధించేలా అవసరమైన అన్ని వసతులు కల్పించేందుకు కృషి చె స్తానన్నారు. విద్యార్థుల భవిష్యత్ లో పెట్టే ప్రతి అడుగు సమాజ అభివృద్ధికి బలమైన పునాది అవుతుందని అన్నారు. చెల్పూర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలను దత్తత తీసుకొని దశలవారీగా అన్ని మౌలిక సదుపాయాలతో అభివృద్ధి చేస్తానని హామీ ఇచ్చారు. అవసరమైన తరగది గదులు, తాగునీటి సౌకర్యం, పారిశుద్ధ్యం. మౌలిక వసతుల కల్పనకు తన వంతు సహకారం అందిసా ్తనని అన్నారు. అనంతరం రాజపల్లి గ్రామంలో నూతనం గా ఏర్పాటు చేసిన వాటర్ ప్లాంట్ను గ్రామ సర్పంచ్ కట్కూరి మల్లారెడ్డితో కలిసి ప్రారంభించారు. గుడిపాటి సరిత జయపాల్ రెడ్డి జయన్న ఫౌండేషన్ ద్వారా అందిస్తున్న సామాజిక సేవలు, కార్యక్రమాలు అందరికీ ఆదర్శంగా నిలుస్తాయని కొనియాడారు. అనంతరం శాలువతో సత్కరించి అభినందిం చారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ బండ శ్రీనివాస్, కౌన్సి లర్లు ప్రతాప తిరుమల్ రెడ్డి, గందె శ్రీనివాస్, సర్పంచ్ లు కట్కూరి మల్లారెడ్డి, రాజు, మాజీ సర్పంచ్ పోలంపెల్లి శ్రీనివాస్ రెడ్డి, ఆయా గ్రామాల ప్రజాప్రతినిధులు, నాయకు లు, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## నారాయణపూర్‌ను ముంపు గ్రామంగా ప్రకటించాలి

**కరీంనగర్ - జగిత్యాల ప్రధాన రహదారిపై గ్రామస్తుల ధర్నా**

**అన్ని ఇళ్లకు నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్..**

**గంటపాటు స్తంభించిన రాకపోకలు**

**గంగాధర, జూలై 28 (జనం సాక్షి):**
నారాయణపూర్ గ్రామాన్ని ముంపు గ్రామంగా ప్రకటించి, గ్రామంలోని అన్ని ఇళ్లకు నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్ చేస్తూ గ్రామస్తులు సోమవారం మధురానగర్ ఎక్స్ రోడ్డు చౌరస్తాలో కరీంనగర్?జగిత్యాల ప్రధాన రహదారిపై బైఠాయించి ధర్నా నిర్వహించారు. దీంతో సుమారు గంటపాటు రాకపోకలు స్తంభించగా, కిలోమీటర్ల మేర వాహనాలు నిలిచిపోయాయి.ఈ సందర్భంగా గ్రామస్తులు మాట్లాడుతూ.. ఎన్నికల సమయంలో ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం అప్పటి బీఆర్ఎస్ ప్రభుత్వంపై తీవ్ర విమర్శలు చేస్తూ, తాను గెలిచిన వంద రోజుల్లోనే నారాయణపూర్ గ్రామాన్ని ముంపు గ్రామంగా ప్రకటించి, అన్ని ఇళ్లకు నష్టపరిహారం అందించి ఆదుకుంటానని హామీ ఇచ్చారని గుర్తుచేశారు. అయితే ప్రస్తుతం కొద్దిమంది ఇళ్లకే పరిహారం అందిస్తామని చెప్పడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు.ఎల్లంపల్లి ప్రాజెక్టు నుంచి నారాయణపూర్ రిజర్వాయర్‌లోకి నీటిని నింపి, అక్కడి నుంచి పంపింగ్ ద్వారా చొప్పదండి నియోజకవర్గంతో పాటు వేములవాడ మండలానికి సాగునీరు అందిస్తున్నారని తెలిపారు. రిజర్వాయర్ నిండిన ప్రతిసారీ కట్ట ప్రమాదకరంగా మారుతుండటంతో గ్రామస్తులు భయాందోళనల మధ్య జీవిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రిజర్వాయర్‌లో నీరు నిల్వ ఉన్నంతకాలం జాలువారుతూ గ్రామం మొత్తం బురదమయంగా మారుతోందని, దీంతో ఇళ్లలో ఉండలేకపోవడంతో పాటు వ్యవసాయ భూముల్లో పనులు చేసుకోలేకపోతున్నామని పేర్కొన్నారు.ఇటీవల రిజర్వాయర్ కట్ట ఎత్తును పెంచేందుకు రిజర్వాయర్ సమీపంలోని కొన్ని ఇళ్లను తొలగించి పరిహారం చెల్లించేందుకు అధికారులు ప్రయత్నిస్తున్నారని ఆరోపించారు. కొద్దిమంది ఇళ్లను మాత్రమే కాకుండా మొత్తం గ్రామాన్ని ముంపు గ్రామంగా గుర్తించి, అన్ని ఇళ్లకు నష్టపరిహారం చెల్లించాలని కోరుతూ కరీంనగర్ ప్రజావాణిలో జిల్లా కలెక్టర్‌కు వినతిపత్రం అందజేశామని తెలిపారు.కలెక్టర్ ఆదేశాల మేరకు ఆర్డీవో మహేశ్వర్, కరీంనగర్ రూరల్ ఏసీపీ విజయ్‌కుమార్ నారాయణపూర్‌లో ప్రజాభిప్రాయ సేకరణ నిర్వహించారని, ఈ సందర్భంగా మొత్తం గ్రామాన్ని ముంపు గ్రామంగా గుర్తించాలని కోరామని చెప్పారు. ఈ మేరకు కలెక్టర్‌కు నివేదిక అందిస్తామని అధికారులు హామీ ఇచ్చినప్పటికీ, ప్రస్తుతం మళ్లీ కొద్దిరోజులుగా అధికారులు రహస్యంగా ఇళ్లకు మార్కింగ్ చేస్తున్నారని ఆరోపించారు. అంతేకాకుండా కొన్ని ఇళ్లకు పరిహారం అందించేందుకు గ్రామసభ నిర్వహిస్తున్నట్లు గ్రామ పంచాయతీ కార్యాలయంలో నోటీసులు అంటించడం ఏమిటని ప్రశ్నించారు.అధికారులు వెంటనే స్పందించి మొత్తం నారాయణపూర్ గ్రామాన్ని ముంపు గ్రామంగా ప్రకటించి, గ్రామంలోని అన్ని ఇళ్లకు నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. సమస్యను పరిష్కరించకపోతే భవిష్యత్‌లో పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడతామని గ్రామస్తులు హెచ్చరించారు.

## బెల్లాల్ గ్రామపంచాయతీలో నిధుల దుర్వినియోగం

**ఆర్డీవోకు ఫిర్యాదు చేసిన వార్డు మెంబర్లు**



**బోధన్, జూలై 27 ( జనంసాక్షి ) :** బోధన్ మండలం బెల్లాల్ గ్రామపంచాయతీలో నిబంధనలకు విరుద్ధంగా గ్రామ సర్పంచ్, ఉప-సర్పంచ్ లు బోగస్ సంతకాలతో 15వ ఆర్థిక సంఘం నిధులను దుర్వినియోగం చేసినట్లు సోమవారం బోధన్ ఆర్డీవోకు విహెచ్పిఎస్ జాతీయ అధ్యక్షురాలు సుజాత సూర్యవంశీ ఆధ్వర్యంలో మాజీ సర్పంచ్ సంజీవ్, వార్డ్ మెంబర్లు లిఖితపూర్వకంగా ఫిర్యాదు చేశారు. గ్రామపంచాయతీ వార్డ్ మెంబర్లు హాజరు పట్టికలో సంతకాలు తీసుకొని వారు వెళ్లిపోయిన తర్వాత వారి సమక్షంలో సర్పంచ్ ఉప సర్పంచ్ ఇష్టారాజ్యంగా తీర్మానాలు రాసుకుంటున్నారని వారు స్పష్టం చేశారు. 2 ఫీట్లు సిమెంటు పైపులు మొత్తం 40 కొనుగోలు కొరకు 2 లక్షల 83 వేల రూపాయల బిల్లు పెట్టుకోవడం జరిగిందన్నారు. అలాగే 1 సబ్ మర్సిబుల్ బోరు మోటారు కొనుగోలు కొరకు లక్ష అయిదు వేల 458 రూపాయలు బిల్లు పెట్టడం జరిగిందన్నారు. ఈ రెండు పనుల కొరకు డబ్బులను నేరుగా కంపెనీ వారికి చెల్లించకుండా, ఈ డబ్బులు మొత్తం తన భార్య రమావత్ లలిత అకౌంటుకు డబ్బులను మళ్ళించుకోవడం ఎంతవరకు సమంజసమని వారు ప్రశ్నించారు. ఈ ఏడాది జనవరి నుండి జూలై నెల వరకు జరిగిన అవకతవకలపై విచారణ జరిపించి, మా గ్రామ పంచాయతీ నిధులు దుర్వినియోగం కాకుండ చూడాలని వారు కోరారు.

**ఇంకుడు గుంత పనులను ప్రారంభించిన**

**బోధన్ డివిజనల్ పంచాయతీ అధికారి నాగరాజు**

**బోధన్, జూలై 27 ( జనంసాక్షి ) :** బోధన్ మండలం ఎరాజ్ పల్లి గ్రామంలో సోమవారం ఇంకుడు గుంత పనులను బోధన్ డివిజనల్ పంచాయతీ అధికారి నాగరాజు సర్పంచ్ దేవదాస్ తో కలిసి ప్రారంభించారు. గ్రామాన్ని సందర్శించిన బోధన్ డివిజనల్ పంచాయతీ అధికారి నాగరాజు మొదట మ్యాజిక్ సోక్ పిట్ ( ఇంకుడు గుంతలు ), బోరు వెల్ రీఛార్జ్ పీట్స్, రైతుల పొలాలలో ఫారం పాండ్ నిర్మాణంల ప్రయోజనాలపై అవగాహన కల్పించారు. అనంతరం సర్పంచ్ దేవిదాస్ గౌడ్, ఉప సర్పంచ్ ల ఇంటి వద్ద మ్యాజిక్ సోక్ (ఇంకుడు గుంత )పిట్ నిర్మాణం కోసం పనులు చేపడుతూ భూమి పూజ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ కార్యదర్శి బి సతీష్, గ్రామస్తులు ఉన్నారు.




## రుద్రంగి బస్టాండ్‌లో మరుగుదొడ్ల లేమి ? ప్రయాణికుల అవస్థలు

**నిధులు మంజూరైనా పనులు మొదలుకాని వైనం**

**రుద్రంగి, జూలై 27 (జనం సాక్షి)**
రాజన్న సిరిసిల్ల జిల్లా రుద్రంగి బస్టాండ్‌లో కనీస సౌకర్యాలు లేక ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.ముఖ్యంగా మహిళలు, వృద్ధులు, చిన్నపిల్లలతో ప్రయాణించేవారు మరుగుదొడ్ల సౌకర్యం లేక నానా అవస్థలు పడుతున్నారు. స్థానికుల కథనం ప్రకారం,గత ఏడాది కేంద్ర మంత్రి, కరీంనగర్ ఎంపీ బండి సంజయ్ కుమార్ తన ఎంపీ నిధుల నుండి బస్టాండ్‌లో టాయిలెట్స్,మంచినీటి సౌకర్యం కల్పిస్తామని హామీ ఇచ్చారు.నిధులు కూడా మంజూరయ్యాయని అధికారులు చెబుతున్నారు. అయితే ఏడాది గడుస్తున్నా ఇప్పటివరకు నిర్మాణ పనులు మాత్రం ప్రారంభం కాలేదు. స్థానిక బిజెపి నాయకుల స్పందన ఈ విషయంపై స్థానిక బిజెపి నాయకులు స్పందించారు.కేంద్ర మంత్రి బండి సంజయ్ చొరవతో నిధులు మంజూరయ్యాయని, అధికారుల జాప్యం వల్లే పనులు ఆలస్యమవుతున్నాయని వారు తెలిపారు.ప్రయాణికులకు ఎలాంటి ఇబ్బంది కలగకూడదనే ఉద్దేశంతో మంత్రి నిధులు మంజూరు చేశారు.వెంటనే ఆర్టీసీ అధికారులతో మాట్లాడి వారం రోజుల్లో పనులు ప్రారంభించేలా కృషి చూస్తాం అని అన్నారు.ప్రయాణికుల ఆవేదన రోజుకు వందల మంది ఈ బస్టాండ్‌కు వస్తుంటారు.ఒక్క టాయిలెట్ కూడా లేకపోవడంతో మహిళలు చాలా ఇబ్బంది పడుతున్నారు. ఇప్పటికైనా అధికారులు,ప్రజాప్రతినిధులు చొరవ తీసుకొని టాయిలెట్లకు అనువైన స్థలం కేటాయించి మరుగుదొడ్ల నిర్మాణం త్వరగా పూర్తి చేయాలని ప్రయాణికులు, స్థానికులు కోరుతున్నారు.

## గ్రీవెన్స్ డేలో ఫిర్యాదులు స్వీకరించిన పోలీస్ కమిషనర్ అంబర్ కిశోర్ ఝా..

**గోదావరిఖని, జనంసాక్షి :**
రామగుండం పోలీస్ కమిషనరేట్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన గ్రీవెన్స్ డే కార్యక్రమంలో పోలీస్ కమిషనర్ అంబర్ కిశోర్ ఝా ప్రజల నుంచి ఫిర్యాదులను స్వీకరించారు.ఈ సందర్భంగా ప్రతి ఫిర్యాదుదారుతో పోలీస్ కమిషనర్ స్వయంగా మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అందిన ఫిర్యాదులను చట్టబద్ధంగా,పారదర్శకంగా పరిష్కరించాలని సంబంధిత అధికారులకు పలు సూచనలు,ఆదేశాలు జారీ చేశారు.ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధిలోని పెద్దపల్లి, మంచిర్యాల జిల్లాల వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ఫిర్యాదుదారుల నుంచి వినతిపత్రాలను స్వీకరించారు. అనంతరం సంబంధిత పోలీస్ స్టేషన్ల ఎస్ఐలు,సీఐలతో ఫోన్‌లో మాట్లాడి ఫిర్యాదుల ప్రస్తుత స్థితిగతులను తెలుసుకుని,వాటి సత్వర పరిష్కారానికి అవసరమైన సూచనలు చేశారు.
ప్రజలు ఎలాంటి భయం లేకుండా, మధ్యవర్తుల ప్రమేయం లేదా పైరవీలు లేకుండా నేరుగా పోలీసు సేవలను వినియోగించుకోవాలని,వారి సమస్యలను చట్టబద్ధంగా పరిష్కరించేందుకు పోలీసు శాఖ కట్టుబడి ఉందని పోలీస్ కమిషనర్ తెలిపారు. ప్రజలకు మరింత చేరువై, శాంతిభద్రతలను పరిరక్షిస్తూ, పారదర్శకమైన సేవలను అందించడమే రామగుండం పోలీస్ కమిషనరేట్ లక్ష్యమని పేర్కొన్నారు.ప్రజా సమస్యలకు సంబంధించిన ఫిర్యాదులను నేరుగా స్వీకరించి,వాటి పరిష్కారానికి తక్షణ చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు.ఈ కార్యక్రమంలో అదనపు డీసీపీ (పరిపాలన) కె. శ్రీనివాస్ పాల్గొన్నారు.



# ప్రతి ఇంటికీ స్వచ్ఛమైన తాగునీరు అందించడమే లక్ష్యం

## 19వ డివిజన్ రేకుర్తిలో రూ.15వ ఆర్థిక సంఘం నిధులతో మంచినీటి పైపులైన్ పనులకు శంకుస్థాపన

## మేయర్ కొలగాని శ్రీనివాస్



**కరీంనగర్ బ్యూరో, జూలై 27 (జనంసాక్షి) :** కరీంనగర్ ప్రజలకు మెరుగైన తాగునీటి సౌకర్యాలను కల్పించే దిశగా నగరపాలక సంస్థ మరో కీలక అడుగు వేసింది. నగరపాలక సంస్థ 19వ డివిజన్ రేకుర్తి ప్రాంతంలో 15వ ఆర్థిక సంఘం నిధులతో చేపట్టనున్న మంచినీటి పైపులైన్ పనులకు కరీంనగర్ శాసనసభ్యులు గంగుల కమలాకర్ తో కలిసి నగర మేయర్ కొలగాని శ్రీనివాస్ శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మేయర్ కొలగాని శ్రీనివాస్ మాట్లాడుతూ, వేగంగా విస్తరిస్తున్న నగర అవసరాలకు అనుగుణంగా తాగునీటి సరఫరా వ్యవస్థను మరింత బలోపేతం చేస్తున్నామని తెలిపారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా నాణ్యమైన తాగునీటిని ప్రతి ఇంటికి అందించేందుకు నగరపాలక సంస్థ పలు అభివృద్ధి కార్య క్రమాలు అమలు చేస్తున్నామని చెప్పారు. ప్రజల అవసరాలను దృష్టిలో ఉంచుకుని ప్రతి డివిజన్‌లో మౌలిక వసతుల అభివృద్ధికి ప్రాధాన్యత ఇస్తున్నామని, రోడ్లు, డ్రైనేజీలు, తాగునీటి పైపులైన్లు, వీధి దీపాలు వంటి మౌలిక సదుపాయాల కల్పనలో ఎలాంటి రాజీ ఉండదని స్పష్టం చేశారు. అభివృద్ధి పనులను నాణ్యతా ప్రమాణాలతో, నిర్ణీత గడువులోపు పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ వై. సునీల్ రావు, స్థానిక కార్పొరేటర్ సుదగోని మాధవి కృష్ణ , కార్పొరేటర్లు పర్వతం మల్లేశం, గుగ్గిళ్ల జయశ్రీ , మున్సిపల్ అధికారులు, ప్రజాప్రతి నిధులు, స్థానిక నాయకులు, డివిజన్ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# 56వ వార్షిక భద్రత పక్షోత్సవమే2025..

## - అత్యంత వైభవోపేతంగా బహుమతులు ప్రధానం..



**గోదావరిఖని, జనంసాక్షి :**శ్రీమయి కన్వెన్షన్ హాల్‌లో 56వ వార్షిక భద్రతా పక్షోత్సవం?2025 బహుమతి ప్రదానోత్సవ కార్యక్రమం ఘనంగా ప్రారంభం. గోదావరిఖని ఎఫ్‌సీఐ రోడ్డులోని శ్రీమయి కన్వెన్షన్ హాల్‌లో సోమవారం నిర్వహించిన 56వ వార్షిక భద్రతా పక్షోత్సవం?2025 బహుమతి ప్రదానోత్సవ కార్యక్రమం అత్యంత వైభవంగా ప్రారంభ మైంది. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన డైరెక్టర్ జనరల్ ఆఫ్ మైన్స్ సేఫ్టీ (డీజీఎంఎస్) ఉజ్జ్వల్ తాహ్, సభాధ్యక్షులైన సింగరేణి డైరెక్టర్ (ఆపరేషన్స్) ఎల్.వి. సూర్యనారాయణ జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని లాంఛనంగా ప్రారంభించారు. అనంతరం భద్రతా పతాకాన్ని ఆవిష్కరించి, ఏర్పాటు చేసిన భద్రతా ప్రదర్శన స్టాళ్లను సందర్శించి పరిశీలించారు. ఈ కార్యక్రమంలో డీవై డిజి. టి..ఆర్. కన్నన్,, డైరెక్టర్ (ప్లానింగ్ అండ్ ప్రాజెక్ట్స్) కె. వెంకటేశ్వర్లు, డైరెక్టర్ (ఎలక్ట్రికల్ ఉ మెకానికల్) ఎం. తిరుమలరావు, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ (కోల్ మూవ్‌మెంట్) బి. వెంకన్న, ఐఆర్‌టీఎస్, డీజీఎంఎస్ (మైనింగ్) రీజియన్?2 డైరెక్టర్ డా. సగేష్ కుమార్ ఎం.ఆర్., డీజీఎంఎస్ (మైనింగ్) ఎస్సీజెడ్ డైరెక్టర్ అశోక్ కుమార్, డీజీఎంఎస్ (మైనింగ్) రీజియన్?1 డైరెక్టర్ డా. ఐ. సత్యనారాయణ, డీజీఎంఎస్ (ఎలక్ట్రికల్) డైరెక్టర్ రాజ్ కుమార్, డీజీఎంఎస్ (ఎలక్ట్రికల్) డైరెక్టర్ కె. మహేశ్వర రెడ్డి, డీజీఎంఎస్ (మెకానికల్) డైరెక్టర్ పంకజ్ కుమార్ జైన్, ఎస్‌సీడబ్ల్యూఐ అధ్యక్షుడు వి. సీతా రామయ్య, ఎస్‌సీఎంఎల్ యూ ప్రధాన కార్యదర్శి బి. జనక్ ప్రసాద్, ఎస్‌సీడబ్ల్యూయూ ప్రధాన కార్యదర్శి కె. రాజ్‌కుమార్, సీఎంఓఏఐ అధ్యక్షుడు టి. లక్ష్మీపతి గౌడ్, కార్పొరేట్ జనరల్ మేనేజర్ (సేఫ్టీ) కె. సాయిబాబు, రామగుండం ఏరియా–1 జనరల్ మేనేజర్ డి. లలిత్ కుమార్ తదితరులు వేదికను అలంకరించారు. కార్యక్రమంలో, డీజీఎంఎస్ గీతం, సింగరేణి గీతం అనంతరం సేఫ్టీ ప్రతిజ్ఞ చేయించారు. విధి నిర్వహణలో ప్రాణాలు కోల్పోయిన బొగ్గు గని కార్మికులకు నివాళులర్పిస్తూ రెండు నిమిషాల మౌనం పాటించారు.అనంతరం రామగుండం ఏరియా?1 జనరల్ మేనేజర్ డి. లలిత్ కుమార్ స్వాగతోపన్యాసం చేయగా, కార్పొరేట్ జనరల్ మేనేజర్ (సేఫ్టీ) కె. సాయిబాబు వార్షిక భద్రతా నివేదికను సమర్పించారు. ఈ సందర్భంగా భద్రతా సావనీర్‌ను ఆవిష్కరించారు. తదుపరి ప్రముఖులు భద్రత ప్రాధాన్యతపై ప్రసంగిం చగా, ముఖ్య అతిథి ఉజ్జ్వల్ తాహ్ గనుల్లో భద్రతా ప్రమాణాలను మరింత పటిష్ఠంగా అమలు చేయాలని సూచించారు. సభాధ్యక్షు లైన ఎల్‌.వి. సూర్యనారాయణ సింగరేణిలో భద్రతకు అత్యున్నత ప్రాధాన్యతనిస్తూ ప్రమాద రహిత ఉత్పత్తే లక్ష్యమని పేర్కొన్నారు. ఈ సందర్భంగా భద్రతా పక్షోత్సవంలో విశేష ప్రతిభ కనబరిచిన గనులు, విభాగాలు, అధికారులు, ఉద్యోగులకు బహుమతులు ప్రదానం చేశారు. అనంతరం సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం డి.జీ ఉజ్జ్వల్ థాని అందరూ కలిసి ఘనంగా సన్మానించడం జరిగినది. కార్యక్రమం ముగింపులో డీజీఎం (పర్సనల్) కార్పొరేట్ ఎం. సత్యనారాయణ కృతజ్ఞతలు తెలిపారు. జాతీయ గీతాలాపనతో కార్యక్రమం ముగిసినది.




## బిజెపి నుంచి ఎమ్మెల్యే సమక్షంలో కాంగ్రెపార్టీలో చేరిక

**మల్యాల జూలై 27 (జనం సాక్షి)**

పోతారం మాజీ ఎంపిటిసి బిజెపి నాయకుడు కొల్లూరి గంగాధర్ సోమవారం 300 మంది కార్యకర్తలతో కలిసి గంగాధర మండల కేంద్రంలోని ప్రజా కార్యాలయంలో ఎమ్మెల్యే మేడిపెల్లి సత్యం సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు.పార్టీలో చేరిన వారికి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం కాంగ్రెస్ కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు. గంగాధర్ మాట్లాడుతూ నియోజకవర్గంలో ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలకు ఆకర్షితులై తాము కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నట్లు తెలిపాడు. ఎమ్మెల్యే సత్యం మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రజా ప్రభుత్వ పాలన,నియోజకవర్గ అభివృద్ధి పనులను చూసి స్వచ్ఛందంగా తరలివస్తున్న ప్రతి ఒక్కరికీ పార్టీలో తగిన గుర్తింపు,గౌరవం ఉంటాయని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బత్తిని శ్రీనివాస్ గౌడ్,జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి నక్క అనిల్ నూకపల్లి రాంపూర్ గుడిపేట మనాల సర్వాపూర్ సర్పంచులు,మిట్టీ శ్రీను,బద్దం తిరుపతి రెడ్డి,అంజిరెడ్డి,జంగిలి హన్మంత్, పాపారావు ,సీనియర్ నాయకులు దొంగ ఆనందరెడ్డి,మ్యాక లక్ష్మణ్, ఉపసర్పంచ్ కటకం వినయ్,వెల్మ కృష్ణారెడ్డి,శనిగరపు తిరుపతి,నేరెళ్ల సతీష్ రెడ్డి,బండి రవి,బివి రమణ, నర్సింహా రెడ్డి,కంటే అరుణ్ పలువురు కార్యకర్తలు పాల్గొన్నారు.



## పెగడాపల్లిలో సీసీ డ్రైనేజీ పనులను ప్రారంభించిన సర్పంచ్ మద్ది రచన సుదర్శన్

**బోధన్, జూలై 27 ( జనంసాక్షి ) :**

బోధన్ మండలం పెగడాపల్లి గ్రామంలో సోమవారం 15వ ఆర్థిక సంఘం నిధులు రెండు లక్షల రూపాయలతో గ్రామంలో సీసీ డ్రైనేజీ పనులను సర్పంచ్ మద్దిరచన సుదర్శన్ చేతుల మీదుగా ప్రారంభించారు. బోధన్ ఎమ్మెల్యే ప్రభుత్వ సలహాదారు సుదర్శన్ రెడ్డి ఆదేశాలతో గ్రామంలోని పోచమ్మ మందిరం వద్ద సిసి డ్రైనేజీ పనులను ప్రారంభించడం జరిగిందని సర్పంచ్ మద్ది రచన సుదర్శన్ వివరించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ మద్ది రచన సుదర్శన్, ఉప సర్పంచ్ మహమ్మద్ షబ్బీర్, వార్డు సభ్యులు మోహన్, అయిటి భారతి, గణేష్ చారి, గాండ్ల సవిత, సాయిలు గౌంటి, మాజీ సర్పంచ్ శంకర్, పోతరెడ్డి, మంద నాగరాజు, మల్లారెడ్డి, లింగారెడ్డి, నాగభూషణం రెడ్డి, కృష్ణారెడ్డి, అబ్బయ్య, ఒడ్డెన్న, గణేశ్ గౌడ్, సైదాగౌడ్ తదితరులు పాల్గొన్నారు.



## లక్ష్మీ నరసింహ స్వామి దేవస్థానాన్ని సందర్శించిన శ్రీశ్రీశ్రీ మాధవనంద స్వామి

**ఎడపల్లి, జూలై 27 ( జనంసాక్షి ) :**

దక్షిణ భారతదేశంలోనే ప్రసిద్ధిగాంచిన ఎడపల్లి మండలం జానకంపేట లక్ష్మీనరసింహస్వామి దేవస్థానాన్ని తొగుట సరస్వతి పీఠాధిపతి శ్రీశ్రీశ్రీ మాధవ నంద స్వామి సందర్శించారు. ఆలయ ప్రాంగణంలో గల పుష్కరిని నందు పూజా కార్యక్రమం నిర్వహించుకుని దేవాలయంనకు వచ్చి స్వామివారి దర్శించుకుని దేవాలయ ప్రాంగణం నందు నూతనంగా గిరి ప్రదక్షణ నిమిత్తం ప్రదేశాన్ని పరిశీలించి తగు సూచనలు సలహాలు ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆలయ కార్య నిర్వహణ అధికారి గింజుపల్లి వేణు, జానకంపేట గ్రామ ప్రజలు, అర్చకులు, సిబ్బంది పాల్గొన్నారు.

# బోరు బావుల రీఛార్జ్ కు సర్పంచ్ మల్లు గారి పద్మ చేతుల మీదుగా భూమి పూజ..



**గంభీరావుపేట జూలై 27 (జనంసాక్షి);**

ప్రభుత్వం చేపట్టిన జలసరి పనులు కమ్యూనిటీ బోర్ ఇంచార్జ్ ఫారం పండు ప్రతి ఇంటికి గుంతలు నిర్మించుకునే విధంగా ఉండాలనిగంభీరావుపేట మండల కేంద్రంలోని గ్రామపంచాయతీ సర్పంచ్ మల్లు గారి పద్మ చేతుల మీదుగా సోమవారం రోజు భూమి పూజ నిర్వహించారు వారు మాట్లాడుతూభూగర్భ జలాల మట్టం రోజురోజుకూ తగ్గిపోతున్న నేపథ్యంలో బోరు బావుల రీఛార్జ్ మరియు ఇంకుడు గుంతలు ఎంతో కీలకమైనవి. వర్షపు నీటిని వృథా కాకుండా భూమిలోకి ఇంకేలా చేయడం ద్వారా భూగర్భ జలాలు పెరుగుతాయి.వర్షపు నీటిని భూమిలోకి పంపి భూగర్భ జలాలను పెంచుతాయి.బోరు బావుల్లో నీటి మట్టం పెరిగి, నీరు ఎక్కువ కాలం అందుబాటులో ఉంటుంది,ఎండాకాలంలో నీటి కొరతను తగ్గించడంలో సహాయపడతాయి.వర్షపు నీరు వృథా కాకుండా సద్వినియోగం అవుతుంది,వ్యవసాయం, తాగునీటి అవసరాలకు దీర్ఘకాలికంగా ప్రయోజనం చేకూరుతుంది. పర్యావరణ పరిరక్షణకు, భవిష్యత్ తరాలకు నీటి సంరక్షణకు దోహదపడతాయి.సందేశం: "ప్రతి ఇంటి వద్ద ఒక ఇంకుడు గుంత ? ప్రతి బోరు బావికి రీఛార్జ్ ఏర్పాటు చేస్తే, నీటి సమస్యకు శాశ్వత పరిష్కారం సాధ్యమవుతుంది. వర్షపు ప్రతి నీటి బొట్టును భూమిలోకి పంపి జల సంపదను కాపాడుకుందాం."అని తెలిపారు ఈ కార్యక్రమంలో ఎంపీడీవో రాజేందర్, మహిళా సభ్యురాలు, ఉప సర్పంచ్ వార్డ్ మెంబర్లు ఫీల్డ్ అసిస్టెంట్ ఎర్రోళ్ల శంకర్ ఉన్నారు.

### మరణించిన భీంగల్ మున్సిపల్ ఔట్ సోర్సింగ్
# ఉద్యోగి కుటుంబానికి చేయూత



భీంగల్ టౌన్,జూలై 27(జనం సాక్షి)మరణించిన భీంగల్ మున్సిపల్ ఔట్ సోర్సింగ్ ఉద్యోగి కుటుంబానికి చేయూత మున్సిపాలిటీ, యూనియన్ సిబ్బంది కలిపి 15,000 వేల రూపాయలు ఆర్థిక సహాయం.భీంగల్ మున్సిపాలిటీ ఔట్సోర్సింగ్ విధానంలో ఎలక్ట్రీషియన్గా పనిచేస్తున్న కోట నర్సయ్య అనారోగ్యంతో మృతి చెందడంతో మాజీ మున్సిపల్ చైర్పర్సన్ కన్నె సురేందర్,మున్సిపల్ చైర్పర్సన్ బోదిరే నాగమణి స్వామి,మున్సిపల్ వైస్ చైర్పర్సన్ జెజె నర్సయ్య,మున్సిపల్ కమిషనర్ డి.గజానంద్,కౌన్సిలర్లు,మున్సిపల్ యూనియన్ నాయకులు కోట నర్సయ్య కుటుంబాన్ని పరామర్శించి, సంతాపం తెలిపారు.అంత్యక్రియల నిర్వహణ కోసం మున్సిపాలిటీ తరపున 10,000 వేల రూపాయలు, యూనియన్ తరపున 5,000 వేల రూపాయలు ఆర్థిక సహాయాన్ని అందజేశారు.ఈ సందర్భంగా మున్సిపల్ యూనియన్ అధ్యక్షుడు సున్నపు ఓంకార్ మాట్లాడుతూ,కోట నర్సయ్య కుటుంబాన్ని ప్రభుత్వం అన్ని విధాలుగా ఆదుకోవాలని,కుటుంబంలో ఒకరికి ఉద్యోగం కల్పించాలని కోరుతూ,నర్సయ్య కుటుంబానికి యూనియన్ అండగా ఉంటుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్పర్సన్ కన్నె సురేందర్,మున్సిపల్ చైర్పర్సన్ బోదిరే నాగమణి స్వామి,మున్సిపల్ వైస్ చైర్మన్ జెజె నర్సయ్య,మున్సిపల్ కమిషనర్ డి.గజానంద్,కౌన్సిలర్లు అనంతరావు,ఆరేపల్లి నాగేంద్ర,తోట సతీష్,అంజుమ్ అలీ,సందీప్,బోదిరే నర్సయ్య,యూనియన్ సభ్యులు పల్లికొండ శ్రీధర్,పతాని నవీన్,బచ్చల విశ్వనాథ్,జంబుక రాజారాం,మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

## 2026 చివరి నాటికి టిబి నిర్మూలన లక్ష్య సాధనకు సమష్టిగా కృషి చేయాలి




కామారెడ్డి జిల్లా ప్రతినిధిజూలై 27 (జనం సాక్షి)

కామారెడ్డి జిల్లాను 2026 చివరి నాటికి టిబి (క్షయ) రహిత జిల్లాగా తీర్చిదిద్దేందుకు అన్ని ప్రభుత్వ శాఖలు, వైద్య సిబ్బంది, ప్రైవేట్ ఆసుపత్రులు, స్వచ్ఛంద సంస్థలు సమన్వయంతో పనిచేయాలని జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ పిలుపునిచ్చారు. జిల్లాలో టిబి నిర్మూలన కార్యాచరణ ప్రణాళిక (రోడ్‌మ్యాప్) అమలుపై నిర్వహించిన సమీక్ష సమావేశంలో ఆయన అధికారులకు పలు కీలక సూచనలు చేశారు.టిబి వ్యాధిపై ప్రజల్లో విస్తృత అవగాహన కల్పించడంతో పాటు, అనుమానితులకు సకాలంలో పరీక్షలు నిర్వహించి, నిర్ధారణ అయిన ప్రతి రోగికి నాణ్యమైన చికిత్స అందేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. వ్యాధి ప్రభావం అధికంగా ఉన్న ప్రాంతాలను గుర్తించి ప్రత్యేక కార్యాచరణ చేపట్టాలని, అధిక ప్రమాదంలో ఉన్న వర్గాలకు కఫం పరీక్షలు, ఎక్స్‌రే తదితర నిర్ధారణ సేవలను విస్తృతంగా అందించాలని సూచించారు.టిబి రోగులతో సన్నిహితంగా ఉన్న కుటుంబ సభ్యులు, ఇతర పరిచయ వ్యక్తులకు కాంటాక్ట్ ట్రేసింగ్ నిర్వహించి, అవసరమైన వారికి టిబి నివారణ చికిత్స (టీ.పీ.టీ.) అందించాలని పేర్కొన్నారు. అలాగే హెచ్ఐవీ, మధుమేహం వంటి వ్యాధులతో బాధపడుతున్న వారికి తప్పనిసరిగా టిబి స్క్రీనింగ్ నిర్వహించాలని సూచించారు. చికిత్స ప్రారంభించిన ప్రతి టిబి రోగి పూర్తిస్థాయిలో మందులు తీసుకునేలా నిరంతర పర్యవేక్షణ చేపట్టాలని, చికిత్సను మధ్యలో నిలిపివేయకుండా చూడడం ద్వారా వ్యాధి పూర్తిగా నయమయ్యేలా వైద్య సిబ్బంది ప్రత్యేక శ్రద్ధ వహించాలని కలెక్టర్ తెలిపారు. పౌష్టికాహార సహాయం కోసం ప్రభుత్వం అందించే డైరెక్ట్ బెనిఫిట్ ట్రాన్స్‌ఫర్ (డీబీటీ) నిధులు అర్హులైన రోగుల బ్యాంకు ఖాతాల్లో సకాలంలో జమయ్యేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. టిబి నిర్మూలనలో ప్రభుత్వ, ప్రైవేట్ ఆసుపత్రులు, ప్రైవేట్ వైద్యుల భాగస్వామ్యం కీలకమని పేర్కొంటూ, ప్రతి టిబి కేసును తప్పనిసరిగా నమోదు చేసి సమగ్ర వైద్య సేవలు అందించాలని సూచించారు.జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో ప్రతి నెలా మెడికల్ ఆఫీసర్లు, సూపర్‌వైజరీ సిబ్బంది, టిబి నియంత్రణ సిబ్బందితో సమీక్ష సమావేశాలు నిర్వహించి లక్ష్యాల సాధనను వేగవంతం చేస్తామని కలెక్టర్ తెలిపారు.

అలాగే టిబి రోగులకు అవసరమైన పోషకాహార సహాయం అందించేందుకు ప్రతి జిల్లా అధికారి, ప్రభుత్వ ఉద్యోగులు, స్వచ్ఛంద సేవా సంస్థలు, రైస్ మిల్లర్స్ అసోసియేషన్, ఐఎంఏ సభ్యులు తదితరులు దత్తత ప్రాతిపదికన ఫుడ్ బాస్కెట్లు అందించే కార్యక్రమంలో భాగస్వాములు కావాలని జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ విజ్ఞప్తి చేశారు. సమాజంలోని అన్ని వర్గాలు కలిసికట్టుగా పనిచేస్తే టిబి నిర్మూలన లక్ష్యాన్ని విజయవంతంగా సాధించవచ్చని ఆయన పేర్కొన్నారు.

## అంగడిబజార్ భూమి సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలి

### ఆర్డీవోకు గ్రామ పాలకవర్గం, వీడీసీ సభ్యుల వినతి



సిరికొండ, జూలై 27 (జనం సాక్షి): సిరికొండ గ్రామంలోని అంగడి బజార్ భూమి సమస్యను త్వరితగతిన పరిష్కరించి గ్రామ ప్రజలకు న్యాయం చేయాలని కోరుతూ సోమవారం సిరికొండ గ్రామ పాలకవర్గం, గ్రామ అభివృద్ధి కమిటీ (వీడీసీ) సభ్యులు ఆర్డీవోను కలిసి వినతిపత్రం సమర్పించారు. గ్రామంలో చాలా కాలంగా కొనసాగుతున్న ఈ భూమి సమస్య కారణంగా ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, దీనిపై సంబంధిత అధికారులు ప్రత్యేక దృష్టి సారించి శాశ్వత పరిష్కారం చూపాలని వారు విజ్ఞప్తి చేశారు.ఈ సందర్భంగా గ్రామ ప్రతినిధులు మాట్లాడుతూ అంగడి బజార్ భూమికి సంబంధించిన వివాదం గ్రామాభివృద్ధికి ఆటంకంగా మారిందని తెలిపారు. ప్రజల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకొని రెవెన్యూ శాఖ అధికారులు క్షేత్రస్థాయిలో సమగ్ర పరిశీలన చేపట్టి, భూ రికార్డులను పరిశీలించి చట్టబద్ధంగా సమస్యను పరిష్కరించాలని కోరారు. భూమిపై నెలకొన్న సందిగ్ధత తొలగి గ్రామ ప్రజలకు ఉపయోగపడే విధంగా తగిన చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.వినతిపత్రాన్ని స్వీకరించిన ఆర్డీవో సమస్యకు సంబంధించిన పూర్తి వివరాలను తెలుసుకొని, సంబంధిత అధికారులతో చర్చించి నిబంధనల మేరకు తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చినట్లు గ్రామ ప్రతినిధులు తెలిపారు. సమస్య పరిష్కారానికి అవసరమైన అన్ని పరిపాలనా చర్యలు చేపట్టాలని కోరుతూ గ్రామస్థుల తరపున విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో సిరికొండ సర్పంచ్ మల్లెల సాయి చరణ్, వీడీసీ చైర్మన్ దెగం సాయిలు, వార్డు సభ్యులు కిషన్, శంకర్, రంజిత్, నరసయ్య, వీడీసీ వైస్ చైర్మన్ శివ, కోశాధికారి గణేష్, సభ్యులు ప్రవీణ్, రాజన్న, సతీష్, శోభన్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# ఎల్ఓసి పేదలకు కొండంత అండ



పెద్ద కొడప్గల్ జూలై 27 (జనంసాక్షి): అనారోగ్య బాధితులకు ఎల్ఓసి కొండంత అండగా నిలుస్తుందని కాంగ్రెస్ పార్టీ పెద్ద కొడప్గల్ మండల అధ్యక్షుడు శ్యామప్ప పటేల్ అన్నారు. సోమవారం మండలంలోని కాటేపల్లి గ్రామానికి చెందిన బోడ్డం విఠల్ కు ఎల్ఓసి చెక్కును అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... బోడ్డం విట్టవ్వ అనారోగ్యానికి గురైన విషయాన్ని జుక్కల్ శాసనసభ్యులు తోట లక్ష్మీకాంతారావు దృష్టికి తీసుకువెళ్ళగానే వెంటనే స్పందించి వైద్య ఖర్చుల నిమిత్తం 2 లక్షల 50 వేల రూపాయల (2,50,000) ఎల్ఓసి మంజూరు చేశారని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ అధ్యక్షుడు మహేందర్ రెడ్డి, గ్రామ అధ్యక్షుడు మొహిద్దీన్ పటేల్, సీనియర్ నాయకులు మల్లప్ప పటేల్, మొగులాగౌడ్, రాంచందర్, చాంద్ పాషా, శంకర్, సాయిలు, హన్మండ్లు, రామప్ప, కుమార్ ఉన్నారు.

## డెయిరీ టెక్నాలజీ కళాశాలను సందర్శించిన పీవీఎన్ఆర్టీవీయూ వైస్ ఛాన్సలర్



కామారెడ్డి జిల్లా ప్రతినిధిజూలై 27 (జనం సాక్షి) పీవీ నరసింహారావు తెలంగాణ పశు వైద్య విశ్వవిద్యాలయం పరిధిలోని కామారెడ్డి డెయిరీ టెక్నాలజీ కళాశాలను విశ్వవిద్యాలయ వైస్ ఛాన్సలర్ డాక్టర్ జ్ఞాన ప్రకాష్, రిజిస్ట్రార్ డాక్టర్ శరత్ చంద్ర సోమవారం సందర్శించారు. ఈ సందర్భంగా కళాశాలలోని వివిధ విభాగాలను పరిశీలించి, విద్యా బోధన, ప్రయోగశాలలు, మౌలిక వసతులు, అభివృద్ధి పనులను తనిఖీ చేశారు.కళాశాలలో కొనసాగుతున్న అభివృద్ధి కార్యక్రమాలపై అధికారులు, అధ్యాపకులతో సమీక్ష నిర్వహించిన వైస్ ఛాన్సలర్, విద్యార్థులకు ఉత్తమ ప్రమాణాల విద్య అందించేందుకు అవసరమైన అన్ని చర్యలు తీసుకుంటామని తెలిపారు. కళాశాల అభివృద్ధికి అవసరమైన మౌలిక సదుపాయాలు, విద్యా వనరుల కల్పనకు విశ్వవిద్యాలయం తరపున పూర్తి సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు.అనంతరం అధ్యాపకులతో సమావేశమైన డాక్టర్ జ్ఞాన ప్రకాష్, నూతన జాతీయ విద్యా విధానానికి అనుగుణంగా బోధనతో పాటు పరిశోధనలకు ప్రాధాన్యం ఇవ్వాలని సూచించారు.

## ఆగస్టు 15 లోపు "జలసిరి" పనులను పూర్తి చేయాలి



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి జూలై 27: జనం సాక్షి ఎల్ నినో ప్రభావంతో ఏర్పడే వర్షాభావ పరిస్థితులను అధిగమించేందుకు వీలుగా గ్రామగ్రామాన జలసిరి కార్యక్రమాలను విస్తృత స్థాయిలో చేపట్టాలని అదనపు కలెక్టర్ భుజంగరావు సూచించారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం ప్రధాన సమావేశ మందిరంలో సోమవారం ప్రజావాణి అనంతరం ఆయన అధికారులతో సమీక్ష జరిపారు. వర్షపు నీటిని ఒడిసిపట్టేలా వీబీజీ రామ్–జీ పథకం కింద విరివిగా ఇంకుడుగుంతలు, ఊట కుంటలు, పంట కుంటలు, బోరు బావుల రీఛార్జ్ నిర్మాణాలు చేపట్టి జాబ్ కార్డు కలిగిన కూలీలకు పెద్ద ఎత్తున ఉపాధి కల్పించాలని అన్నారు. ఆగస్టు 15వ తేదీ నాటికి అన్ని గ్రామాలలో ఈ పనులు పూర్తయ్యేలా ప్రణాళికాబద్ధంగా కృషి చేయాలన్నారు. గ్రామీణ నీటి సరఫరా, పంచాయతీరాజ్ ఇంజినీరింగ్ అధికారులు, ఎం.పీ.డీ.ఓలు, ఎం.పీ.ఓలు, ఏ.పీ.ఓలు, ఏ.ఈ.ఓ లు, వీ.ఓ లు, స్వయం సహాయక సంఘాల ప్రతినిధులు ఇలా అందరినీ భాగస్వామ్యం చేస్తూ నిర్దేశ గడువు లోపు జలసిరి కార్యక్రమాలు అమలయ్యేలా చొరవ చూపాలని అన్నారు. ప్రతి ఇంటికి ఒక ఇంకుడు గుంత తప్పనిసరిగా ఉండేలా చూడాలన్నారు. . అదేవిధంగా వీ.ఓ భవన నిర్మాణ పనులను కూడా నవంబర్ 15 లోపు పూర్తి చేయాలని సూచించారు. సమీక్షా సమావేశంలో ట్రైనీ కలెక్టర్ సురేష్, డీఆర్‌డీఓ గీత, నగర పాలక సంస్థ కమిషనర్ దిలీప్ కుమార్, జెడ్పీ సీ.ఈ.ఓ సాయాగౌడ్, డీ.ఆర్.డీ.ఓ సాయన్న సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

### మానవ జీవనానికి మొక్కలు ఆధారం
## పచ్చదనమే మన భవిష్యత్తు
### సత్యశోధక్ పాఠశాలలో వనమహోత్సవం



సిరికొండ జూలై 27(జనం సాక్షి ):మానవ జీవనానికి మొక్కలు ఆధారమని, పచ్చదనమే మన భవిష్యత్తుకు మూలమని పర్యావరణ పరిరక్షణకు తమ వంతు బాధ్యతగా మొక్కలను నాటి సంరక్షించాలని సత్యశోధక్ పాఠశాల ప్రిన్సిపాల్ ఆర్. నర్సయ్య అన్నారు. సత్యశోధక్ పాఠశాల నేషనల్ గ్రీన్ కార్ప్స్ (బీ+జ) ఎకో క్లబ్ ఆధ్వర్యంలో వనమహోత్సవ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ఆవరణలో ప్రిన్సిపాల్ ఆర్. నర్సయ్య ఉపాధ్యాయులు విద్యార్థులతో కలిసి వివిధ రకాల మొక్కలను నాటి పర్యావరణ పరిరక్షణకు తమ వంతు బాధ్యతను చాటిచెప్పారు. పక్షులు, జంతువులకు ఆవాసం కల్పించి జీవవైవిధ్యాన్ని కాపాడతాయని,ఆరోగ్యకరమైన సమాజానికి పచ్చదనం తప్పనిసరని అందుకే ప్రతి విద్యార్థి కనీసం ఒక మొక్కను నాటి, దానిని సంరక్షించడం ద్వారా భావితరాలకు స్వచ్ఛమైన, పచ్చని పర్యావరణాన్ని అందించగలుగుతామని,మొక్కలు నాటడమే కాకుండా వాటిని పెంచి సంరక్షించడం కూడా ప్రతి ఒక్కరి బాధ్యత" అని అన్నారు.కార్యక్రమంలో ఉపాధ్యాయులు విద్యార్థులకు మొక్కల ప్రాముఖ్యత, పర్యావరణ సమతుల్యతలో వాటి పాత్ర, వాతావరణ మార్పులను ఎదుర్కోవడంలో చెట్ల అవసరాన్ని వివరించారు. పర్యావరణ పరిరక్షణకు కట్టుబడి పనిచేయాలని విద్యార్థులకు పిలుపునిచ్చారు.

# సీపీఎస్ రద్దు, పాత పెన్షన్ పునరుద్ధరణ కోసం ఉద్యోగుల పోరుబాట

## కరీంనగర్ ఎమ్మెల్యే గంగుల కమలాకర్‌కు వినతిపత్రం - అసెంబ్లీలో గళం ఎత్తుతామని హామీ



కరీంనగర్ టౌన్, జూలై 27, ( జనం సాక్షి) కాంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీమ్ (సీపీఎస్)ను తక్షణమే రద్దు చేసి పాత పెన్షన్ విధానం (ఓపీఎస్)ను పునరుద్ధరించాలని డిమాండ్ చేస్తూ తెలంగాణ స్టేట్ కాంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీమ్ ఎంప్లాయీస్ యూనియన్ (టీఎస్‌సీపీఎస్ఈయూ) చేపట్టిన రాష్ట్రవ్యాప్త 'జన జాగరణ' కార్యక్రమం కొనసాగుతోంది. ఇందులో భాగంగా సంఘం ప్రతినిధులు కరీంనగర్ ఎమ్మెల్యే, మాజీ మంత్రి గంగుల కమలాకర్‌ను ఆయన క్యాంపు కార్యాలయంలో కలిసి వినతిపత్రం సమర్పించారు.

ఈ సందర్భంగా ఉద్యోగులు, ఉపాధ్యాయుల సమస్యలను విన్న గంగుల కమలాకర్ మాట్లాడుతూ, సీపీఎస్ ఉద్యోగుల సమస్యలను అసెంబ్లీలో ప్రస్తావించి వారి న్యాయమైన డిమాండ్ల సాధనకు ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకువస్తామని హామీ ఇచ్చారు. ఉద్యోగుల పక్షాన బీఆర్ఎస్ నిలుస్తుందని స్పష్టం చేశారు.టీఎస్‌సీపీఎస్ఈయూ రాష్ట్ర అధ్యక్షులు స్థిత ప్రజ్ఞ మాట్లాడుతూ, జూలై 11 నుంచి చేపట్టిన జన జాగరణ కార్యక్రమంలో భాగంగా రాష్ట్రంలోని 33 జిల్లాల్లో పర్యటిస్తూ 119 మంది ఎమ్మెల్యేలను కలుస్తున్నట్లు తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న సుమారు 2.60 లక్షల మంది సీపీఎస్ ఉద్యోగులు, ఉపాధ్యాయుల ప్రధాన డిమాండ్ పాత పెన్షన్ విధానం పునరుద్ధరణేనని పేర్కొన్నారు.ఎన్నికల సమయంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు ఓపీఎస్ అమలు చేయాలని డిమాండ్ చేసిన ఆయన, ప్రస్తుతం రిటైర్డ్ అయిన సీపీఎస్ ఉద్యోగులకు నెలకు కేవలం రూ.3,000 నుంచి రూ.4,000 వరకు మాత్రమే పెన్షన్ అందుతుండటంతో కుటుంబ పోషణ కూడా భారంగా మారిందని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం వెంటనే స్పందించి సీపీఎస్‌ను రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని కోరారు. కార్యక్రమంలో సంఘం ప్రతినిధులు, ఉద్యోగ సంఘాల నాయకులు పాల్గొన్నారు.



# మండలంలో విత్తన మేళ కార్యక్రమం



మల్యాల జూలై 27 (జనంసాక్షి) విత్తన మేళ జూలై 27 వ తేదీ నుంచి 29 వ తేదీ వరకు నిర్వహిస్తున్నట్లు మండల కేంద్రంలోని రైతు వేదికలో సోమవారం వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశంలో ఏవో చంద్ర దీపక్ తెలిపారు. ఎలినినో ప్రభావము వల్ల వర్షాలు తక్కువ కురుస్తున్నందున శ్రీరామ సాగర్,ఎల్లంపల్లి ప్రాజెక్టు లలో నీరు లభ్యత తక్కువ ఉన్నందున వ్యవసాయ అవసరాలకు నీరు వచ్చే అవకాశం తక్కువగా ఉందని తెలిపారు.వరి పంట సాగు చేసే రైతులు వరి పంట తగ్గించి ప్రత్యామ్నాయ పంటలు అయిన ఆరుతడి పంటలు పండించాలని కోరారు.తెలంగాణ జల సిరి కార్యక్రమం కింద ఉపాధి హామీ పథకం ద్వారా పంట కుంటలు ప్రతి రైతు ఏర్పాటు చేసుకోవాలని తెలిపారు.కార్యక్రమంలో సర్పంచి బొట్ల జయ, విత్తన డీలర్లు, ఏఈఓలు శ్రీలేఖ,వరుణ్, శ్రీనివాస్ మరియు అభ్యుదయ రైతులు పాల్గొన్నారు.

# కలలు కనండి.. అట్టి కలలను సాకారం చేసుకోండి..

## పేపర్ బాయ్ నుండి ప్రెసిడెంట్ స్థాయికి ఎదిగిన అబ్దుల్ కలాం..



**రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రతినిధి జులై 27 (జనంసాక్షి) :**కలలు కనండి.. అట్టి కలలను సాకారం చేసుకోవాలని భారత యువతను తట్టిలేపిన మహా పురుషుడు,మాజీ రాష్ట్రపతి భారతరత్న డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం 11వ వర్ధంతి సందర్భంగా వేములవాడ మున్సిపల్ పరిధిలోని న్యూ అర్బన్ కాలనీలో గల ప్రాథమిక పాఠశాలలో సోమవారం అబ్దుల్ కలాం జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయుడు విక్కుర్తి లక్ష్మీనారాయణ మాట్లాడుతూ ప్రపంచం గర్వించదగిన గొప్ప శాస్త్రవేత్త,భారత రక్షణ రంగాన్ని ప్రపంచ స్థాయికి చేర్చేందుకు విశేష కృషి చేసిన మహనీయుడు అబ్దుల్ కలాం అన్నారు.భారతదేశ 11వ రాష్ట్రపతిగా,మిస్సైల్ మ్యాన్ గా డాక్టర్ అబ్దుల్ కలాం ప్రసిద్ధుడన్నారు.కడు పేదరికంలో పెరిగిన కలాం చిన్నతనంలో కుటుంబానికి సాయంగా వార్తాపత్రికలు అమ్మారని, మద్రాస్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ నుండి ఏరోనాటికల్ ఇంజనీరింగ్ పూర్తి చేశారని, 1958 లో డిఆర్డీఓ లో శాస్త్రవేత్తగా చేరారని,1969లో ఇస్రోకు మారి భారతదేశపు తొలి స్వదేశీ ఉపగ్రహ ప్రయోగ వాహనం ఎస్.ఎల్.వి- 3 ప్రాజెక్ట్ డైరెక్టర్ గా పని చేశారన్నారు. దేశ క్షిపణి వ్యవస్థల అభివృద్ధిలో కీలక పాత్ర పోషించి మిస్సైల్ మ్యాన్ ఆఫ్ ఇండియా గా గుర్తింపు పొందారని,1998లోని పోఖ్రాన్ -2 అణు పరీక్షల్లో ప్రధాన పాత్ర వహించి భారత్ ను అణుశక్తి దేశంగా నిలిపారని,2002 నుండి 2007 వరకు భారతదేశ 11వ రాష్ట్రపతిగా పనిచేశారన్నారు.భారత ప్రభుత్వం నుంచి 1981లో పద్మభూషణ్,1990లో పద్మ విభూషణ్,1997లో దేశ అత్యున్నత పౌర పురస్కారం భారతరత్న అందుకున్నారన్నారు. వింగ్స్ ఆఫ్ ఫైర్, ఇగ్నైటెడ్ మైండ్స్ వంటి స్ఫూర్తిదాయక పుస్తకాలు రాశారని, విద్యార్థులకు పాఠాలు చెబుతుండగా గుండెపోటు రావడంతో జూలై 27, 2015 న మేఘాలయలోని షిల్లాంగ్ లో తుది శ్వాస విడిచారన్నారు.నేటి యువ శాస్త్రవేత్తలకు అబ్దుల్ కలాం జీవితం ఆదర్శ పాఠమన్నారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు దుర్శేటి లక్ష్మీనారాయణ,దాసరి సుజాత,అంగన్వాడి ఉపాధ్యాయురాలు లిక్కిడి మంజుల,పులి శారద విద్యార్థులు పాల్గొన్నారు.



# సుందరగిరి అభివృద్ధిలో మరో మైలురాయి

- ఆగస్టు 1నుండి కూరగాయల మార్కెట్ ప్రారంభం...
- గొర్రెల,మేకల వారసంత విజయవంతంతో కూరగాయల మార్కెట్‌కు శ్రీకారం
- సర్పంచ్ జంగ శిరీష వెంకటరమణారెడ్డి వెల్లడి




**చిగురుమామిడి జులై 27(జనంసాక్షి):** కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండలం సుందరగిరి గ్రామం అభివృద్ధి పథంలో మరో అడుగు ముందుకు వేసింది.గ్రామంలో ఇప్పటికే నిర్వహిస్తున్న గొర్రెల,మేకల వారసంత అత్యంత విజయవంతంగా ముందుకు సాగుతున్న తరుణంలో,గ్రామపంచాయతీ పాలకవర్గం మరో కీలక నిర్ణయం తీసుకుంది.ప్రజల,రైతుల సౌకర్యార్థం గ్రామంలో సరికొత్తగా కూరగాయల మార్కెట్‌ను ఏర్పాటు చేయాలని పాలకవర్గం ఏకగ్రీవంగా తీర్మానించింది.ఈ నూతన మార్కెట్‌ను రాబోయే ఆగస్టు 1న శనివారం నుండి ఘనంగా ప్రారంభించనున్నట్లు గ్రామ సర్పంచ్ జంగ శిరీష వెంకటరమణారెడ్డి ప్రకటించారు.ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ సుందరగిరి గ్రామాన్ని అన్ని రంగాల్లో ముందంజలో ఉంచడమే తమ పాలకవర్గం ధ్యేయమని పేర్కొన్నారు.ఇప్పటికే గొర్రెల,మేకల వారసంత ద్వారా మన ప్రాంత వ్యాపార వాణిజ్యాలు వృద్ధి చెందాయని,అదే స్ఫూర్తితో ఇప్పుడు కూరగాయల మార్కెట్‌ను కూడా తీసుకువస్తున్నట్లు వివరించారు.దీనివల్ల చుట్టుపక్కల గ్రామాల ప్రజలు,వినియోగదారులు దూరప్రాంతాలకు వెళ్లే శ్రమ తప్పుతుందని,స్థానికంగానే తాజా కూరగాయలు అందుబాటులోకి వస్తాయని తెలిపారు.స్థానిక రైతులు తాము పండించిన పంటను ఇక్కడే అమ్ముకునే వీలుంటుందని,అటు రైతులకు, ఇటు వినియోగదారులకు ఈ మార్కెట్ ఎంతో లాభదాయకంగా మారుతుందని వారు ఆశాభావం వ్యక్తం చేశారు. శనివారం నుంచే ఈ మార్కెట్ కార్యకలాపాలు ప్రారంభమవుతాయని తెలిపారు.ఈ సరికొత్త కూరగాయల మార్కెట్‌ను కూడా ప్రజలు, రైతులు, వ్యాపారులు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని సర్పంచ్,గ్రామపంచాయతీ పాలకవర్గ సభ్యులు పిలుపునిచ్చారు.

# మహిళా బిల్లును కేంద్ర ప్రభుత్వం అమలు చేయాలి..

- చట్టసభల్లో మహిళలకు 50% రిజర్వేషన్ కల్పించాలి..
- భారత జాతీయ మహిళా సమాఖ్య జిల్లా ఉపాధ్యక్షురాలు శనిగరపు తిరుమల, ఆసాల రమల డిమాండ్..



**గోదావరిఖని, జనంసాక్షి :** భారత జాతీయ మహిళా సమాఖ్య ఎన్ ఎఫ్ ఐ డబ్ల్యూ జిల్లా ఉపాధ్యక్షురాలు శనిగరపు తిరుమల, జిల్లా కార్యదర్శి ఆసాల రమ లు మాట్లాడుతూ పార్లమెంటు సమావేశాల్లో మహిళా రిజర్వేషన్ బిల్లును తక్షణమే అమలు పరిచేలా చర్యలు తీసుకోవాలని, ప్రస్తుత జనాభా ప్రాతిపదికన చట్టసభల్లో మహిళలకు 50 శాతం రిజర్వేషన్లు కల్పించాలని భారత జాతీయ మహిళా సమాఖ్య ఎన్ఎఫ్ఐడబ్ల్యూ జిల్లా ఉపాధ్యక్షురాలు శనిగరపు తిరుమల, జిల్లా కార్యదర్శి అసాల రమ లు డిమాండ్ చేశారు. తరతరాలుగా మహిళలు తీవ్రమైన హింస అణచివేత లింగ వివక్షత కు గురవుతున్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు మహిళలు ఎన్నో పోరాటాలు కమ్యూనిస్టు పార్టీ నాయకుల బలి దానా లతో మహిళలకు కొన్ని చట్టాలు తీసుకొచ్చిన వాటిని పకడ్బందీగా అమలు చేయకుండా చట్టాలను నిర్వీర్యం చేస్తూ మహిళా హక్కులను నీరు గారుస్తున్నారని వారు వా పోయారు.సమాజంలో మహిళలు లేకుంటే సమాజ సృష్టి లేదని అలాంటి మహిళలకు నాటి నుండి నేటి వరకు పురుషాదిక్యా పెత్తనం తో మహిళ ల ఆత్మగౌరవం ఎవరో కల్పించే బిక్ష గా మారి పోయిందన్నారు. నేటి ఆధునిక సమాజం లో మహిళలపై కొత్త రకమైన హింస, దాడులు, దౌర్జన్యాలు, అఘాయిత్యాలు పరంపర కొనసాగుతుందన్నారు. స్త్రీలను వ్యాపార పనిలో ఒక ఆట బొమ్మలుగా మారుస్తున్నారని మహిళ లకు విద్య, వైద్యం, ఉపాధి, రాజకీయా రంగాలలో ప్రముఖ ప్రాధాన్యత కల్పించాలన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న మహిళ వ్యతిరేక విధానాలపై పెద్దపల్లి జిల్లాలోని మహిళా లోకం ఎన్ ఎఫ్ ఐ డబ్ల్యూ ఆధ్వర్యంలో నిర్వహించే ఉద్యమ ఆందోళన లో మహిళలు పాల్గొని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల మెడలు వంచేందుకు సిద్ధం కావాలని భారత జాతీయ మహిళా సమాఖ్య ఎన్ఎఫ్ఐడబ్ల్యూ పెద్దపల్లి జిల్లా ఉపాధ్యక్షురాలు శనిగరపు తిరుమల,జిల్లా కార్యదర్శిఆసాల రమ లు మహిళలకు పిలుపునిచ్చారు.

# యువత పై జరిగిన దమనకాండకు కారణం మీరే కాదా

○బండి మాటలు కోటలు దాటుతాయి కానీ యువకులపై జరిగిన దాడి పై మాట్లాడరు
○చిత్తశుద్ధి ఉంటే యువశక్తి కోసం ముఖ్యమంత్రి చేసిన ప్రతిపాదనలు అమలయ్యేట్టు చూడాలి
○ప్రాణాలు కోల్పోయిన కుటుంబాలను ఆదుకోవాలి, కేసులు ఎత్తివేయాలి
○మాజీ సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి ఫైర్




**కరీంనగర్ బ్యూరో, జూలై 27 (జనంసాక్షి) :** మీ వైఫల్యం వల్లే నీట్ పరీక్షా పత్రాలు లీక్ అయ్యాయని, మా జీవితాలు చిన్నాభిన్నం అయ్యాయని ధర్నా చేస్తే, ధర్నా చేసిన యువకుల పై నిర్దాక్షిణ్యంగా పోలీసులచే బాష్ప వాయువు, లాఠీ ఛార్జ్, పెల్లెట్ గన్స్ తో దాడి చేపించి వందలమంది యువకుల, యువతుల తీవ్ర గాయాలకు కారణమైన మీరు బీజేపీ ప్రభుత్వంలో కేంద్ర హోంశాఖ సహాయ మంత్రిగా బండి సంజయ్ కుమార్ యువతకు ఏం సమాధానం చెపుతారని సుడా మాజీ చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి ప్రశ్నించారు. ఆవేశ పూరిత ప్రసంగాలతో యువతను రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేసి వాడుకోవడం కాదు యువత న్యాయం కోసం పోరాటం చేసినప్పుడు చిత్తశుద్ధిని ప్రదర్శించాల్సిన అవసరం లేదా అని నరేందర్ రెడ్డి ప్రశ్నించారు. యువత ఆలోచన చేయాల్సిన అవసరం ఉందని నరేందర్ రెడ్డి తెలిపారు. ప్రతి చిన్న విషయానికి ప్రభుత్వాన్ని నిందించే స్థానిక ఎమ్మెల్యే గంగుల కమలాకర్ పదేండ్ల బిఆర్ఎస్ పాలనలో ప్రశ్నా పత్రాల లీకులు, తద్వారా పోటీ పరీక్షలు రద్దు తప్ప నిరుద్యోగ యువతకు ఉద్యోగాలు ఇవ్వాలని ఎన్నడైనా ఆలోచించారా అని నరేందర్ రెడ్డి ప్రశ్నించారు. గ్రూప్ వన్ పరీక్షలతో పాటు అన్ని రకాల పోటీ పరీక్షలు సమర్థవంతంగా నిర్వహించి 70 వేల ఉద్యోగాలు ఇచ్చిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిదేనని నరేందర్ రెడ్డి తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సూచించినట్టు యువకులకు 21 సంవత్సరాలకే చట్టసభలకు వెళ్లే విధంగా బిల్లు రూపకల్పన చేయాలని, యువకులపై పెట్టిన క్రిమినల్ కేసులను ఎత్తి వేయాలని, ఈ దాష్టీకానికి కారణమైన కేంద్ర ప్రభుత్వ పెద్దలు మోడీ, అమిత్ షా దేశంలోని యువతకు క్షమాపణలు చెప్పాలని ఇప్పటికైనా ఈ విషయంలో బండి సంజయ్ కుమార్ మాట్లాడాలని నరేందర్ రెడ్డి డిమాండ్ చేశారు. ఈ విలేఖరుల సమావేశంలో మైనారిటీ సెల్ జిల్లా అధ్యక్షుడు తాజొద్దీన్, గుండాటి శ్రీనివాస్ రెడ్డి, జీడి రమేష్, ఎల్లారెడ్డి, మిర్యాల శ్రీధర్ రెడ్డి, షబానా మహమ్మద్, షెహన్నా, సాయిరాం, ముల్కల యోన, మాసుం ఖాన్, జిలుకర రమేష్, బత్తుల రాజ్ కుమార్,ఇమామ్,ఖలీల్ తదితరులు పాల్గొన్నారు.



## ఎస్ ఐ ఆర్ 100% డిజిటలైజేషన్ చేసిన బిఎల్ఓలు, జి పి ఓ ను సన్మానించిన మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ పులి శిరీష హరిప్రసాద్

**కథలాపూర్, జులై 27(జనం సాక్షి)** కథలాపూర్ మండలం పోతారం గ్రామంలో సమగ్ర ఓటర్ జాబితా సవరణ కార్యక్రమంలో భాగంగా 100% డిజిటలైజేషన్ చేసిన బూతు లెవల్ ఆఫీసర్లను ఆర్ ఐ సూపర్ వైజర్ గ్రామ పంచాయతీ ఆపిసర్ ను తాజా మాజీ ఎంపీటీసీ కథలాపూర్ మండల వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చెర్పర్సన్ పులి శిరీష హరిప్రసాద్ సోమవారం సాల్వాలతో సన్మానించి అభినందించారు. అర్హులందరికీ ఓటు హక్కు కల్పించాలని ఎస్.ఐ.ఆర్ ప్రక్రియ చేపట్టారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు బిఎల్ఓ లు ఓటర్ల నుంచి ఎన్నియునరేషన్ ఫారాలు సేకరించి వాటిని 100% డిజిటలైజేషన్ చేశారు. బిఎల్ వో లు విధుల పట్ల అంకితభావంతో పనిచేయడంతో 100% డిజిటలైజేషన్ పూర్తి చేశారని నాయకులు అధికారులు వారిని అభినందించారు. ఈ కార్యక్రమములో వార్డు మెంబర్ లైశెట్టి నర్సయ్య కుప్ప రాజారెడ్డి గడ్డం దామోదర్ మాజీ వార్డు మెంబర్ సిరికొండ రమేష్ చాట్లపెల్లి భూమయ్య అన్నారపు దేవరాజం సిరికొండ భుచ్చిగాంగారం తోట్ల భూమయ్య తదితరులు పాల్గొన్నారు.

## కొదురుపాకలో మహిళ మెడలో గొలుసు లాక్కొనే యత్నం

### కేకలు వేయడంతో పరారైన దుండగుడు

### ఘటనాస్థలాన్ని పరిశీలించిన రూరల్ సీఐ శ్రీనివాస్



**బోయిన్ పల్లి జూలై 27 (జనం సాక్షి)** రాజన్న సిరిసిల్ల జిల్లా బోయినపల్లి మండలం కొదురుపాక గ్రామంలో ఓ మహిళ మెడలోని బంగారు గొలుసును లాక్కొనేందుకు గుర్తు తెలియని వ్యక్తి యత్నించిన ఘటన కలకలం రేపింది. బాధితురాలు గట్టిగా కేకలు వేయడంతో దుండగుడు ఏమీ దోచుకోకుండానే అక్కడి నుంచి పరారయ్యాడు.బోయినపల్లి పోలీసుల వివరాల ప్రకారం. కొదురుపాక గ్రామానికి చెందిన కొండం విజయ ఆదివారం మధ్యాహ్నం తన కిరాణా దుకాణంలో ఒంటరిగా ఉండగా, హెల్మెట్ ధరించిన ఓ వ్యక్తి మోటార్ సైకిల్ పై వచ్చి ముందుగా సిగరెట్ కొనుగోలు చేసి వెళ్లాడు. కొద్దిసేపటి తర్వాత మళ్లీ అదే వ్యక్తి వచ్చి ఆమె మెడలో ఉన్న బంగారు గొలుసును లాక్కొనేందుకు ప్రయత్నించాడు.దీంతో బాధితురాలు గట్టిగా కేకలు వేయడంతో నిందితుడు భయపడి పరారయ్యాడు. బాధితురాలి ఫిర్యాదు మేరకు బోయినపల్లి పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. ఘటనపై సమాచారం అందుకున్న వేములవాడ రూరల్ సీఐ ఎం. శ్రీనివాస్ సంఘటనా స్థలాన్ని సందర్శించి పరిశీలించారు. బాధితురాలు, స్థానికులను వివరాలు అడిగి తెలుసుకున్నారు.నిందితుడిని త్వరితగతిన గుర్తించి పట్టుకునేందుకు ప్రత్యేక చర్యలు చేపట్టినట్లు పోలీసులు తెలిపారు.

## వరి వద్దు...ఆరుతడి పంటలే ముద్దు

○సుందరగిరి రైతు వేదికలో విత్తన మేళా... ○నాణ్యమైన విత్తనాల పంపిణీ



**చిగురుమామిడి జులై 27 (జనంసాక్షి):** మండల వ్యవసాయ శాఖ అధికారి తాటిపల్లి పున్నం చందర్ రెడ్డి ఆధ్వర్యంలో సుందరగిరి రైతు వేదికలో 'రైతు ముంగిట్లో నాణ్యమైన విత్తనాలు' కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి సింగిల్ విండో చైర్మన్ జంగా వెంకటరమణారెడ్డి,సర్పంచ్ జంగా శిరీష రెడ్డి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ప్రస్తుత సీజన్‌లో ఎల్ నినో ప్రభావం కారణంగా తక్కువ వర్షపాతం నమోదయ్యే అవకాశం ఉందని పేర్కొన్నారు.కాబట్టి రైతులు నీటి వినియోగం ఎక్కువగా ఉండే వరి సాగును తగ్గించుకోవాలని సూచించారు.తక్కువ నీటితో,తక్కువ పెట్టుబడితో ఎక్కువ లాభాలు ఇచ్చే ఆరుతడి పంటల సాగుపై దృష్టి పెట్టాలని కోరారు.రైతు ముంగిట్లోకి నాణ్యమైన విత్తనాలను తీసుకురావడమే ఈ మేళా ముఖ్య ఉద్దేశమన్నారు.రమణారెడ్డి మాట్లాడుతూ పెసర్లు,కందులు,మొక్కజొన్న విత్తనాలు 50శాతం రాయితీపై రైతులకు అందించాలని కోరారు.వ్యవసాయ అధికారుల సూచనలు పాటిస్తూ,మేలైన విత్తన రకాలతో అధిక దిగుబడులు సాధించాలని పిలుపునిచ్చారు.ఈ అవకాశాన్ని రైతులు సద్వినియం చేసుకొని అధిక దిబండ్లు సాధించాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు,వ్యవసాయ విస్తరణ అధికారి రాకేష్,వ్యవసాయ శాఖ సిబ్బంది,పెద్ద సంఖ్యలో రైతులు పాల్గొన్నారు.

## కతలాపూర్ రైతు వేదికలో మూడు రోజులు విత్తనమేళ కార్యక్రమం



**కథలాపూర్, జూలై 27(జనంసాక్షి)** కథలాపూర్ మండల కేంద్రంలోని రైతు వేదికలో రైతు సోదరులకు "విత్తనమేల" కార్యక్రమం తేదీ 27-6 -2026 నుండి 29- 6-26 (మూడు రోజుల వరకు) నిర్వహించడం జరుగుతుంది. ఇందులో భాగంగా మొక్కజొన్న, కందులు ,పెసర ,కుసుమ, కూరగాయలు విత్తనాలు అందుబాటులో ఉన్నాయని ఏలేనినో ప్రభావం కారణంగా రైతు సోదరులు అరతడి పంటలు వేసుకోవాలని ఈ అవకాశాన్ని రైతు సోదరులు వినియోగించుకోవాలని మండల వ్యవసాయధికారి కే.యోగిత తెలియజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఏ.ఈ.ఓ.లు సంధ్యరాణి, మౌనిక, సుష్మశ్రీ, రాఘవేంద్ర ఆయా గ్రామాల రైతులు పాల్గొనడం జరిగింది.

## ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు యూనిఫాంలు వెంటనే అందించాలి: రమేష్



**గంభీరావుపేట, జూలై 27 (జనంసాక్షి);** ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులకు యూనిఫాంలను వెంటనే పంపిణీ చేయాలని సామాజిక కార్యకర్త రమేష్ ప్రభుత్వాన్ని కోరారు. విద్యా సంవత్సరం ప్రారంభమై చాలా రోజులు గడిచినా ఇప్పటికీ పలువురు విద్యార్థులకు యూనిఫాంలు అందక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆయన తెలిపారు.ప్రభుత్వం ఈ సమస్యపై వెంటనే స్పందించి, అన్ని ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు నాణ్యమైన యూనిఫాంలను త్వరితగతిన అందించాలని ఆయన డిమాండ్ చేశారు. విద్యార్థుల సంక్షేమానికి ప్రభుత్వం ప్రాధాన్యత ఇవ్వాలని, అవసరమైన అన్ని సౌకర్యాలను సమయానికి కల్పించాలని రమేష్ కోరారు.

## ఎం,సీ,ఎస్, వైస్ చైర్మన్ పై చర్యలు చేపట్టాలి

### కేటీఆర్ క్యాంప్ ఆఫీస్ ముట్టడికి యత్నం

### సిరిసిల్లలో తీవ్ర ఉద్రిక్తత బీ,జే,వై,ఎం నేతల అరెస్టు



**సిరిసిల్ల టౌన్ జూలై 27 (జనం సాక్షి)** సిరిసిల్లలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంలో మున్సిపల్ వైస్ చైర్మన్ పై కేసు అయినప్పటికీ, మున్సిపల్ పాలకవర్గం, ఎమ్మెల్యే కేటీఆర్ చర్యలు చేపట్టకపోవడంతో బీజేవైఎం పార్టీ పిలుపుమేరకు సిరిసిల్ల జిల్లా బీజేవైఎం ఆధ్వర్యంలో కేటీఆర్ క్యాంప్ కార్యాలయాన్ని నేతలు ముట్టడికి యత్నించారు. పోలీసులు అడ్డుకుని నిరసనకారులను అరెస్టు చేసి పోలీస్ స్టేషన్ కు తరలించారు. దీంతో సిరిసిల్లలో ఉద్రిక్తత నెలకొంది. ఈ సందర్భంగా బీజేవైఎం జిల్లా అధ్యక్షులు రాగుల రాజిరెడ్డి మాట్లాడుతూ ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంలో వస్తున్న ఆరోపణలు నిజమైతే చర్యలు ఎందుకు చేపట్టడం లేదని ప్రశ్నించారు. బిఆర్ఎస్ పాలనలో అవినీతి అక్రమాలు జరిగాయని ఆరోపించారు. సంక్షేమ పథకాల అమల్లో కూడా అవకతవకలు జరగాయని పేర్కొన్నారు. ఈ అంశాలపై ప్రజల్లో చర్చలకు దారి తీసేలా నిరసన తెలిపితే పోలీసులు అడ్డుకుని అరెస్టు చేయడం సమంజసం కాదన్నారు. మునిసిపల్ వైస్ చైర్మన్ దార్ల సందీప్ రాజీనామా చేసేలా ఎమ్మెల్యే కేటీఆర్ చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. ఈ ప్రజాస్వామ్యంలో నిరసన తెలిపే హక్కు ప్రతి ఒక్కరికి ఉంటుందని దాన్ని అడ్డుకోవడం సరైంది కాదన్నారు. కార్యక్రమంలో బిజెపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల లో వైద్య పరీక్షలు

**సిరిసిల్ల టౌన్ జూలై 27 (జనం సాక్షి)** సిరిసిల్లలోని నెహ్రూ నగర్ మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల లోని విద్యార్థులందరికీ రాష్ట్రీయ బాల స్వస్థ కార్యక్రమం లో భాగంగా వైద్య బృందం డాక్టర్ కృష్ణవేణి,ఫార్మసిస్ట్ విజయలక్ష్మి, ఏ,ఎన్, ఎం,అనురాధ, ఆశా వర్కర్ అనిత లు సాధారణ వైద్య పరీక్షలను నిర్వహించి విద్యార్థులలోని దంత,నేత్ర,సాధారణ లోపాలను గుర్తించి జనరల్ హాస్పిటల్ కి రిఫర్ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు వాసాల హరిప్రసాద్ ఉపాధ్యాయులు నందిని, లావణ్య,స్వామి, జోషి,కరుణ,రూప తదితరులు పాల్గొన్నారు



## మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి

### త్రీటౌన్ పోలీసుల అవగాహన




**కరీంనగర్ టౌన్, జూలై 27 ( జనంసాక్షి)** యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండి ఆరోగ్యకరమైన జీవనశైలిని అలవర్చుకోవాలని త్రీటౌన్ పోలీసులు, వివేకానంద డిగ్రీ, పీజీ కళాశాల ప్రతినిధులు పిలుపునిచ్చారు. కళాశాల ఎన్ఎస్ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో మత్తు పదార్థాల దుష్పరిణామాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ సి. హెచ్. శ్రీనివాస్ మాట్లాడుతూ, మాదకద్రవ్యాల వినియోగం యువత భవిష్యత్తును నాశనం చేస్తుందని, వాటి వల్ల శారీరక, మానసిక సమస్యలు తలెత్తుతాయని తెలిపారు. విద్యార్థులు చెడు అలవాట్లకు దూరంగా ఉండి, డ్రగ్స్‌కు నో చెప్పి ? జీవితానికి యెస్ చెప్పాలి అనే సందేశాన్ని ప్రతి ఒక్కరూ ఆచరించాలని సూచించారు. కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు మాదకద్రవ్యాలకు నో చెప్పండి ? జీవితానికి యెస్ చెప్పండి, డ్రగ్స్ మన జీవితాలకు శత్రువులు, ఆరోగ్యకరమైన యువతే దేశ భవిష్యత్తు వంటి నినాదాలతో ఫ్లకార్డులు ప్రదర్శిస్తూ అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ డాక్టర్ సి. హెచ్. శ్రీనివాస్, ఏసీఓ బి. సంపత్ కుమార్, ఏవో బి. శ్రవణ్ కుమార్, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ అధికారులు ధనపురి సాగర్, బైరం మహేష్, ఎన్. శ్రీనివాస్, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## మృతుని కుటుంబానికి ఆర్థిక సాయం అందజేతా



**ముస్తాబాద్ జులై 27( జనంసాక్షి)** పోతూగల్ గ్రామానికి చెందిన జిల్లెల వెంకటేష్ కిడ్నీ వ్యాధితో ఆదివారం హాస్పిటల్ లో మృతి చెందడం జరిగింది. మృతుడి భార్య రెండు సంవత్సరాల క్రితం క్యాన్సర్ వ్యాధితో మరణించడం జరిగింది.మృతునికి ముగ్గురు ఆడపిల్లలు తల్లి,తండ్రిని కోల్పోయిన వీరి కుటుంబ పరిస్థితిని బీజేపీ జిల్లా అధ్యక్షులు రెడ్డబోయినా గోపి,మండల అధ్యక్షులు సొల్లక్రాంతి,గ్రామ ఉప సర్పంచ్ కోల కృష్ణలు కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ దృష్టికి తీసుకెళ్లగా వెంటనే స్పందించి తక్షణ సహాయం కింద 25 వేల రూపాయలను బాధిత కుటుంబానికి సోమవారం అందించడం జరిగింది.మృతుడు వెంకటేష్ కూతుళ్ళకు భవిష్యత్తులో పై చదువుల కోసం అన్ని రకాల ఆదుకుంటామని భరోసా ఇవ్వటం జరిగింది.ఈ కార్యక్రమములో బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి తిరుపతి రెడ్డి,వరి వెంకటేష్,చికోటి మహేష్, నాంపల్లి కనకయ్య,రమేష్,ఆకాశ్, శంకర్,కిష్టయ్య,లు తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయుడి ఉదారత

### నిత్యం 2 కిలోమీటర్లు నడిచివస్తున్న విద్యార్థినికి సైకిల్ బహుకరణ

### ఉపాధ్యాయుడి సేవలను కొనియాడిన సర్పంచ్

**బోయినపల్లి, జులై 27 (జనం సాక్షి)** పాఠాలు చెప్పడమే కాదు.. ఆ విద్యార్థుల కష్ట సుఖాలను తెలుసుకొని ఆదుకోవడంలోనూ తాము ముందుంటామని నిరూపించారు ఆ ఉపాధ్యాయుడు. బోయినపల్లి మండలం స్తంభంపల్లి గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో స్కూల్ అసిస్టెంట్ గా విధులు నిర్వహిస్తున్న గుండేటి చంద్రమౌళి తన ఉదారతను చాటుకున్నారు.పక్కనే ఉన్న గుండన్నపల్లి గ్రామం నుంచి రోజువారీగా 2 కిలోమీటర్లు నడిచి స్కూలుకు వస్తున్న గుంట అనుశ్రీ అనే విద్యార్థిని పడుతున్న శ్రమను గమనించిన చంద్రమౌళి ఆమెకు సొంత ఖర్చులతో నూతన సైకిల్‌ను కొనిచ్చారు.ఈ సందర్భంగా స్తంభంపల్లి గ్రామ సర్పంచ్ బొంగాని అశోక్ గౌడ్ మాట్లాడుతూ పాఠాలు బోధించడమే కాకుండా విద్యార్థుల స్థితిగతులు, బాగోగుల గురించి ఆలోచించి సహాయం అందించడం అభినందనీయం అని కొనియాడారు. పాఠశాల అభివృద్ధికి, విద్యార్థుల అవసరాలకు తమ పాలకవర్గం ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటుందని తెలిపారు. ఈ సందర్భంగా గ్రామ ప్రజలు, విద్యార్థుల తరఫున ఉపాధ్యాయుడికి ధన్యవాదాలు తెలియ జేశారు.ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు చంద్రగిరి వెంకటేష్, గంగాధర గంగాజమున, చిలుముల శ్రీమణి, కొట్టపల్లి రమ్యశ్రీలతో పాటు ఇతర ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.





## ఎంఆర్‌పీఎస్ కమిటీల పునర్వ్యవస్థీకరణకు శ్రీకారం

### సెప్టెంబర్ 9 జాతీయ సమావేశం నేపథ్యంలో 40 రోజుల కార్యాచరణ

### జిల్లా ఇన్‌చార్జి మంద రాజు మాదిగ

**కరీంనగర్ టౌన్, జూలై 27,( జనం సాక్షి)** పద్మశ్రీ మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు ఎంఆర్‌పీఎస్‌లో జాతీయ స్థాయి నుంచి గ్రామ స్థాయి వరకు ఉన్న అన్ని కమిటీలను రద్దు చేసి, కొత్త గ్రామ, మండల కమిటీల ఏర్పాటుకు కార్యాచరణ ప్రారంభించి నట్లు కరీంనగర్ జిల్లా ఇన్‌చార్జి మంద రాజు మాదిగ తెలిపారు. సోమవారం కరీంనగర్ జిల్లా కార్ఖాన్‌గడ్డ అంబేద్కర్ భవన్‌లో జిల్లా స్థాయి సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా మంద రాజు మాదిగ మాట్లాడుతూ, సెప్టెంబర్ 9న జరగనున్న జాతీయ సమావే శాన్ని దృష్టిలో ఉంచుకుని 40 రోజుల కార్యాచరణ చేపడుతున్నట్లు తెలిపారు. కుల, మత దురహంకారం, కుల వివక్ష, సామాజిక అసమానతలు లేని సమసమాజ నిర్మాణమే లక్ష్యంగా గ్రామ, మండల స్థాయిలో కొత్త కమిటీలను ఏర్పాటు చేస్తున్నామని చెప్పారు. ఉద్యమ లక్ష్యాల సాధనలో ప్రతి కార్యకర్త చురుకుగా పనిచేయాలని పిలుపునిచ్చారు.సమావేశంలో ఎంఆర్‌పీఎస్ జాతీయ నాయకులు రుద్రారపు రాంచంద్రం మాదిగ, రాష్ట్ర నాయకులు చిలుమేల రాజన్న మాదిగ, మారపెల్లి శ్రీనివాస్ మాదిగ, బెజ్జంకి అనిల్ మాదిగ, తునికి వసంత్ మాదిగ, దేవునూరి రవీందర్ మాదిగ, చెంచాల నవీన్ మాదిగ, దండు వరలక్ష్మి, దండు అంజయ్య, తడగొండ శంకర్, బుద్ధుల వాణి, ఎర్ర ఆదిత్య, కనకం నరేష్, అంబాలా మధునయ్య, కాత మల్లయ్య, గంగాధర రవి, ఆడెపు నర్సయ్య, వీహెచ్‌పీఎస్ నాయకురాలు కౌశల్య, మొలుగురి అశోక్, మొరే అరుణ్ తదితరులు పాల్గొన్నారు.

## అన్నార్థులకు అతడొక అన్నం ముద్ద

**ముస్తాబాద్ జులై 27 (జనం సాక్షి)** ముస్తాబాద్ మండలం గూడెం గ్రామానికి చెందిన ఈడుగురాల సురేష్ గౌడ్ఇప్పటి యువత తన కుంటుబం కోసం మరింత మెరుగైన సదుపాయాలు కల్పించు కోవాలని అనుకుంటారు కానీ అతడు అలా అనుకోలేదు ఎ వ్యాపారం చేసిన ఎదో వెలతి అతని ప్రతి క్షణం వెంటాడుతూ ఉండేది తోటి వారికి సహాయం చేయకపోతే జీవితానికి సార్థకత లేదు అనిపించేది అందుకే సామాజిక సేవే తన జీవితాశయం అనుకున్నాడు.ఆదారి లో ముందుకు వెళుతున్నాడు. వృద్ధులకు వికలాంగులకు మతిస్థిమితం లేనివారికి అండగా నిలుస్తున్నాడు. బక్క ఆర్గనైజేషన్ ను ఏర్పాటు చేయాలని అనుకొని చేయూత స్వచ్ఛంద సేవా సంస్థను గూడెం లో ఏర్పాటు చేసి దాని సమిపాన ఉన్న గ్రామము కొండాపూర్ లో16 మంది కి నిత్యము ఆహారము అందించడం జరుగుతుంది.నిత్య అన్నదాన కార్యక్రమము ద్వారా వారి కడుపు నింపడం ఎలాంటి లాభాపేక్ష లేకుండా వారి ఆకలి తీర్చడంలో?నే నిజమైన మనస్సుకి తృప్తి ఉందని చేయూత స్వచ్ఛంద సేవా సంస్థ నిర్వహకులు ఈడుగురాల సురేష్ గౌడ్ తెలిపారు.



## జర్నలిస్టుల సమస్యలపై ఢిల్లీలో టీడబ్ల్యూజేఎఫ్ ఛలో పార్లమెంట్ ధర్నా

**కరీంనగర్ టౌన్, జూలై 27, ( జనం సాక్షి)** జర్నలిస్టుల హక్కులు, సంక్షేమం కోసం తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ (టీడబ్ల్యూజేఎఫ్) ఆధ్వర్యంలో సోమవారం ఢిల్లీలోని జంతర్‌మంతర్ వద్ద భారీ ధర్నా నిర్వహించారు. రాష్ట్ర కమిటీ ఇచ్చిన ఛలో పార్లమెంట్ పిలుపుతో తెలంగాణలోని వివిధ జిల్లాల నుంచి పెద్ద సంఖ్యలో పాత్రికేయులు పాల్గొని కేంద్ర ప్రభుత్వం జర్నలిస్టుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు.టీడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు మామిడి సోమయ్య అధ్యక్షతన జరిగిన కార్యక్రమాన్ని ఇండియన్ ఫెడరేషన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ నాయకుడు, ఢిల్లీ యూనియన్ ఆఫ్ జర్నలిస్ట్స్ అధ్యక్షుడు మారూఫ్ రజా ప్రారంభించారు. జర్నలిస్టుల సంక్షేమం, భద్రత, హక్కుల పరిరక్షణ కోసం తెలంగాణ జర్నలిస్టులు చేపట్టిన పోరాటాన్ని ఆయన అభినందించారు.ధర్నాలో జర్నలిస్టుల రైల్వే రాయితీ పాస్‌ల పునరుద్ధరణ, రిటైర్డ్ జర్నలిస్టులకు జాతీయ పెన్షన్ పథకం, జర్నలిస్టుల రక్షణ చట్టం, నేషనల్ మీడియా కమిషన్ ఏర్పాటు, జర్నలిస్టుల ఇళ్ల స్థలాలపై సుప్రీంకోర్టు తీర్పు పునఃసమీక్ష వంటి ప్రధాన డిమాండ్లను కేంద్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లారు. ఈ డిమాండ్లతో కూడిన వినతిపత్రాలను ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, కేంద్ర రైల్వే మంత్రి అశ్విని వైష్ణవ్‌కు సమర్పించారు.టీడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు మామిడి సోమయ్య మాట్లాడుతూ, జర్నలిస్టుల సమస్యలు పరిష్కారమయ్యే వరకు తమ ఉద్యమం కొనసాగు తుందని స్పష్టం చేశారు. ఈ ధర్నాలో ఢిల్లీ యూనియన్ ఆఫ్ జర్నలిస్ట్స్ ఉపాధ్యక్షుడు లియాఖత్, సభ్యులు మాన్విక మిశ్రా, ఫెడరేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తన్నీరు శ్రీనివాస్, ఉపాధ్యక్షుడు బండి విజయ్ కుమార్, రాష్ట్ర నాయకులు కుంచం శ్రీనివాస్, కుడుతాడి బాపురావు, కే. రమాదేవి, జగదీశ్వర్, పద్మనాభ రావు, గాదె కరుణాకర్ రావు,వివిధ జిల్లాల అధ్యక్ష, కార్యదర్శులు పాల్గొన్నారు.



## మంథని బీసీ బాలికల హాస్టల్ వార్డెన్ పై చర్యలు తీసుకోవాలి

### ఎస్ఎఫ్ఐ పెద్దపల్లి జిల్లా అధ్యక్షుడు ఆర్ల సందీప్



**మంథని, జులై 27, జనంసాక్షి) :** పెద్దపల్లి జిల్లా ఎస్ఎఫ్ఐ మంథని మండల కమిటి ఆధ్వర్యంలో సోమవారం ప్రభుత్వ బాలికల హాస్టల్ ను సందర్శించడం జరిగింది. సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు ఆర్ల సందీప్ మాట్లాడుతూ.. ఎస్ఎఫ్ఐ నాయకులు హాస్టల్ లోని సమస్యలు తెలుసుకుందామని వెళితే హాస్టల్ కి తాళం వేసి మూసి ఉన్నది మంథనిలో వరుసగా హాస్టల్లో మూతపడడానికి కారణం హాస్టల్ వార్డెన్ లు, జిల్లా అధికారుల నిర్లక్ష్యం స్పష్టంగా కనబడుతుందని అన్నారు. ప్రభుత్వం నుండి వేతనాలు తీసుకుంటూ విధులు సక్రమంగా నిర్వహించకుండా హాస్టల్ లు మూతపడడానికి అధికారులు కారణమవుతున్నారు. అధికారుల నిర్లక్ష్యం మూలంగానే మంథని లో విద్యావ్యవస్థ కుంటుపడుతుందని అన్నారు మంథనిలో కాలేజీలు పాఠశాలలు నడుస్తున్న క్రమంలో హాస్టల్ లు మూతపడి ఉండడం ఏంటని మండిపడ్డారు. అడ్మిషన్లు అవుతున్న క్రమంలో హాస్టల్ లు తలుపులు వేసి తాళాలు ఉంటే మరి అడ్మిషన్లు ఏ విధంగా జరుగుతాయని అధికారులను ప్రశ్నించారు అదేవిధంగా మంథని లోని ఎస్సీ బాలికల హాస్టల్ కూడా అదే పరిస్థితిలో తలుపులకు తాళాలు వేసి కొనసాగుతుంది అన్నారు ఐటీ శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు నియోజకవర్గ కేంద్రంలోనే హాస్టల్ కాలేజీల పరిస్థితి ఇలా కొనసాగడం విచారకరమని అన్నారు. మంత్రి వెంటనే స్పందించి మంథని నియోజకవర్గ లో ఉన్న హాస్టల్ లు, సాంఘిక సంక్షేమ హాస్టల్, గురుకుల పాఠశాలలు, ప్రభుత్వ కాలేజీలు, ప్రభుత్వ పాఠశాలలో సమస్యలపై సమీక్ష సమావేశం నిర్వహించి పరిష్కార దిశగా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమం ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు బందెల రాజ్ కుమార్, అఖిల్, మహేందర్, కిరణ్,చరణ్ పాల్గొన్నారు.



## ప్రతి ఒక్కరూ రెండు మొక్కలు పెంచాలి

### సర్పంచ్ చిగురు నరేష్

**ముస్తాబాద్ జులై 27 (జనం సాక్షి)**
ముస్తాబాద్ మండలం బదనకల్ గ్రామంలో గ్రామ సభ గ్రామ సర్పంచ్ చిగురు నరేష్ ఆధ్వర్యంలో నిర్వహించారు. గ్రామంలో ప్రతి ఒక్కరూ రెండు మొక్కలు పెంచుకుంటే బాగుంటుందని అన్నారు. ప్రతి ఇంటికి మొక్కలు పంపిణీ చేయడం జరుగుతుంది మొక్కలు పెంచే బాధ్యత యజమానిదే , పచ్చదనం పరిశుభ్రత సృజన వ్యాధుల నివారణకు తీసుకోవలసిన జాగ్రత్తలు గ్రామ ప్రజలకు అవగాహన కల్పించారు. ఎల్నీనో ప్రభావం ఉన్నందున నీటిని పొదుపు చేయాల్సిన బాధ్యత మనందరిపై ఉంది. బోరు బావుల రీఛార్జ్ ఇంకుడు గుంతలు కాంపౌండ్ షిప్ ఫౌండు లాంటివి ఈ పథకం కింద రైతులు తీసుకోవాల్సిందిగా కోడమైనది. నీటి కొరత రాను రాను రాను ఎక్కువగా ఉంటుంది కాబట్టి వర్షం నీటిని వృధాగా పోకుండా కాపాడుకునే ప్రయత్నం చేయాలి.

## యజ్ఞవరాహస్వామి ఆలయానికి నూతన వెబ్‌సైట్..

### జూలై 29న గురుపౌర్ణమి రోజున ఆవిష్కరణ

**కరీంనగర్ టౌన్, జూలై 27, ( జనంసాక్షి)**
నేటి డిజిటల్ యుగంలో భక్తులకు మరింత మెరుగైన సేవలు అందించాలనే లక్ష్యంతో యజ్ఞవరాహస్వామి ఆలయానికి ప్రత్యేక వెబ్‌సైట్‌ను రూపొందించినట్లు ఆలయ నిర్వాహకులు తెలిపారు. ఈ వెబ్‌సైట్‌ను జూలై 29న గురుపౌర్ణమి సందర్భంగా సాయంత్రం 5 గంటలకు అధికారికంగా ఆవిష్కరించనున్నట్లు వెల్లడించారు.వెబ్‌సైట్‌లో ఆలయ చరిత్ర, క్షేత్ర విశిష్టత, క్షేత్ర నిర్మాత మహామహోపాధ్యాయ పద్మశ్రీ శ్రీభాష్యం విజయసారథి గురుదేవుల జీవిత విశేషాలు, ఆలయంలోని వివిధ సన్నిధుల దేవతామూర్తుల వివరాలు, నిత్యోత్సవాలు, ఆర్జిత సేవలు, వార్షికోత్సవాలు, బ్రహ్మోత్సవాల్లో జరిగే వివిధ వాహనసేవల సమాచారాన్ని సమగ్రంగా పొందుపరిచారు. అలాగే ఆలయ దర్శన సమయాలు, అభిషేకాల వేళలు, రాబోయే ఉత్సవాల వివరాలు, సోషల్ మీడియా లింకులు కూడా అందుబాటులో ఉంచారు. భక్తులు ఇంటి నుంచే పూజలు, సేవలు, అర్చనలను ఆన్‌లైన్‌లో బుక్ చేసుకునే అవకాశం కల్పించడంతో పాటు, యూపీఐ, కార్డుల ద్వారా సురక్షితంగా విరాళాలు సమర్పించి వెంటనే డిజిటల్ రసీదు పొందే సౌకర్యం కూడా ఏర్పాటు చేశారు.
ఈ వెబ్‌సైట్ ద్వారా ప్రపంచవ్యాప్తంగా ఉన్న భక్తులకు యజ్ఞవరాహస్వామి క్షేత్రానికి సంబంధించిన సమగ్ర సమాచారం 24 గంటలూ అందుబాటులో ఉండి, ఆలయ సేవలను మరింత సులభంగా పొందే అవకాశం కలుగుతుందని నిర్వాహకులు తెలిపారు. "నమో యజ్ఞవరాహాయ" అంటూ భక్తులను వెబ్‌సైట్ ప్రారంభోత్సవ కార్యక్రమానికి ఆహ్వానించారు.

## రాష్ట్రస్థాయి అథ్లెటిక్స్ పోటీలకు ఎంపికైన విజ్డం విద్యార్థులు

**రాయికల్ జనం సాక్షి జూలై 27:**



తెలంగాణ రాష్ట్ర నేషనల్ జావెలిన్ డే సెలబ్రేషన్స్ మరియు మొదటి తెలంగాణ కిడ్స్ అథ్లెటిక్స్ ఛాంపియన్షిప్ లో భాగంగా జగిత్యాల జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో వివేకానంద మినీ స్టేడియం జగిత్యాలలో తేదీ 24/07/26 శుక్రవారం రోజు నిర్వహించిన అథ్లెటిక్స్ పోటీలలో విజ్డం హైస్కూల్ రాయికల్ కు చెందిన క్రీడాకారులు జ/6 విభాగంలో పెద్దిరెడ్డి ఆరుష్ 60 మీ రన్నింగ్ గోల్డ్ మెడల్, స్టాండింగ్ లాంగ్ జంప్ లో సిల్వర్,150 మీ పరుగులో బ్రాంజ్ మెడల్,చొప్పరి రిహాన్ 60 మీ రన్నింగ్ లో సిల్వర్ మెడల్, మరియు జ/8 విభాగం స్టాండింగ్ లాంగ్ జంప్ లో సింగినేని దేవాన్ష్ సిల్వర్ మెడల్,200 మీ రన్నింగ్ లో మ్యాదం సాయిచరణ్ బ్రాంజ్ మెడల్, జ/10 విభాగంలో తురగ స్వాధ్వి స్టాండింగ్ లాంగ్ జంప్ లో గోల్డ్ మెడల్, 300 మీ రన్నింగ్ లో సిల్వర్ మెడల్, జ/12 విభాగంలో కోమటిరెడ్డి నివేదిత 400 మీ రన్నింగ్ లో బ్రాంజ్ మెడల్ సాధించారు.గోల్డ్ మెడల్ సాధించిన తురగ స్వాధ్వి, పెద్దిరెడ్డి ఆరుష్ లు ఆగష్టు 7 వ తేదీన జె. ఎన్ స్టేడియం హన్మకొండ లో జరగబోయే రాష్ట్రస్థాయి అథ్లెటిక్స్ పోటీలకు ఎంపికయ్యారని జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ కార్యదర్శి ఏలేటి ముత్యయ్య రెడ్డి తెలిపారు.ఇంతటి ఘన విజయాలు నమోదు చేసిన విద్యార్థులను విజ్డం హై స్కూల్ కరస్పాండెంట్ ఎద్దండి ముత్యంపు రాజు రెడ్డి మెడల్స్ తో అభినందించారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్ నివేదిత రెడ్డి, పీఈటీలు రవిష్ రెడ్డి సునీత తదితరులు పాల్గొన్నారు.



## ఈనెల 29 వరకు విత్తన మేళా..

### మండల వ్యవసాయ విస్తరణ అధికారి సాయికిరణ్

**రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రతినిధి జూలై 27 (జనంసాక్షి)**
రాష్ట్రంలో ఎలినో ప్రభావంతో రాష్ట్ర ప్రభుత్వం ముందస్తు చర్యలో భాగంగా రైతుల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకొని జిల్లా వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో వేములవాడ అర్బన్ మండలంలోని మారుపాక రైతు వేదికలో ఈ నెల 27 నుంచి 29 వరకు(మూడు రోజులు)విత్తన మేళాను నిర్వహిస్తున్నట్లు మండల వ్యవసాయ విస్తరణ అధికారి సాయి కిరణ్ తెలిపారు.ఈ సందర్భంగా మండల వ్యవసాయ అధికారిని మాట్లాడుతూ ఈ ఏడాది ఎలినో ప్రభావం వలన వర్షాకాలంలో సరైన వర్షాలు కురవకపోవడంతో రైతులు వరి పంట వేయకుండా ఆరుతడి పంటలు వేయాలని ఆయన సూచించారు. తక్కువ నీటితో సాగు చేయగల ప్రత్యామ్నాయ పంటలను ప్రోత్సహించడం ఈ విత్తనమేళా ముఖ్య ఉద్దేశమన్నారు.తక్కువ నీరు,ఎక్కువ లాభం ప్రత్యామ్నాయ పంటల సాగు చేయాలన్నారు.రైతులు వరి సాగుకు బదులు ప్రత్యామ్నాయ పంటలను సాగు చేస్తే వర్ష భావ పరిస్థితుల్లోనూ నష్టపోకుండా ఆర్థికంగా లాభ పడవచ్చన్నారు. కంది, పెసర, మినుము, మొక్కజొన్న, కూరగాయల విత్తనాలతో అధిక దిగుబడులను పొందవచ్చని, మూడు రోజులపాటు నిర్వహించే విత్తన మేళాను రైతులందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగంచేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో వేములవాడ డివిజన్ ఆత్మ చైర్మన్ ముకుంద రెడ్డి, వ్యవసాయ మార్కెటింగ్ కమిటీ చైర్మన్ రాజు, మారుపాక సర్పంచ్ దొబ్బల మల్లేశం, ఏఎంసీ డైరెక్టర్ విద్యాసాగర్, రైతు విజ్ఞాన కేంద్రం జిల్లా కోఆర్డినేటర్ సాయి కుమార్, ఉద్యానవన అధికారి లోకేష్, ఏఈఓ దీపిక, రైతులు పాల్గొన్నారు.

## ఎస్సీ, బీసీ విద్యార్థులకు అదనపు హాస్టళ్లు కేటాయించాలి : డీవైఎఫ్ఐ

**కరీంనగర్ టౌన్, జూలై 27, ( జనం సాక్షి)**
జిల్లా కేంద్రంలో ఉన్నత విద్యను అభ్యసిస్తున్న ఎస్సీ, బీసీ విద్యార్థుల అవసరాలకు అనుగుణంగా అదనపు ప్రభుత్వ కళాశాల హాస్టళ్లను ఏర్పాటు చేయాలని, ప్రతి ఎస్సీ, బీసీ సంక్షేమ హాస్టల్‌కు ఏఎన్ఎంలను నియమించాలని డీవైఎఫ్ఐ జిల్లా ప్రధాన కార్యదర్శి నరేష్ పటేల్ డిమాండ్ చేశారు. ఈ మేరకు డీవైఎఫ్ఐ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రాకు ప్రజావాణిలో వినతిపత్రం సమర్పించారు.ఈ సందర్భంగా నరేష్ పటేల్ మాట్లాడుతూ, ప్రభుత్వ హాస్టళ్ల కొరత కారణంగా పేద, మధ్యతరగతి కుటుంబాలకు చెందిన విద్యార్థులు ప్రైవేట్ హాస్టళ్లలో అధిక ఖర్చులు భరించలేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. విద్యార్థుల సంఖ్యకు అనుగుణంగా కొత్త హాస్టళ్లను ఏర్పాటు చేసి, నాణ్యమైన భోజనం, తాగునీరు, మరుగుదొడ్లు, విద్యుత్, స్టడీ రూమ్‌లు, లైబ్రరీ, భద్రత వంటి మౌలిక వసతులు కల్పించాలని కోరారు.గిరిజన సంక్షేమ హాస్టళ్లలో ఉన్నట్లే ఎస్సీ, బీసీ హాస్టళ్లలో కూడా ఏఎన్ఎంలను నియమించి, విద్యార్థులకు క్రమం తప్పకుండా ఆరోగ్య పరీక్షలు నిర్వహించేలా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. అలాగే హాస్టళ్లలో అవసరమైన వార్డెన్లు, సిబ్బందిని నియమించి, విద్యార్థులు ఆర్థిక ఇబ్బందుల కారణంగా చదువులకు దూరం కాకుండా ప్రభుత్వం ప్రత్యేక చర్యలు చేపట్టాలని కోరారు.వినతిపత్రం సమర్పించిన వారిలో డీవైఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు సురేష్, జిల్లా కోశాధికారి అరవింద్, నాయకులు శ్రీహరి, రమేష్ తదితరులు పాల్గొన్నారు.





## అంతిమ యాత్రలో పాల్గొన్న రాష్ట్ర ప్రభుత్వ విప్

**రుద్రంగి జూలై 27 ( జనం సాక్షి)**
రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ నియోజకవర్గ పరిధిలోని రుద్రంగి మండల కేంద్రానికి చెందిన కోల కిషన్ మరణించగా విషయం తెలుసుకున్న రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ వారి భౌతికకాయానికి నివాళులు అర్పించి వారి కుటుంబ సభ్యులను పరామర్శించి తన ప్రగాఢ సానుభూతి తెలిపారు. అనంతరం వారి అంతిమ యాత్రలో పాల్గొన్నారు. వారి వెంట స్థానిక ఏఎంసీ చైర్మన్ చేలుకల తిరుపతి, సర్పంచ్ గండి నారాయణ, మండల అధ్యక్షుడు ఎర్రం గంగా నరసయ్య, గడ్డం శ్రీనివాస్ రెడ్డి, గట్ల మీనయ్య, కొమిరే శంకర్, పల్లి గంగాధర్ కాంగ్రెస్ నాయకులు ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## సాంఘిక సంక్షేమ గురుకుల విద్యాలయంలో ఆకస్మిక తనిఖీ తాసిల్దార్



**ముస్తాబాద్ జూలై 27( జనం సాక్షి)**
ముస్తాబాద్ మండల కేంద్రంలోని సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలను ఆకస్మిక తనిఖీ చేసిన తాసిల్దార్ ఫారుక్ విద్యార్థులు, మెనూ ప్రకారం నాణ్యమైన భోజనం ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని ఆదేశించారు. విద్యాలయం అవరణ శుభ్రంగా ఉండేలా చూసుకోవాలని సూచించారు. విద్యార్థులు చదువుపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని ప్రతి పాఠ్యాంశం కీలకమని ప్రణాళిక ప్రకారం చదవాలని తాసిల్దార్ ఫారుక్ సూచించారు. విద్యార్థులతో కూకండి భోజనం చేసి విద్యార్థులతో ముచ్చటించారు తాసిల్దార్ ఫారుక్. ఆయన వెంట జిపిఓ, ప్రిన్సిపాల్ ఉదయ్ కుమార్, ఉపాధ్యాయులు సిబ్బంది పాల్గొన్నారు.

## ఘనంగా డాక్టర్ చంద్రశేఖర్ రావు జన్మదిన వేడుకలు

**ముస్తాబాద్ జూలై 27( జనంసాక్షి )**
మాజీ టీఎస్పీఎస్సీ మెంబర్,తిరుమల నర్సింగ్ హోం అధినేత డాక్టర్ ఎర్రవెల్లి చంద్రశేఖర్ రావు తన 66 వ జన్మదిన వేడుకలను ముస్తాబాద్ మండల తిరుమల నర్సింగ్ హోం హాస్పిటల్ లో సోమవారం విలేకరుల మధ్య ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నిరుపేదలకు ఎలాంటి ఫీజు లేకుండా ఉచిత వైద్య,పరీక్షలు కంటి పరీక్షలునిర్వహించారు.నిరుపేదలకు తన జన్మదిన వేడుకల సందర్భంగా ఉచిత వైద్య సేవలు అందించారు.ఈ కార్యక్రమములో సుంచు బాబు,కొల్లూరి శంకర్,సంతోష్,మహేష్ బాబు,శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.





# ప్రజావాణికి 166 ఫిర్యాదులు

## ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలి

**నిజామాబాద్ జిల్లా ప్రతినిధి జూలై 27 జనంసాక్షి :**
ప్రజావాణి కార్యక్రమానికి ప్రాధాన్యతనిస్తూ ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలని అదనపు కలెక్టర్ భుజంగరావు అధికారులకు సూచించారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి 166 ఫిర్యాదులు అందాయి. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారులు తమ సమస్యలను అదనపు కలెక్టర్ భుజంగరావు తో పాటు ట్రైనీ కలెక్టర్ సురేష్, డీఆర్ఓ గీత, నగర పాలక సంస్థ కమిషనర్ దిలీప్ కుమార్, జెడ్పీ సీఈఓ సాయాగౌడ్, డీఆర్డీఓ సాయన్న లకు విన్నవిస్తూ అర్జీలు సమర్పించారు. కాగా, అర్జీలను పెండింగ్ లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ సత్వరమే పరిష్కరించాలని అదనపు కలెక్టర్ భుజంగరావు అధికారులను ఆదేశించారు. ప్రజావాణి కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# పోతరాజులను గ్రూప్ -1 లో చేర్చాలి

## కలెక్టర్ కు సంఘ నాయకుల వినతి



**నిజామాబాద్ జిల్లా ప్రతినిధి జూలై 27: జనంసాక్షి**
జిల్లాలో ఉన్న పోతరాజులు, ద్యావతి, ఆసది కుల వృత్తుల వారిని పంబాలలో చేర్చి గ్రూప్ 1 కుల ధ్రువీకరణ పత్రాలను జారీ చేయాలని కోరుతూ జిల్లా అదనపు కలెక్టర్ కు సోమవారం వినతి పత్రాన్ని ఇచ్చారు. ఈ సందర్భంగా పోతరాజులు, ద్యావతి, పంబాల, ఆసది, కొలుపుల సంఘం జిల్లా అధ్యక్షుడు ఊమ్మెడ నారాయణ మాట్లాడుతూ కరీంనగర్, జగిత్యాల్, ఇతర జిల్లాల్లో పోతరాజు కుల వృత్తి వారిని గెజిట్ లో ఉన్నట్లుగా పంబాలగా కుల ధ్రువీకరణ తహసీల్దార్ లు ఇస్తున్నారని గుర్తు చేసారు. నిజామాబాద్ కు వచ్చిన జస్టిస్ షమీమ్ అక్తర్ ఏకసభ్య యస్.సి. వర్గీకరణ కమిషన్ కలిసి ఉపకులం పేర్లు జాబితాలో నమోదు చేయించమని అడుగగా రిపోర్టు రిపోర్టు ఇస్తామని, 'పంబాల' ఉపకులంగా జిల్లా కలెక్టర్ విన్నవించుకొంటే, కలెక్టర్ ఆర్.డి.ఓ. యం.ఆర్.ఓలకు సూచనలిచ్చి, "పంబాల" కుల సర్టిఫికెట్లు జారీ చేయించగలరని చెప్పినారని ఆయన తెలిపారు. గ్రామ దేవతలను పూజించే పోతరాజు, ద్యావతి, ఆసది, కొలుపుల వారిని 'పంబాల'గా గుర్తించి కుల ధ్రువీకరణ జారీ చేయించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి పురుషోత్తం, నాయకులు బక్కూరి గంగాధర్, మురళి, అనంత్ కుమార్, సదాశివ్,కోటేశ్వర్, అర్జున్ తదితరులు పాల్గొన్నారు.

# తహసిల్దార్ కార్యాలయ నిర్మాణానికి స్థల పరిశీలన చేసిన మట్టి సేకరణ బృందం

**ఇందల్వాయి జనంసాక్షి**
ఇందల్వాయి మండల కేంద్రంలోని సోమవారం తహసిల్దార్ బాలయ్య ఆధ్వర్యంలో హైదరాబాద్ నుండి మట్టి నమూనా సేకరణ బృందం సర్వే నెంబరు 787లో స్థల పరిశీలన చేసి మట్టి నమూనా సేకరణ చేశారు. అనంతరం రిపోర్టు ఆధారంగా అనుకూలంగా రాగానే అట్టి స్థలంలో తహసిల్దార్ కార్యాలయం నిర్మాణ పనులను ప్రారంభించబడుతుందని తహసిల్దార్ బాలయ్య తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ, తాసిల్దార్ సిబ్బంది,హైదరాబాద్ బృందం తదితరులు పాల్గొన్నారు.




# సదాశివనగర్ రైతు వేదికలో మూడు రోజుల విత్తనాల మేళా

## మండల వ్యవసాయ అధికారి ప్రజాపతి

**సదాశివనగర్, జూలై 27 (జనంసాక్షి):**



ఖరీఫ్ సాగు దృష్ట్యా రైతులకు నాణ్యమైన ధృవీకరించిన విత్తనాలు అందుబాటులో ఉంచేందుకు వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో సదాశివనగర్ రైతు వేదికలో జూలై 27 నుంచి 29 వరకు మూడు రోజుల పాటు విత్తనాల మేళా (సీడ్ మేళా) నిర్వహిస్తున్నట్లు మండల వ్యవసాయ అధికారి ప్రజాపతి తెలిపారు.ఈ మేళాలో మొక్కజొన్న, కందులు, పెసలు, మినుములు, ప్రత్తి (కాటన్)తో పాటు వివిధ రకాల కూరగాయల పంటల విత్తనాలు రైతులకు అందుబాటులో ఉంటాయని పేర్కొన్నారు. రైతులు తమ అవసరాలకు అనుగుణంగా నాణ్యమైన, ధృవీకరించిన విత్తనాలను కొనుగోలు చేసి ఖరీఫ్ సాగుకు సకాలంలో వినియోగించుకోవాలని సూచించారు.రాష్ట్రంలో వర్షాభావ పరిస్థితులు కొనసాగుతుండటంతో పాటు భూగర్భ జలాలు కూడా గణనీయంగా తగ్గిపోతున్న నేపథ్యంలో రైతులు వరి సాగుకు బదులుగా తక్కువ నీటితో సాగయ్యే ఆరుతడి పంటలను సాగు చేయాలని వ్యవసాయ శాఖ అధికారులు విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా పంటల ఎంపిక, సాగు విధానాలు, ప్రభుత్వ పథకాలపై రైతులకు అవగాహన కల్పించనున్నట్లు తెలిపారు. రైతు వేదికలో నిర్వహించే విత్తనాల మేళాకు అధిక సంఖ్యలో హాజరై ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

# 150 మీటర్ల పరుగులో గోల్డ్ మెడల్ సాధించిన కృషన్ సాయి

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి జనం సాక్షి జూలై 27:**
కామారెడ్డి: జిల్లా కేంద్రంలోని ఇందిరాగాంధీ స్టేడియంలో నిర్వహించిన అథ్లెటిక్స్ పోటీల్లో జీవధన్ స్కూల్ విద్యార్థి కృషన్ సాయిసత్తా చాటాడు.






అండర్-6 ఇయర్స్ విభాగంలోని 150 మీటర్ల పరుగు పందెంలో కృషన్ సాయి ప్రథమ స్థానంలో నిలిచి గోల్డ్ మెడల్ సాధించాడు. ప్రస్తుతం అతను జీవధన్ స్కూల్ లో 2వ తరగతి చదువుతున్నాడు.అతని విజయాన్ని జీవధన్ స్కూల్ ప్రిన్సిపల్, ఫిజికల్ ఎడ్యుకేషన్ టీచర్లు, అధ్యాపక బృందం అభినందించారు. అలాగే అథ్లెటిక్స్ అసోసియేషన్ అధ్యక్షుడు జైపాల్ రెడ్డి కార్యదర్శి అనిల్ కుమార్ కూడా కృషన్ సాయిని అభినందించి శుభాకాంక్షలు తెలిపారు.వచ్చే నెల ఆగస్ట్ 7వ తేదీన హనుమకొండలో జరగబోయే రాష్ట్రస్థాయి అథ్లెటిక్స్ పోటీల్లో కృషన్ సాయి పాల్గొననున్నాడని నిర్వాహకులు తెలిపారు.

# ప్రత్యామ్నాయ పంటలు వేసుకోవాలి ఎంఏఓ

**పెద్ద కొడప్గల్ జూలై 27 (జనంసాక్షి):**
ఎల్నినో ప్రభావంతో రైతులు వరి పంటకు బదులు ప్రత్యామ్నాయ పంటలు వేసుకోవాలని వ్యవసాయ శాఖ మండల అధికారి కిషన్ సూచించారు. సోమవారం పెద్ద కొడప్గల్ మండల కేంద్రంలోని రైతు వేదికలో విత్తన మేళా కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. వర్షాభావ పరిస్థితుల వల్ల తక్కువ నీటితో పండే ప్రత్యామ్నాయ పంటలను ఎంచుకోవాలన్నారు. ఈనెల 29వ తేదీ వరకు విత్తన మేళా కొనసాగుతుందని, రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏఈఓలు, రైతులు పాల్గొన్నారు.





# ప్రెస్ క్లబ్ ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ భవనాలు నిర్మించాలని ప్రజావాణిలో ఆర్డీఓ కు వినతి

**ఎల్లారెడ్డి జనం సాక్షి జూలై 27:**
ఎల్లారెడ్డి డివిజన్ కేంద్రంలో ప్రెస్ క్లబ్, ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ భవనాలు నిర్మించాలని కోరుతూ సోమవారం నాడు ఎల్లారెడ్డి పట్టణ కేంద్రంలోని ఆర్డీవో కార్యాలయంలో నిర్వహిస్తున్న ప్రజావాణి కార్యక్రమంలో బహుజన్ సమాజ్ పార్టీ నాయకులు వినతి పత్రం అందించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ డివిజన్ కేంద్రమైన ఎల్లారెడ్డి పట్టణంలో ప్రెస్ క్లబ్, ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ భవనాలు లేక ఇబ్బందులు పడుతున్నారని ఆ భవనాలు నిర్మిస్తే ఎల్లారెడ్డి చుట్టుపక్కల గ్రామాలు వివిధ మండలాల ప్రజల అవసరాలకు అనుగుణంగా అందరికి ఉపయోగకరంగా ఉంటాయని అన్నారు. అధికారులు, నాయకులు చొరవ తీసుకొని ప్రెస్ క్లబ్ ఆర్, అండ్ బి గెస్ట్ హౌస్ భవనాల నిర్మాణం కోసం కృషి చేయాలని. అదేవిధంగా. ఎల్లారెడ్డి ఇంద్రనగర్ రోడ్ బిఎస్ఎన్ఎల్ ఆఫీస్ ఎదురుగా. డాక్టర్ బిఆర్ అంబేద్కర్ భవన్ నిర్మాణం కోసం స్థలం ఉన్నందున డాక్టర్ బిఆర్ అంబేద్కర్ భవనం నిర్మించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో బీఎస్పీ ఎల్లారెడ్డి అసెంబ్లీ అధ్యక్షులు.మర్లు సాయి బాబు. ఉపాధ్యక్షులు కుసుల కంటి సాయిలు పాల్గొన్నారు.



# అభివృద్ధి పనులకు నిధులు మంజూరు చేయండి

## మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డిని కలిసిన అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్

**నిజామాబాద్ జిల్లా ప్రతినిధి జూలై 27జనంసాక్షి :**
ఇందూరు: నగరంలోని పలు రోడ్లు, వంతెనల అభివృద్ధి పనులకు సంబంధించి నిధులు మంజూరు చేయాలని ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ కోరారు. రోడ్లు, భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డిని సోమవారం హైదరాబాదులోని సచివాలయంలో కలిసి ప్రతిపాదనలను అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. నగరంలోని దేవీ రోడ్డు, రైల్వే స్టేషన్, నాందేవాడ వంతెన ( ఆర్ వో బీ) పొడిగింపు ( అదనపు పనులు) చేయాలని కోరడం జరిగిందన్నారు. ప్రధానంగా ఈ రైల్వే లైను దాటడానికి విజయ థియేటర్ మరియు నాందేవాడ వంతెన వద్ద కేవలం రెండు మార్గాలు మాత్రమే ఉన్నాయ ని ఈ నేపథ్యంలో సోనీ ఫంక్షన్ హాల్ సమీపంలో ఎల్లమ్మ గుట్ట వద్ద మరొక రైల్వే రన్వే ఏర్పాటు చేయడం అత్యంత ఆవశ్యకమన్నారు. ఇందుకోసం రూ.170 కోట్లు మంజూరుకావాలన్నారు. అలాగే నిజామాబాదులోని రేడియో స్టేషన్ నుంచి ముదక్పల్లి పాత జిపి ఆఫీస్ వరకు రూ.30 కోట్లతో ఆర్ అండ్ బీ రోడ్డు కోసం ప్రతిపాదించడం జరిగింది. అలాగే వర్ని జంక్షన్ నుంచి నిజామాబాద్, డిచ్పల్లి, ఇందల్వాయి, భీమ్గల్ మీదుగా కమ్మర్పల్లి వరకు 107 కిలోమీటర్ల పొడవుతో కొత్త జాతీయ రహదారి ప్రతిపాదనను అందజేయడం జరిగింది.



## రోడ్డు పక్కన నిలిపిన లారీని ఢీకొని రైతు మృతి

### లారీ డ్రైవర్ నిర్లక్ష్యమే ప్రమాదానికి కారణమని భార్య ఫిర్యాదు.. కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించిన పోలీసులు

**కరీంనగర్ రూరల్, జూలై 27 ( జనం సాక్షి)**

కరీంనగర్ రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగిన రోడ్డు ప్రమాదంలో ఓ రైతు మృతి చెందాడు. రహదారి పక్కన ఇటుకల లోడుతో నిలిపి ఉంచిన లారీని వెనుక నుంచి మోటార్‌సైకిల్ ఢీకొనడంతో ఈ విషాద ఘటన చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. పెద్దపల్లి జిల్లా సుల్తానాబాద్ మండలం రేగడి మద్దికుంట గ్రామానికి చెందిన రైతు అవుల అంజయ్య (56) ఆదివారం రాత్రి పెద్దపల్లి నుంచి కరీంనగర్ వైపు తన పల్సర్ మోటార్‌సైకిల్‌పై వస్తుండగా, ముగ్దుంపూర్ జడ్పీహెచ్ఎస్ పాఠశాల దాటిన కొద్దిదూరంలో రహదారి పక్కన నిలిపి ఉంచిన ఇటుకల లోడుతో ఉన్న లారీని వెనుక నుంచి ఢీకొన్నాడు. ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన ఆయనను స్థానికులు 108 అంబులెన్స్ ద్వారా కరీంనగర్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలిస్తుండగా మార్గమధ్యంలోనే మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించారు. సోమవారం మృతుడి భార్య అవుల సారమ్మ పోలీసులకు ఫిర్యాదు చేయగా, కరీంనగర్ రూరల్ పోలీసులు వెంటనే ప్రభుత్వ ఆసుపత్రికి చేరుకుని ఆన్-సైట్ ఎఫ్ఐఆర్ నమోదు చేసి, శవపంచనామా నిర్వహించారు. పోస్టుమార్టం అనంతరం మృతదేహాన్ని కుటుంబ సభ్యులకు అప్పగించారు. రహదారిపై నిర్లక్ష్యంగా ఇటుకల లోడుతో లారీని నిలిపివేయడం వల్లే ప్రమాదం జరిగిందని, సంబంధిత లారీ డ్రైవర్‌పై కఠిన చర్యలు తీసుకోవాలని మృతుడి భార్య ఫిర్యాదులో పేర్కొన్నారు. ఆమె ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసిన పోలీసులు ప్రమాదానికి కారణమైన లారీని స్వాధీనం చేసుకుని, పరారీలో ఉన్న డ్రైవర్ కోసం గాలింపు చర్యలు చేపట్టినట్లు కరీంనగర్ రూరల్ సీఐ ఎ. నిరంజన్ రెడ్డి తెలిపారు.

## వ్యవసాయ మార్కెట్ దుకాణాలకు ఆగస్టు 3న బహిరంగ వేలం

### ఈనెల 31 వరకు షెడ్యూల్ ల విక్రయం

**పెద్దపల్లి,జూలై 27(జనంసాక్షి) :**

పెద్దపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ పరిధిలో రోడ్డు వైపున ఖాళీగా ఉన్న 13 దుకాణాలను బహిరంగ వేలం ద్వారా కేటాయించనున్నారు. టెండర్ షెడ్యూల్‌ల విక్రయం ఈనెల 26 న ప్రారంభమై 31 వరకు కొనసాగుతుంది. షెడ్యూల్ ధర రూ.3,000గా నిర్ణయించినట్లు సంబంధిత అధికారులు పేర్కొన్నారు. టెండర్ల దాఖలుకు ఈనెల 31 మధ్యాహ్నం 3 గంటల వరకు గడువు ఉంటుంది. బహిరంగ వేలం ఆగస్టు 3న ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు నిర్వహిస్తారు. ప్రభుత్వం నిర్ణయించిన కనీస ధర ఒక్కో దుకాణానికి అద్దె రూ.15,472 కాగా, ఈఎండీ రూ.50 వేలుగా నిర్ణయించినట్లు తెలిపారు. ఆసక్తి గల వ్యాపారులు ఈ అవకాశాన్ని వినియోగించుకుని బహిరంగ వేలంలో పాల్గొనవచ్చు.

– అధికారుల తీరుపై అనుమానాలు : వ్యవసాయ మార్కెట్ ఆవరణలో ఉన్న దుకాణాలు అద్దెకు ఇచ్చేందుకు వేలం నిర్వహించే విషయాన్ని పెద్దపల్లి, సమీప ప్రాంతాల వ్యాపారులు, ప్రజలకు తెలిసేలా విస్తృత ప్రచారం చేయడంలో సంబంధిత అధికారులు విఫలమయ్యారని ఆరోపణలు వ్యక్తమవుతున్నాయి. ఒక్కో దుకాణానికి నెలకు చెల్లించాల్సిన అద్దె, బహిరంగ వేలం దరఖాస్తుల స్వీకరణ సమయంపై ఇప్పటికీ చాలా మందికి తెలియలేదంటున్నారు. ఏదో తూతూ మంత్రంగా బహిరంగ వేలం నిర్వహించే చర్యలకు సదరు అధికారి ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారని విమర్శలు వస్తున్నాయి. 13 దుకాణాలకు బహిరంగ వేలం ప్రకటన దరఖాస్తులు స్వీకరణకు కొన్ని రోజులు ముందుగా ప్రకటించాల్సి ఉన్నా ఆదిశగా అధికారులు సరియైన చర్యలు తీసుకోలేదని కొందరు వాపోతున్నారు. సదరు అధికారి తీరు సరిగా లేదనే వాదనలున్నాయి. దుకాణాల కోసం పోటీ ఎక్కువ ఉంటే ప్రభుత్వానికి ఆదాయం ఎక్కువగా వస్తుంది. ఆదిశగానీ అధికారులు దృష్టి సారించాలి. కానీ కొందరికే మేలు జరిగేలా మార్కెట్ దుకాణాల అద్దె వేలం ప్రక్రియ జరుగుతోందని ఆరోపణలు వెలువడుతున్న నేపథ్యంలో ఉన్నతాధికారులు స్పందించి చర్యలు తీసుకోవాలని అభిప్రాయం వ్యక్తమవుతోంది.



## పరామర్శ

**కథలాపూర్ జూలై 27 (జనం సాక్షి )**

కథలాపూర్ మండల కేంద్రంలో పలువురిని పరామర్శించిన రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ఆయనతోపాటు మండల కేంద్రంలోని రాష్ట్ర పిసిసి కార్యవర్గ సభ్యుడు తొట్ల అంజయ్య కథలాపూర్ సర్పంచ్ ల ఫోరం అధ్యక్షుడు న్యావ నంది శేఖర్ సిరికొండ సర్పంచ్ ముదం శేఖర్, సీనియర్ నాయకుడు వెలిచాల సత్యనారాయణ, జగిత్యాల జిల్లా కాంగ్రెస్ కార్యవర్గ సభ్యుడు ధనుంజయ రెడ్డి నియోజకవర్గ యూత్ ఉపాధ్యక్షులు కాశవత్రి వంశీ, పెగ్గెర్ల ఉపసర్పంచ్ గంగారం, నాయకులు లింగారావు అలాగే పలువురు కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## చిన్నారులకు జీవితాంతం అండగా ఉంటా : ఎమ్మెల్యే సత్యం



**మల్యాల జూలై 27 (జనం సాక్షి)**

తక్కళ్లపెల్లి గ్రామంలో తల్లిని కోల్పోయిన చిన్నారులకు సోమవారం నూతన వస్త్రాలను ఎమ్మెల్యే సత్యం అందజేశారు. మహాన్విత, నీలవేణి అనే ఇద్దరు ఆడపిల్లలకు ఇచ్చిన మాట ప్రకారం ఎమ్మెల్యే చొరవ తీసుకొని తాటిపెల్లి గురుకుల పాఠశాలకు తీసుకెళ్లి అడ్మిషన్ ఫారాలను స్వయంగా నింపి చేర్పించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ తల్లిని కోల్పోయిన చిన్నారులకు అండగా ఉంటానని వారి జీవితాన్ని తీర్చిదిద్దే బాధ్యత తీసుకుంటానని నా సొంత బిడ్డల్లగా వారి చదువు,ఆరోగ్యం,భవిష్యత్తు కోసం అవసరమైన ప్రతి సహాయం అందిస్తానని తెలిపారు. కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు బత్తిని శ్రీనివాస్ గౌడ్,మిట్టే శ్రీనివాస్,సతీష్ రెడ్డి,బండి రవి, కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఈనెల 30న శ్రీవెంకటేశ్వర స్వామి హుండీ లెక్కింపు..

**చిగురుమామిడి జూలై 27(జనంసాక్షి):**



మండలంలోని సుందరగిరి శ్రీ వెంకటేశ్వర స్వామి హుండీ లెక్కింపు ఈనెల 30న గురువారం ఉదయం 10:30 గంటలకు దేవాలయంలో భక్తుల సమక్షంలో భక్తులు వేసిన కానుకల లెక్కింపు నిర్వహిస్తున్నట్లు ఆలయ కార్యనిర్వాహణ అధికారి కొండపర్తి రాజకుమార్, కార్యనిర్వహణ అధికారి బూట్ల కవిత ఒక ప్రకటనలో తెలిపారు. భక్తులు,స్వచ్ఛంద సంస్థ కార్యకర్తలు ఉండి లెక్కింపులో పాల్గొని స్వామివారి కృపకు పాత్రులు కాగలరని ఆలయ ఈవో తెలిపారు.



## అర్హులకే భూములను కేటాయించాలని దుబ్బాతాండా సర్పంచ్ మంగ్యా నాయక్ ఆర్డీవోకు ఫిర్యాదు

**ఎడపల్లి, జూలై 27 ( జనంసాక్షి ) :**

జిల్లా గిరిజన సంక్షేమ శాఖ కేటాయించిన ఎస్.ఎస్.ఎఫ్ భూములకు సంబంధించి ఏకనామిక్ సపోర్ట్ స్కీం(ఇఎస్ఎస్)క్రింద 221 మంది లబ్దిదారులను ఎంపిక చేయడం జరిగిందని అయితే ఇందులో కేవలం అర్హులకే భూములను కేటాయించి అనర్హులను తొలగించాలని కోరుతూ సోమవారం ఎడపల్లి మండలం దుబ్బాతాండా సర్పంచ్ పి మంగ్యా నాయక్ ఆర్డీవోకు ఫిర్యాదు చేశారు. మొత్తం 221 మంది లబ్దిదారులలో ఎడపల్లి మండలం దుబ్బతండా గ్రామ పంచాయతి పరిధిలోని (19)లబ్దిదారుల పేర్లు నమోదు చేసి లిస్టు ఇవ్వడం జరిగిందని అయితే వాస్తవానికి ఈ లిస్టులో అర్హులైన/నిజమైన లబ్దిదారులు కేవలం (3) ముగ్గురు మాత్రమే ఉన్నారని మిగిలిన(16)మంది లబ్దిదారులందరిని అనర్హులుగా గుర్తించి వారి స్థానంలో మా దుబ్బతాండ గ్రామానికి చెందిన(16)మంది నిరుపేద అర్హులైన లబ్దిదారుల పేర్లను లిస్టులో చేర్చి, వారికి భూమిని కేటాయించాలన్నారు. అర్హులు మరియు అనర్హులు లబ్దిదారుల వివరాల పట్టిక పేర్లతో సహ సర్పంచ్ పి మంగ్యా నాయక్ ఆర్డీవోకు అందించారు.

**నివాస ప్రాంతంలో బెల్టు షాపును తొలగించాలని వినతి**

అలాగే ఎడపల్లి మండల కేంద్రంలోని నయాబాదిలో నివాస ప్రాంతంలో గల బెల్ట్ షాపును తొలగించాలని కోరుతూ గ్రామానికి చెందిన ఎస్ రవి ఆర్డీవోకు ఫిర్యాదు చేశారు. బెల్ట్ షాపు వల్ల తాగుబోతులు పెరిగిపోవడంతో పాటు పక్కనే నివాసముంటున్న ప్రజలను ఇబ్బందులకు గురి చేస్తున్నారని ఆయన వివరించారు. ధనార్జనే ధ్యేయంగా ధ్యేయంగా బెల్ట్ షాపులు నిర్వహించడంతో ప్రజలు ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందని ఈ విషయాన్ని ఎడపల్లి పోలీసులకు ఫిర్యాదు చేసినప్పటికీ లాభం లేకుండా పోయిందని బాధితుడు ఎస్ రవి స్పష్టం చేశారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి బెల్ట్ షాపును తొలగించాలని ఆయన కోరారు.

### బాధితుల సమస్యల పరిష్కారమే లక్ష్యంగా

## గ్రీవెన్స్ డే కార్యక్రమం

### జిల్లా ఎస్పీ మహేష్ బి.గితే

**రాజన్న సిరిసిల్ల బ్యూరో, జులై 27 (జనం సాక్షి);**

ప్రజల వద్ద నుండి ఫిర్యాదులు స్వీకరించి సమస్యల పరిష్కారమే లక్ష్యంగా బాధితులకు సత్వర న్యాయం చేయడానికి ప్రతి సోమవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో గ్రీవెన్స్ డే కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని రాజన్న సిరిసిల్ల జిల్లా ఎస్పీ మహేష్ బి. గితే తెలిపారు. సోమవారం నిర్వహించిన గ్రీవెన్స్ డే కార్యక్రమానికి జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన అర్జీదారుల నుండి 17 ఫిర్యాదులు స్వీకరించి,ఆయా పోలీస్ స్టేషన్ల అధికారులకు ఫోన్ చేసి బాధితుల సమస్యలను చట్టపరంగా త్వరితగతిన పరిష్కరించాలని ఆదేశించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ..ప్రజలకు పోలీస్ సేవలు మరింత చేరువ చేయడమే లక్ష్యంగా,ప్రజా సమస్యలు పరిష్కరించే విధంగా కృషి చేయడం జరుగుతుందని, పోలీస్ అధికారులు, సిబ్బంది పోలీస్ స్టేషన్ కి వచ్చిన ఫిర్యాదుదారులతో మర్యాదపూర్వకంగా ప్రవర్తించి,వినతులు, ఫిర్యాదులు స్వీకరించి, అవసరమైతే క్షేత్ర స్థాయిలో పరిశీలించి చట్ట ప్రకారం బాధితులకు న్యాయం జరిగే విధంగా చూడాలన్నారు. తద్వారా ఫిర్యాదుదారునికి పోలీస్ శాఖపై భరోసా,నమ్మకం కలుగుతుందన్నారు.గ్రీవెన్స్ డే లో వచ్చిన ఫిర్యాదులు ఆన్ లైన్ లో పొందుపరుస్తూ ఏ మేరకు పరిష్కారం అయ్యాయో ఎప్పటికప్పుడు సమీక్షించు కుంటూ ప్రజలకు మరింత సమర్థవంతంగా సేవలందించడం జరుగుతుందని అన్నారు. గ్రీవెన్స్ డే ద్వారా ప్రజలు నేరుగా తమ సమస్యలను అధికారుల దృష్టికి తీసుకురావడం ద్వారా సాధ్యమైనంత త్వరగా వాటిని పరిష్కరించేలా చూస్తామని ఎస్పీ తెలిపారు.



# రైతన్న సమస్యల పరిష్కారంలో ప్రభుత్వ వైఫల్యం

## ◆ పెద్దపల్లి మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి ◆ కలెక్టరేట్ ఎదుట బిఆర్ఎస్ పార్టీ భారీ ధర్నా





**పెద్దపల్లి,జూలై 27(జనంసాక్షి) :**
పెద్దపల్లి రైతాంగం ఎదుర్కొంటున్న తీవ్ర ఇబ్బందులపై ప్రభుత్వం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తోందని లిమాజీ ఎమ్మెల్యే దాసరిలి లిమనోహర్ రెడ్డిలి ఆరోపించారు. రైతుల సమస్యల పరిష్కారం కోరుతూ బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో సోమవారం కలెక్టరేట్ ఎదురుగా భారీ ధర్నాను నిర్వహించారు .ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల కష్టాలను పట్టించుకోకుండా నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తోందని తక్షణమే స్పందించి సాగునీరు, విద్యుత్, ఎరువుల కొరత వంటి ప్రతిష్టంభనలను తొలగించాలని డిమాండ్ చేశారు. అసలే తీవ్ర వర్షం పరిస్థితులతో కొట్టుమిట్టాడుతున్న రైతులను మార్కెట్లో వ్యాపారులు ఎరువులను అధిక ధరలకు విక్రయిస్తూ దోపిడీకి గురి చేస్తున్నారని పేర్కొన్నారు. ప్రభుత్వ సెంటర్లలో రూ. 266.50 కి లభించాల్సిన యూరియా బస్తాను ప్రైవేట్ ఫెర్టిలైజర్ దుకాణాల్లో చట్టవిరుద్ధంగా రూ. 320కి, డిఏపి బస్తాలను రూ.1350కి బదులు రూ.1750కి, ఎన్పీకే (ఎన్ పి కే ) బస్తాలను రూ. 1400 కి బదులు రూ. 2300వరకు అధికధరలకు విక్రయిస్తూ వ్యాపారులు రైతులను నిలువునా దోచుకుంటున్నారని ఆరోపించారు. అంతేకాకుండా యూరియా కోసం వచ్చే రైతులకు బలవంతంగా ఇతర ఎరువులు అంటగడుతున్నారని పేర్కొన్నారు. తక్షణమే ప్రైవేట్ దుకాణాలపై తనిఖీలు నిర్వహించి కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఎల్నినో ప్రభావంతో తీవ్ర వర్షాభావ పరిస్థితులు నెలకొన్న ప్రస్తుత పరిస్థితుల్లో కాళేశ్వరం ప్రాజెక్టులోని అంతర్భాగమైన కన్నెపల్లి మోటార్లను వెంటనే ప్రారంభించి రైతన్నలకు సాగునీరును అందించాలని కోరారు.అనంతరం రైతుల ప్రధాన డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని జిల్లా కలెక్టర్ కు సమర్పించారు. ఈ కార్యక్రమంలో కాల్వ శ్రీరాంపూర్ మాజీ జెడ్పిటిసి వంగళ తిరుపతిరెడ్డి, మాజీ ఎంపీపీ నూనేటి సంపత్, నాయకులు ,మోహన్ రావు, సందీప్ రావు, మార్కు లక్ష్మణ్, మల్లేశం బైరం రామ్ రెడ్డి, రాజమల్లు, గణపతి, కొయ్యడ సతీష్ గౌడ్ సలేంద్ర రాములు, విన్నం రవీందర్ పెంచాల శ్రీధర్, పూదరి చంద్రశేఖర్, స్వామి విక్రమ్ గౌడ్, బాబురావు, శ్రీనివాస్, పడాల సతీష్ గౌడ్, తీగల సదయ్య, చీకటి పోచాలు, ముత్యాల రాజయ్య, రామ్ రెడ్డి, సర్పంచులు గొడుగుల సతీష్, చొప్పరి ఆంజనేయులు, కొండల్ రాజు, తాడిచెట్టు చామంతి శ్రీకాంత్, శ్వేతా వెంకటేష్, ఆకుల శ్రీనివాస్ గౌడ్, మెడగొని శ్రీకాంత్, దేవయ్య, నూనెటి కుమార్ యాదవ్, లవన్, బాలసాని శ్రీనివాస్ గౌడ్ తో పాటు పెద్ద సంఖ్యలో కార్యకర్తలు పాల్గొన్నారు.

# సూపర్ ఎల్‌నినో పరిస్థితుల్లో ప్రత్యామ్నాయ పంటల సాగును విస్తృతంగా ప్రోత్సహించాలి కలెక్టర్ కోయ శ్రీహర్ష



**పెద్దపల్లి,జూలై 27(జనంసాక్షి) :**
సూపర్ ఎల్‌నినో పరిస్థితుల నేపథ్యంలో జిల్లాలో వర్షాభావ పరిస్థితులు నెలకొన్నందున రైతులు వరి సాగుకు బదులుగా ప్రత్యామ్నాయ పంటల సాగు చేపట్టేలా వ్యవసాయ శాఖ, ఉద్యానవన శాఖ అధికారులు క్షేత్రస్థాయిలో విస్తృత అవగాహన కల్పించాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో వ్యవసాయ శాఖ, ఉద్యానవన శాఖ, సంబంధిత అధికారులతో నిర్వహించిన ప్రత్యామ్నాయ పంటల సాగు, ఎల్‌నినో ప్రభావంపై సమీక్ష సమావేశంలో జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష జిల్లాలో ఖరీఫ్ సాగు పరిస్థితులు, ప్రత్యామ్నాయ పంటల ప్రోత్సాహం, ఫార్మ్ పాండ్ల నిర్మాణ ప్రగతిని సమీక్షించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష మాట్లాడుతూ జిల్లాలో ప్రస్తుతం నీటి లభ్యత పరిమితంగా ఉన్నందున ఈ ఖరీఫ్‌లో వరి సాగును ప్రోత్సహించకుండా కందులు, పెసలు, మినుములు, నువ్వులు, పొద్దుతిరుగుడు, ఆయిల్‌పామ్ వంటి ప్రత్యామ్నాయ పంటల సాగుకు రైతులను ప్రోత్సహించాలని అధికారులకు సూచించారు. జిల్లాలో ప్రత్యామ్నాయ పంటల మార్పిడి ప్రగతి ఆశించిన స్థాయిలో లేదని, దీనిపై ప్రత్యేక దృష్టి సారించి లక్ష్యాలను సాధించాలని సూచించారు.జిల్లాలో ఒంటరి మహిళా రైతులు, చిన్న, సన్నకారు రైతులకు ఆయిల్‌పామ్‌తో పాటు ఇతర ప్రత్యామ్నాయ పంటల సాగుకు జిల్లా యంత్రాంగం ద్వారా అదనపు ప్రోత్సాహం అందిస్తామని తెలిపారు. జిల్లాలో ఈ ఖరీఫ్‌లో 2.91 లక్షల ఎకరాల్లో సాగు లక్ష్యాన్ని తప్పనిసరిగా సాధించాలని, రైతులు భూములను సాగు చేయకుండా ఖాళీగా ఉంచితే రైతు భరోసా వంటి ప్రభుత్వ ప్రయోజనాలను కోల్పోయే అవకాశం ఉందని పేర్కొంటూ ప్రతి ఎకరా సాగులోకి వచ్చేలా చర్యలు చేపట్టాలని ఆదేశించారు.భూగర్భ జలాల మట్టాలను పెంపొందించేందుకు ఫార్మ్ పాండ్ల నిర్మాణాన్ని పెద్ద ఎత్తున ప్రోత్సహించాలని కలెక్టర్ సూచించారు. ఫార్మ్ పాండ్ల నిర్మాణానికి సంబంధించిన చెల్లింపులను 15 రోజుల్లో పూర్తిచేసేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. ముఖ్యంగా పెద్ద రైతులు, ఆయిల్‌పామ్ సాగు చేస్తున్న రైతులు తమ పొలాల్లో ఫార్మ్ పాండ్లు నిర్మించుకునేలా ప్రత్యేకంగా ప్రోత్సహించాలని అధికారులకు సూచించారు.ఈ సమావేశంలో జిల్లా ఉద్యానవన శాఖ అధికారి ప్రసాద్, సంబంధిత శాఖల అధికారులు, వ్యవసాయ విస్తరణ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలలను నాణ్యమైన విద్యా కేంద్రాలుగా తీర్చిదిద్దడంలో ప్రధానోపాధ్యాయుల పాత్ర కీలకం : కలెక్టర్ కోయ శ్రీహర్ష

## - రోబోటిక్స్, కృత్రిమ మేధస్సు (ఏ 1), డిజిటల్ లిటరసీ వంటి ఆధునిక అంశాలపై ఉపాధ్యాయులు అవగాహన పెంచుకోవాలి





పెద్దపల్లి,జూలై 27(జనంసాక్షి) :
ప్రభుత్వ పాఠశాలల్లో విద్యా ప్రమాణాలను మరింత మెరుగుపరిచేందుకు ఉపాధ్యాయులు, ప్రధానోపాధ్యాయులు ఆధునిక బోధనా విధానాలు,సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించుకోవాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష సూచించారు.సోమవారం పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని జడ్పీహెచ్ఎస్ బాలుర పాఠశాల (అమర్ నగర్)లో రాష్ట్ర విద్యా పరిశోధన మరియు శిక్షణ మండలి (సీక్రెట్), తెలంగాణ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న మూడు రోజుల సమగ్ర సేవా శిక్షణ కార్యక్రమం (ఇంటిగ్రేటెడ్ ఇన్ సర్వీస్ టీచర్ ట్రైనింగ్)ను జిల్లా కలెక్టర్ సందర్శించారు. ఈ సందర్భంగా నిర్వహిస్తున్న లి"రోబోటిక్స్ ఇన్ అకాడమిక్"లి కార్యక్రమంలో కలెక్టర్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష మాట్లాడుతూ శిక్షణ కార్యక్రమాల ద్వారా ప్రధానోపాధ్యాయులు విద్యా నాయకత్వం (పెడగాజికల్ లీడర్షిప్), విద్యార్థుల అభ్యసన ఫలితాల మెరుగుదల, డిజిటల్ లిటరసీ, కృత్రిమ మేధస్సు (ఏ 1), వినూత్న బోధనా పద్ధతులపై అవగాహన పెంపొందించుకోవాలని సూచించారు. శిక్షణలో నేర్చుకున్న అంశాలను ప్రతి ప్రధానోపాధ్యాయుడు తమ పాఠశాలలో ఆచరణలోకి తీసుకువచ్చి విద్యార్థుల అభ్యసన ప్రమాణాలను పెంచాలని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలలను నాణ్యమైన విద్యా కేంద్రాలుగా తీర్చిదిద్దడంలో ప్రధానోపాధ్యాయుల పాత్ర ఎంతో కీలకమని పేర్కొన్నారు.విద్యార్థుల్లో సృజనాత్మక ఆలోచనలు, శాస్త్రీయ దృక్పథం పెంపొందించేందుకు రోబోటిక్స్, ఏఐ వంటి ఆధునిక సాంకేతిక అంశాలను బోధనలో భాగం చేయాలని కలెక్టర్ సూచించారు.పెద్దపల్లి జిల్లా విద్యా రంగంలో ఆదర్శ జిల్లాగా నిలిచేలా ఉపాధ్యాయులు, ప్రధానోపాధ్యాయులు సమన్వయంతో పనిచేయాలని, ప్రతి శిక్షణ కార్యక్రమాన్ని కేవలం హాజరుకే పరిమితం చేయకుండా పాఠశాల అభివృద్ధికి ఉపయోగించుకోవాలని తెలిపారు.ఈ శిక్షణ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహిస్తున్న జిల్లా విద్యాశాఖ అధికారులు, స్ర్కీటివనరుల వ్యక్తులు, మాస్టర్ ట్రైనర్లు, మండల విద్యాధికారులు, శిక్షణలో పాల్గొంటున్న ప్రధానోపాధ్యాయులను జిల్లా కలెక్టర్ అభినందించారు.ఈ కార్యక్రమంలో డి.ఈ.ఓ. శారద, షేక్,విద్యాశాఖ అధికారులు, స్కెరట్ ప్రతినిధులు, మాస్టర్ ట్రైనర్లు, ప్రధానోపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# బీసీ వెల్ఫేర్ గురుకుల విద్యాసంస్థలలో ఇంటర్ స్పాట్ అడ్మిషన్లను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలి - కలెక్టర్ కోయ శ్రీహర్ష

పెద్దపల్లి,జూలై 27(జనంసాక్షి) :
పెద్దపల్లి జిల్లాలోని మహాత్మా జ్యోతిరావు పూలే తెలంగాణ బీసీ సంక్షేమ గురుకుల విద్యాసంస్థల (బీసీ వెల్ఫేర్ గురుకుల ఎడ్యుకేషనల్ సొసైటీ) ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న బాలుర జూనియర్ కళాశాలలో ఇంటర్ మొదటి సంవత్సరం స్పాట్ అడ్మిషన్లు నిర్వహిస్తున్నట్లు జిల్లా సమన్వయకర్త మాగదీప్తి ఒక ప్రకటనలో తెలిపారు.గురుకుల బాలుర జూనియర్ కళాశాలలో ఎంపీసీ బైపీసీ (బై పీ సి) గ్రూపులు,బాలికల జూనియర్ కళాశాలలో ఎంపీసీ (ఎం పి సి), బైపీసీ (బై పీ సి) సీఈసీ (సి ఇ సి) గ్రూపులలో పరిమిత సీట్లు అందుబాటులో ఉన్నాయని తెలిపారు.మార్చి--2026లో పదో తరగతి (ఎస్ ఎస్ సి) ఉత్తీర్ణులై, 450 లేదా అంతకంటే ఎక్కువ మార్కులులిలి సాధించిన విద్యార్థులు స్పాట్ అడ్మిషన్లకు అర్హులని పేర్కొన్నారు.ప్రవేశాలకు హాజరయ్యే విద్యార్థులు ఎస్ ఎస్ సి మార్కుల మెమో జిరాక్స్, ఆధార్ కార్డు ఒరిజినల్‌తో పాటు జిరాక్స్, ఎస్ ఎస్ సి బోనాఫైడ్ సర్టిఫికెట్ తప్పనిసరిగా వెంట తీసుకురావాలని సూచించారు.జూలై 28, 2026 (మంగళవారం) ఉదయం 10.00 గంటలకులిలి భూపతిపూర్ (క్రాస్ రోడ్), రాజీవ్ రహదారి, సుల్తానాబాద్‌లోని మహాత్మా జ్యోతిరావు పూలే తెలంగాణ బీసీ సంక్షేమ గురుకుల బాలుర జూనియర్ కళాశాల ప్రాంగణంలో స్పాట్ అడ్మిషన్లు నిర్వహించనున్నట్లు తెలిపారు..అర్హత కలిగిన విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని నిర్ణీత తేదీన అవసరమైన ధ్రువపత్రాలతో స్పాట్ అడ్మిషన్లకు హాజరుకావాలని, అడ్మిషన్లకు సంబంధించిన మరిన్ని వివరాల కోసం లిలి9550446246లిలి నంబర్‌ను సంప్రదించవచ్చని జిల్లా సమన్వయకర్త కోరారు.

# ఆరుతడి పంటలను సాగు చేయాలి



సుల్తానాబాద్,జూలై 27(జనంసాక్షి) : ఎల్ నినో ప్రభావం కంటిన్జెన్సీ ప్రత్యేక ప్రణాళిక లో భాగంగా మండలంలోని కాట్నపల్లి రైతు వేదికలో ఏర్పాటు చేసిన విత్తన మేళ కార్యక్రమంలో భాగంగా జరిగిన సమావేశం లో టి ఆర్ వి కె,జిల్లా కో ఆర్డినేటర్ ఓదెల సంపత్ రైతులనుద్దేశించి మాట్లాడుతూ, ప్రస్తుత వర్షాభావ పరిస్థితుల్లో ప్రభుత్వం ఆరుతడి పంటల సాగుకు అనుకూలంగా ఏర్పాట్లు చేస్తున్నట్లు, రైతులు దానికి అనుగుణంగా ఆరుతడి పంటలైన కంది , నువ్వులు, మొక్కజొన్న పంటలు సాగు చేయాలని సూచించారు. మండల వ్యవసాయ అధికారి పైడితల్లి మాట్లాడుతూ, ఆరుతడి పంటలకనుగునంగా విత్తనాలు అందుబాటులో ఉంచడానికి ఈ విత్తన మేళ నిర్వహిస్తున్నట్టు తెలిపారు. రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోగలరని సూచించారు.వర్షాభావ పరిస్థితులకు అనుగుణంగా నేలను ఖాళీగా ఉంచకుండా ఆరుతడి పంటలు సాగు చేసి రైతులు లబ్ది పొందాలని దానికి ప్రభుత్వం నుండి పంట అమ్మే సమయంలో సహకారం ఉంటుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ విస్తరణ అధికారులు,విత్తన,ఫెర్టిలైజర్ డీలర్లు,రైతులు పాల్గొన్నారు.

# అంబేద్కర్ అభయ హస్తం అమలు చేయాలి

◆ ఎస్సీ, ఎస్టీ డిక్లరేషన్ అమలులో విఫలమైతే ఏఐసీసీ ముట్టడిస్తాం

◆ ఎస్సీ ఎస్టీ నాయకులు బొంకూరి సురేందర్, కండెల వెంకటేష్



**పెద్దపల్లి,జూలై 27(జనంసాక్షి) :**
తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల హామీ మేరకు అంబేద్కర్ అభయ హస్తం పథకాన్ని వెంటనే అమలు చేయాలని, లేనియెడల త్వరలో ఢిల్లీలోని ఏఐసీసీ కార్యాలయాన్ని ముట్టడిస్తామని మాదిగ శక్తి సంక్షేమ సంఘం మరియు భారత ఎరుకల అభివృద్ధి సంఘం నాయకులు హెచ్చరించారు.ఢిల్లీలోని జంతర్ మంథర్ వద్ద అంబేద్కర్ అభయ హస్తం సాధన కోసం నిర్వహించిన దళిత,గిరిజన ధర్నా కార్యక్రమంలో మాదిగ శక్తి సంక్షేమ సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు బొంకూరి సురేందర్ సన్ని, భారత ఎరుకల అభివృద్ధి సంఘం రాష్ట్ర అధ్యక్షులు కండెల వెంకటేష్‌లు మాట్లాడుతూ అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో భాగంగా చేవెళ్లలో నిర్వహించిన బహిరంగ సభలో దళిత, గిరిజన, ఆదివాసీల అభివృద్ధి కోసం చేవెళ్ల ఎస్సీ,ఎస్టీ డిక్లరేషన్' పేరుతో 12 అంశాలతో ఏఐసీసీ అధ్యక్షులు మల్లికార్జున ఖర్గే,రేవంత్ రెడ్డి, దామోదర రాజనర్సింహ,భట్టి విక్రమార్క,బెల్లయ్య నాయక్,ప్రీతమ్ తదితరుల సమక్షంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తదుపరి మొదటి మంత్రివర్గ సమావేశంలోనే అమలు పరుస్తామని హామీ ఇచ్చారని గుర్తుచేశారు.ప్రభుత్వం ఏర్పడి కాలం గడుస్తున్నా ఇప్పటివరకు అంబేద్కర్ అభయ హస్తం అమలు గురించి ఏ ఒక్క ప్రజా ప్రతినిధి కూడా మాట్లాడకపోగా,ఎస్సీ,ఎస్టీ రిజర్వేషన్ల ద్వారా గెలిచి మంత్రులుగా, ఎమ్మెల్యేలుగా, ఎంపీలుగా ప్రాతినిధ్యం వహిస్తున్న దళిత,గిరిజన ప్రతినిధులు సైతం నోరు మెదపడం లేదని మండిపడ్డారు.వారి కళ్లను తెపించడానికే ఢిల్లీలో ఈ ధర్నా కార్యక్రమాన్ని నిర్వహించామని, ఇప్పటికైనా తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన మాటకు కట్టుబడి అంబేద్కర్ అభయ హస్తం పథకాన్ని అమలు పరచకుంటే ఢిల్లీలోని ఏఐసీసీ కార్యాలయాన్ని ముట్టడిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బుల్లెట్ సుజిత్ రావణ్,మద్దెల భవాని,కండెల వెంకటేశ్వర్లు, తగరం రజిత,గంగాధరి లక్ష్మి,వనం పుల్లయ్య, వనం గంగాధర్,వనం కావేరి,వనం లత, బోయిని రంజిత్,ఏటా సంపత్,పల్లె రాకేష్,నేరెళ్ల మహేందర్,కోల ప్రసాద్,చొప్పదండి లక్ష్మణ్, ఆర్నకొండ ఈశ్వర్ దాస్,గంధం కిరణ్, బ్యాంక్ రాజన్న,జగన్నాథం దుర్గాప్రసాద్,ఎర్ర రాందాస్ ,కొప్పు శ్రీనివాస్,బోరే లక్ష్మణ్,బోరే శ్రీనివాస్, పొన్నం సంతోష్,బుద్దె సాగర్, బొక్కు శ్రీనివాస్, మేరుగు కుమార్ ్,దితరులు పాల్గొన్నారు.



# రాజ్యాధికారమే బీసీల ఏకైక లక్ష్యం

◆ జిల్లా బీసీ జేఏసీ చైర్ పర్సన్ దాసరి ఉష

◆ ఆగస్టు 7న బెంగళూరులో ఓబీసీల 11వ మహాసభ

◆ మహాసభ పోస్టర్ ఆవిష్కరించిన బీసీ నాయకులు

**పెద్దపల్లి,జూలై 27(జనంసాక్షి) :**
బీపీ మండల్ వర్ధంతి సందర్భంగా ఆగస్టు 7న కర్ణాటక రాష్ట్రంలోని బెంగళూరు నగరంలో గల ప్రతిష్టాత్మక జ్ఞాన జ్యోతి ఆడిటోరియంలో నిర్వహించనున్న అఖిల భారత జాతీయ ఓబీసీ11వ మహాసభను విజయవంతం చేయాలని జిల్లా బీసీ జేఏసీ చైర్ పర్సన్ దాసరి ఉష పిలుపునిచ్చారు. సోమవారం జిల్లా కేంద్రంలోని జండా చౌరస్తా వద్ద బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు నల్లవెల్లి శంకర్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమానికి ఆమె ముఖ్య అతిథిగా హాజరై బీసీ నాయకులతో కలిసి 11వ మహాసభ పోస్టర్ను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా జిల్లా బీసీ జేఏసీ చైర్ పర్సన్ దాసరి ఉష మాట్లాడుతూ దేశవ్యాప్తంగా తలపెట్టబోయే సమగ్ర జనగణనలో బీసీ కులగణనను ప్రత్యేకంగా చేపట్టాలని డిమాండ్ చేశారు. చట్టసభల్లో మహిళా రిజర్వేషన్లు అమలవుతున్న తరుణంలో,ఆ రిజర్వేషన్లలో బీసీ మహిళలకు కూడా ప్రత్యేక కోటా కల్పించాలని ఆకాంక్షించారు. ఈ దేశంలో సంపదను సృష్టిస్తున్న ఉత్పత్తి కులాలు మనవే,సంపద కూడా మనదేనని స్పష్టం చేసిన ఆమె,కేవలం సంక్షేమ పథకాలే కాకుండా రాజ్యాధికారమే లక్ష్యంగా బీసీ వర్గాలు బలమైన పోరాటాలు సాగించాలని పిలుపునిచ్చారు. ఆర్థిక,సామాజిక,రాజకీయ సమానత్వం సాధించినప్పుడే సమాజంలో నిజమైన మార్పు సాధ్యమని,ఆ దిశగా బీసీలు ఐక్యంగా ముందుకు పయనించాలని ఉద్బోధించారు.ఈ సమావేశంలో బీసీ జేఏసీ మహిళా కన్వీనర్ సిరవేణి స్వప్న,రాష్ట్ర కార్యదర్శి కన్నా రమేష్,బీసీ సంక్షేమ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కాలువ రమేష్,ఉపాధ్యక్షులు బొడ్డుపల్లి లక్ష్మణ్,అధికార ప్రతినిధి కంకటి శ్రీనివాస్,జిల్లా యువజన అధ్యక్షుడు శ్రీధర్,సర్పంచులు పోల్ దాసరి,కలవేని రమేష్ ముదిరాజ్, సాయికుమార్, బీజేపీ సీనియర్ నాయకులు బుర్ల లక్ష్మీనారాయణ,బీసీ జేఏసీ మీడియా ప్రతినిధి అబ్దుల్ మల్లిక్,మండల అధ్యక్ష, కార్యదర్శులు రవి,భూమన్న, బొల్లం భూమేష్,కన్నం శ్రావణ్,వినయ్ గౌడ్,తదితరులు పాల్గొన్నారు.

# అర్జీల పరిష్కారం సత్వరమే చేయాలి:కలెక్టర్

- ప్రజావాణి కార్యక్రమంలో పాల్గొని ప్రజల నుండి దరఖాస్తులు స్వీకరించిన కలెక్టర్ కోయ శ్రీహర్ష



**పెద్దపల్లి,జూలై 27(జనంసాక్షి) :**
అర్జీల పరిష్కారం సత్వరమే చేయాలని, ప్రజావాణి దరఖాస్తులకు అత్యంత ప్రాధాన్యతనిచ్చి అర్జీలను పెండింగ్ లో ఉంచకుండా పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష సంబంధిత అధికారులను ఆదేశించారు.సోమవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష, అదనపు కలెక్టర్ బి.శ్రీరాముల తో కలిసి కలెక్టరేట్ సమావేశం మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుండి దరఖాస్తులను స్వీకరించారు.రామగుండం నగరానికి చెందిన సాదు సత్తెమ్మ తనకు ప్రభుత్వ నర్సింగ్ కళాశాల గోదావరిఖనిలో ఉద్యోగం ఇప్పించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా ప్రభుత్వ వైద్య కళాశాల ప్రిన్సిపాల్ కు రాస్తూ పరిశీలించి అవకాశం మేరకు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు.సుల్తానాబాద్ మున్సిపాలిటీకి చెందిన జి. మల్లేశం హన్మండ్లపల్లి గ్రామం సర్వే నెంబర్ 77ఇ లో 2 ఎకరాలు 28 గుంటల భూమి తాతల నుంచి వస్తుందని దాని వారసత్వ హక్కు దారులకు పట్టా పాస్ పుస్తకాలు ఇప్పించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా తహసిల్దార్ సుల్తానాబాద్ కు రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు.ఎలిగేడు మండలం బుర్హాన్ మియాపేట గ్రామానికి చెందిన గౌర వెంకటయ్య మోసపూరితంగా తన కొడుకు పేరున తదనంతరం భార్య పేరును మార్పిడి చేసుకున్న ఇంటిని మళ్లీ తనపై మార్పిడి చేయాలని నాపై భౌతిక దాడికి పాల్పడే ఇంటి నుంచి వెళ్ళకూడదు చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా ఆర్.డి.ఓ కు రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు.ప్రజావాణి కార్యక్రమంలో సంబంధిత జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# మంత్రి పొన్నంను కలిసిన టీఎన్‌జీఓ అర్బన్ కార్యదర్శి. గాండ్ల రమేష్ పటేల్



**పెద్దపల్లి,జూలై 27(జనంసాక్షి) :**
టీఎన్‌జీవోస్ పెద్దపల్లి అర్బన్ జెంట్స్ కార్యదర్శిగా ఎన్నికైన గాండ్ల రమేష్ పటేల్ రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్‌ను సోమవారం మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఉద్యోగుల సమస్యలపై త్వరగా స్పందించి పరిష్కరించాలని మంత్రిని కోరారు. దీనిపై మంత్రి సానుకూలంగా స్పందిస్తూ ఉద్యోగుల సమస్యలను తన దృష్టికి తీసుకురావాలని, వాటి పరిష్కారానికి తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారని రమేష్ తెలిపారు. తనను అర్బన్ జెంట్స్ కార్యదర్శిగా ఎన్నుకున్న తోటి ఉద్యోగులతో పాటు టీఎన్‌జీవోస్ జిల్లా అధ్యక్షుడు బొంకూరు శంకర్, నాయకులు సందీప్ రెడ్డి, అర్బన్ అధ్యక్షుడు పురుషోత్తం రెడ్డి, సహకరించిన ప్రతి ఒక్కరికీ గాండ్ల రమేష్ పటేల్ కృతజ్ఞతలు తెలిపారు.

# జర్నలిస్టుల పిల్లలకు రాయితీ విద్యను అందించాలి

## టీయూడబ్ల్యూజే హెచ్ 143 జాతీయ కౌన్సిల్ సభ్యులు అంకరి ప్రకాష్

**పెద్దపల్లి,జూలై 27(జనంసాక్షి) :**
పెద్దపల్లి జిల్లాలోని వర్కింగ్ జర్నలిస్టుల పిల్లలందరికీ రాయితీ విద్యను అందించాలని టి యు డబ్ల్యూజే హెచ్ 143 నేషనల్ కౌన్సిల్ సభ్యులు, పెద్దపల్లి జిల్లా మీడియా అక్రిడేషన్ కమిటీ మెంబర్ అంకరి ప్రకాష్, టెంజు పెద్దపల్లి జిల్లా ఉపాధ్యక్షుడు రమేష్ లు విజ్ఞప్తి చేశారు.సోమవారం టీయూడబ్ల్యూజే హెచ్-143 ఆధ్వర్యంలో పెద్దపల్లి జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్షకు ఒక వినతి పత్రాన్ని అందజేశారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ పెద్దపల్లి జిల్లాలో దాదాపు 500 మంది వరకు అక్రిడేటెడ్ జర్నలిస్టులు ఉన్నారని,మరో 200 వరకు నాన్ అక్రిడేటెడ్ జర్నలిస్టులు ఉన్నారని వారి పిల్లలందరికీ రాయితీపై విద్యను పొందే అవకాశం కల్పించాలని కోరారు.గతంలో జర్నలిస్టుకు ఉన్న ఇద్దరు పిల్లలు ఒకరికి పూర్తి ఉచితంగా మరొకరికి 50% రాయితీ విద్యను అందించారని,కానీ ఈ ఏడాది జర్నలిస్టుకు ఉన్న ఇద్దరు పిల్లలకు ఉచిత విద్యను అందించే అవకాశాన్ని పరిశీలించాలని వారు కోరారు. జర్నలిస్టుల విజ్ఞప్తిని సావదాణంగా ఆలకించిన జిల్లా కలెక్టర్ సానుకూలంగా స్పందించారు. జర్నలిస్టుల పిల్లలకు జిల్లాలోని ప్రైవేటు పాఠశాలల్లో రాయితీ విద్యను అందించేందుకు కృషి చేస్తామన్నారు. జిల్లా కలెక్టర్, పెద్దపల్లి జిల్లా మీడియా అక్రిడేషన్ కమిటీ చైర్మన్ కోయ శ్రీహర్ష జర్నలిస్టుల అక్రిడేషన్ తో పాటు, జర్నలిస్టుల సమస్యల పట్ల సానుకూలంగా ఉండడం పట్ల జర్నలిస్టుల తరపున జిల్లా కలెక్టర్ కు కృతజ్ఞతలు తెలిపారు. జిల్లాలో ఇప్పటికే గత రెండు విడతలుగా 450 మంది జర్నలిస్టులకు అక్రిడేషన్ కార్డులు అందించారని,ఇంకా మిగిలిన ఉన్న జర్నలిస్టుల పట్ల సైతం కలెక్టర్ సానంబుద్ధితో ఉండటం పట్ల వారు హర్షం వ్యక్తం చేశారు. జిల్లాలోని వందకు వందశాతం అర్హత గల



జర్నలిస్టులందరికి అక్కడేషన్ కార్లు ఇచ్చుకునే అవకాశం రావడం పట్ల వారు ఆనందం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో సీనియర్ జర్నలిస్టులు తిర్రి తిరుపతి గౌడ్,కత్తెర్ల తిరుపతి యాదవ్, అర్కుట మల్లేష్‌యాదవ్,కొయ్యడ తిరుపతి యాదవ్, మేకల సంతోష్,చేగొండ రవి కుమార్ యాదవ్,మాచర్ల వంశీ,తిర్రి సుధాకర్‌గౌడ్,సుంకె రాజు,నల్లపు తిరుపతి,మార్పాక అంజి,తూర్పాటి శ్రీనివాస్ లు పాల్గొన్నారు.

# ఇంకుడు గుంతలపై జలసిరి కార్యక్రమం

**సుల్తానాబాద్,జూలై 27(జనంసాక్షి) :** జలసిరి కార్యక్రమంలో భాగంగా సుల్తానాబాద్ మండల మహిళా సమైక్య భవనంలో గ్రామైక్య సంఘ అధ్యక్షులతో సోమవారం ఎంపీడీవో దివ్య దర్శన్ రావు సమావేశం నిర్వహించారు.ఎలినినో ప్రభావంతో రాబోయే రోజులలో వర్షాభావ పరిస్థితులు ఏర్పడి భూగర్భ జలాలు అడుగంటే అవకాశం ఉన్నందున భూగర్భ జలాలను పెంపొందించడానికి తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించారు. జలసిరి కార్యక్రమంలో భాగంగా వి బి జి రామ్ జి పథకము ద్వారా చేపడుతున్న ప్రతి ఇంటికి ఇంకుడు గుంత, ప్రతి రైతు పొలంలో పంట కుంట, ప్రతి ఊరికి ఊట కుంట,బోరు బావుల రీఛార్జి నిర్మాణము తదితర అంశాలు తెలిపారు.ప్రతి ఇంటికి ఇంకుడు గుంత ఏర్పాటు చేసుకోవడంలో గ్రామైక్య సంఘాలు ప్రత్యేక శ్రద్ధ తీసుకొని మహిళా సంఘాల సమావేశాలలో మహిళలకు ఈ విషయమై అవగాహన కల్పించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పెద్దపెల్లి డివిజనల్ పంచాయతీ అధికారి దేవకీ దేవి ముఖ్య అతిథిగా పాల్గొని గ్రామాలలో పరిసరాల పరిశుభ్రము,ఘన వ్యర్ధాల నిర్వహణ అమలు ప్లాస్టిక్ వినియోగించకపోవడం మొదలగు అంశాలపై గ్రామైక్య సంఘాల అధ్యక్షులకు వివరించారు. ఈ కార్యక్రమంలో, ఐకెపి ఎపిఎం కనకయ్య,ఏపీఓ మల్లీశ్వరి,మండల సమాఖ్య అధ్యక్షులు, కార్యదర్శులు,అన్ని గ్రామాల మండల సమైక్య అధ్యక్షులు పాల్గొన్నారు.







## నూతన సబ్ రిజిస్టా ర్ అధికారిగా రామ్ బాధ్యతల స్వీకరణ

### - శుభాకాంక్షలు తెలిపిన ఆరవ వార్డు కౌన్సిలర్ భాకం సాయికిరణ్

**సుల్తానాబాద్,జూలై 27(జనంసాక్షి) :** సుల్తానాబాద్ నూతన సబ్ రిజిస్టర్ అధికారిగా రామ్ బాధ్యతలు చేపట్టారు.సోమవారం సబ్ రిజిస్ట్రార్ రామ్ ను ఆరవ వార్డు కౌన్సిలర్ భాకం సాయి కిరణ్, సబ్ రిజిస్టార్ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చం అందజేసి శాలువాతో ఘనంగా సత్కరించారు.

## శివశక్తి పీఠంలో మహా రుద్రాభిషేకం

**ఎల్లారెడ్డిపేట, జూలై 27, (జనంసాక్షి) :** ఎల్లారెడ్డిపేట మండలం రాచర్ల బొప్పాపూర్‌లోని శివ పరాశక్తి పీఠంలో సోమవారం మహాశివుడికి విశేష పూజలు నిర్వహించారు. పీఠం వ్యవస్థాపకులు కాసు మనోహర్ రాజు గురుస్వామి ఆధ్వర్యంలో గొల్లపల్లికి చెందిన బుగ్గ కృష్ణమూర్తి శర్మ నేతృత్వంలో మహా శివుడికి సమక, చమక, రుద్రాభిషేకంతో పాటు, పంచామృతాలతో విశేష అభిషేకం సప్త హరతులు బస్వాభిషేకం నిర్వహించారు. మనోహర్ రాజు బొప్పాపూర్ గ్రామంలో గత కొంతకాలం క్రితం ఏర్పాటు చేయగా వివిధ ప్రాంతాల నుంచి ఇక్కడికి ప్రతి సోమవారం, అమావాస్య రోజున భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని రుద్రాభిషేకాలు నిర్వహిస్తున్నారు. ప్రత్యేక పూజా కార్యక్రమంలో భూపాలపల్లి జెన్కో ఎడిఈ కాంచనపల్లి పూర్ణచందర్, జాన్సీ రాణి దంపతులు, దయాకర్‌రాజు నాగరాణి దంపతులు, వివిధ ప్రాంతాల నుండి వచ్చిన భక్తులు పాల్గొన్నారు. భక్త కోటికి తీర్థ ప్రసాదాలు, అన్నప్రసాదాలు వితరణ చేశారు.








## రైతులకు విజయ డైరీ లోన్ సౌకర్యం

**సుల్తానాబాద్,జూలై 27 (జనంసాక్షి) :** మండలంలోని రైతులకు విజయ పాల డైరీ లోన్ సౌకర్యం కల్పిస్తున్నట్లు బొంకూరి ఐలయ్య యాదవ్ తెలిపారు. మండలంలోని రైతులకు పాడి ఆవులు,బర్లు కొనుగోలు చేసేందుకు రెండు లక్షల రూపాయలను లోన్ రూపంలో అందిస్తుందని రైతులు పాడి ఆవులు, బర్లు కొనుగోలు చేసుకుని వాటి ద్వారా వచ్చే పాలను విజయ డైరీ కి అందించి పాల కు వచ్చే డబ్బుల ద్వారా లోను చెల్లించే అవకాశం ఉంటుందని ఈ అవకాశం రైతులు సద్వినియోగం చేసుకొని పాల ఉత్పత్తిని పెంచేందుకు తోడ్పడునందించాలని సూచించారు. మండలంలో ఎ గ్రామ రైతులకైనా ఈ అవకాశం వర్తిస్తుందని దీనిని సద్వినియోగం చేసుకోవాలని ఇతర వివరాలకు ఫోన్ నెంబర్ 98499 18991 లో సంప్రదించాలన్నారు.

# ఒక్క ఓటు మిస్ కావద్దు

### - కౌన్సిలర్లే బిఎల్వోలు. నేటి నుండి ఐదు రోజులపాటు ఎస్ఐఆర్ పై స్పెషల్ డ్రైవ్

### - కలిసికట్టుగా పనిచేయండి ఫలితాలు సాధించండి

### - ఎస్ ఐ ఆర్ పై సమీక్ష సమావేశంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే జయ రమణారావు దిశా దశ నిర్దేశం



**సుల్తానాబాద్,జూలై 27(జనంసాక్షి) :** ఒక్క ఓటు మిస్ కావద్దని, కౌన్సిలర్లే బి ఎల్ ఓ లు అనుకొని, కలిసికట్టుగా పనిచేసి ఫలితాలు సాధించాలని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్, పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు స్పష్టం చేశారు. సోమవారం స్థానిక మండల ప్రజా పరిషత్ సమావేశ మందిరంలో ఎస్ ఐ ఆర్ పై సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన విజయ రమణారావు మాట్లాడుతూ, మున్సిపల్ పరిధిలోని 15 వార్డులలో 100% ఎస్ ఐ ఆర్ పూర్తి చేయాలని, ఐదు రోజులపాటు స్పెషల్ డ్రైవ్ నిర్వహించాలని కౌన్సిలర్లకు బిఎల్ఓ లకు సంబంధిత మున్సిపల్ కమిషనర్ తిప్పరాజు రమేష్ కు సూచించారు. ఈ సందర్భంగా 100% ఎస్ ఐ ఆర్ పూర్తిచేసిన మున్సిపల్ పరిధిలోని 14వ వార్డు కౌన్సిలర్ వేగోళం పద్మ అబ్బయ్య గౌడ్ తోపాటు 13వ వార్డు కౌన్సిలర్ సిద్ధ తిరుపతి తదితరులను అభినందించారు. మిగతా అన్ని వార్డులలో 100% ఎస్ ఐ ఆర్ పూర్తి చేసేందుకు ఐదు రోజులు కష్టపడాలని, దానికి సంబంధించిన భోజన వసతులను కల్పిస్తానని తెలిపారు. కౌన్సిలర్లే బీ ఎల్ఓగా పనిచేయాలని సూచించారు. ఒక్క ఓటు మిస్ కాకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని విజయ రమణారావు సూచించారు. ఈ సందర్భంగా దివంగత రాష్ట్రపతి అబ్దుల్ కలాం వర్ధంతి పురస్కరించుకొని విజయ రమణారావు ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ బిరుదు రాధాకృష్ణ, వైస్ చైర్మన్ అంతటి పుష్పలత, తహసిల్దార్ ఎండి బసీరుద్దీన్, కమిషనర్ తిప్పరాజు రమేష్, ఎంపీడీవో దివ్య దర్శన్ రావు,కౌన్సిలర్లు గాజుల రాజమల్లు, సిద్ధ తిరుపతి, బాకం సాయికిరణ్,వేగోళం పద్మ అబ్బయ్య గౌడ్,తొర్రి కొండ ప్రభాకర్ కందునూరి సమతా కుమార్,కలువల శంకరమ్మ ఓదెలు,ఈర్ల స్వరూప శేఖర్, గరిగే శోభారాణి శ్రీనివాస్, గాదాసు మంజుల రవీందర్,బి ఎల్ వో లు వార్డు ఆఫీసర్లు పాల్గొన్నారు.



## సమాజ సేవ మహత్తరమైంది..

**గోదావరిఖని, జనంసాక్షి:** రామగుండం లయన్స్ క్లబ్ రాయల్ అధ్వర్యంలో క్లబ్ ప్రెసిడెంట్ బాలసాని కొమురయ్యగౌడ్ ఆధ్వర్యంలో జ్యోతిగాంధీ ఫౌండేషన్ నిర్వహణలో గోదావరిఖని సంజయ్‌నగర్‌లోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలోని పేదింటి విద్యార్థులకు బ్యాగ్‌లను పంపిణీ చేశారు.అలాగే మాతంగి కాంప్లేక్స్ సమీపంలోని నిరుపేద కుటుంబాల పిల్లలకు కూడ బ్యాగ్‌లను అందించారు.ఈ కార్యక్రమం లయన్స్ క్లబ్ ఫాస్ట్ జోన్ చైర్మన్ పి.మల్లిఖార్జున్, ఫాస్ట్ రిజియన్ చైర్మన్ కె.రాజేందర్, పిఎస్టీ ఫోరం సమన్వయకర్త బంక రామస్వామి,11వ డివిజన్ కార్పోరేటర్ ప్రతినిధి దాసరి విజయ్, క్లబ్ అధ్యక్ష, కార్యదర్శులు బాలసాని కొమురయ్యగౌడ్, యుగేంధర్‌రెడ్డి, వైస్ ప్రెసిడెంట్ పిఎస్ అమరేందర్, అడ్మిన్ దయానంద్ గాంధీ,సభ్యులు శ్రీనివాస్ రెడ్డి, జగన్మోహన్, స్కూల్ హెడ్ మాస్టర్ రజని తదితరులు ఉన్నారు.

### తబితా ఆశ్రమంలో అంగరంగ వైభవంగా గోరింటాకు వేడుకలు..

**అంతర్గాం, జనంసాక్షి:** పెద్దపల్లి జిల్లా రామగుండం తబితా ఆశ్రమంలో అదివారం తబితా ఆశ్రమంలో ఆడపిల్లలందరికి మహిళామణుల ఆధ్వర్యంలో ఆషాడ మాసాన్ని పురస్కరించుకొని గోరింటాకు వేడుకలు ఫైట్ ఫర్ బెటర్ సొసైటీ నిర్వహణలో వైభవంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి స్వచ్ఛంద సంస్థల ఐక్య వేదిక మహిళలు, శ్రీసీతారామ సేవ సమితి ఆధ్వర్యంలో గోలివాడ చంద్రకళ ముఖ్యతిథులుగా హాజరై మాట్లాడారు. ఆషాడ మాసాన్ని పురస్కరించుకొని గోరింటాకు సంబరాలు ఆశ్రమ పిల్లలతో కలిసి చాలా ఆనందంగా జరుపుకోవడం ఆనందకరమన్నారు. గోరింటాకు పెట్టుకోవడం వల్ల చర్మ వ్యాధులను అరికట్టవచ్చన్నారు. శరీరంలో వేడిని తగ్గిస్తుందని,అందాన్ని పెంపొందిస్తుందని, తలకు పెట్టుకుంటే చుండ్రు నివారణ కూడా ఉపయోగపడుతుందని అన్నారు.కార్యక్రమంలో ఫైట్ ఫర్ బెటర్ సొసైటీ అధ్యక్షుడు మద్దెల దినేష్, తబితా నిర్వాహకులు విమల, వీరెందర్,లెనిన్,శ్రీనివాస్, మహిళా సోదరిమణులు పాల్గొన్నారు.